ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ

fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

6-8-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 186 పేజీలు: 12 వెల: 6.50

చేనేతకు వస్త్రాలపై జిఎస్టీని భరిస్తాం: సిఎం 2లో

ఆధిపత్యం కోసమే అమెరికా సుంకాలు 9లో

## 24 గంటల్లో భారత్‌పై మరిన్ని సుంకాలు



### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక

### రష్యా చమురు కొనుగోలుతో భారత్‌పై అమెరికా ఆగ్రహం

**వాషింగ్టన్, ఆగస్టు 5:** భారత్‌పై రానున్న 24 గంటల్లోను అదనపు సుంకాలు విధిస్తామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ మరోసారి హెచ్చరికలు జారీచేసారు. అమెరికాకు వచ్చే భారత్ దిగుమతులపైనే ఈసారి సుంకాలు రెట్టింపుచేస్తామంటూ హెచ్చరించారు. రష్యానుంచి చమురుకొనుగోళ్లను నిలిపివేయలేదని, దీనివల్ల ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ఇప్పటికీ కొనసాగిస్తున్నదంటూ మండిపడ్డారు. అమెరికాకు భారత్ ఎంతమాత్రం మంచి వాణిజ్య భాగస్వామి కాదని, భారత్ మాదేశంతో ఎంతో వ్యాపారంచేసి లాభపడిందని, అయితే అమెరికా భారత్‌తో బిజినెస్ మాత్రం తక్కువగానే ఉందని ఆయన గుర్తుచేసారు. అందువల్లనే తాము 25శాతం సుంకాల విధింపునకు సిద్ధం అయ్యామని అయితే రానున్న 24 గంటల్లో ఈసుంకాలను మరింతగా అంటే గణనీయంగాపెంచాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. ఇప్పటికీ భారత్ రష్యా చమురును కొనుగోలుచేయడం మానుకోలేదని ఒక ఆంగ్ల టెలివిజన్ ఇంటర్వ్యూలో ప్రకటించారు. ఆగ్నేయాసియా దేశం రష్యానుంచి తక్కువధరలకు ముడిచమురు కొనుగోలుచేసి అధిక లాభాలకు ఇతర దేశాలకు విక్రయిస్తోందని ఆయన ఆరోపించారు. ముడిచమురు విక్రయించి భారత్ అధికలాభాలు గడిస్తోందన్నారు. ఇందుకు ప్రతిగా భారత్‌సైతం ధీటుగా స్పందించింది. అమెరికా,యూరోపియన్ దేశాలు భారత్ రిఫైనరీలనుంచి ఎగుమతులపట్ల విముఖత వ్యక్తంచేయడం కొనసాగుతూనే ఉందన్నారు. ప్రపంచ మార్కెట్ ఫరిస్థితులకు అనుగుణంగా భారత్ ముడిచమురు దిగుమతులు చేసుకుంటుందన్నారు. మమ్మల్ని విమర్శి >>2

# దేశానికే ఆదర్శం పి-4



మంగళవారం సచివాలయంలో పి4పై సమీక్ష జరుపుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

### పేదరిక నిర్మూలనే ప్రభుత్వం అంతిమ లక్ష్యం

### స్వచ్ఛందంగా వచ్చినవారే మార్గదర్శకులు

### అవనిగడ్డ పారిశుద్ధ్య కార్మికురాలు హేమలతను ప్రశంసించిన సిఎం

### చిన్న ఆసరా.. పెద్ద అండ: ముఖ్యమంత్రి

**విజయవాడ, ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** పేదరిక నిర్మూలనకు చేపడుతున్న జీరోపావర్టీ పి4 ఆశయం 2029 నాటికి సాకారం అవుతుందని, ఇదే మొదటి అడుగు అవుతుందని సిఎం చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన పి4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. మంగళవారం సచివాలయంలో పి4పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 19వ తేదీ నుంచి పి4 అమలు చేయాలని ఈ సమీక్షలో నిర్ణయించారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు సిఎస్ విజయానంద్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పి4 ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కుటుంబరావు, ఆర్థిక, ప్రణాళిక శాఖ అధికారులు హాజరయ్యారు. సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "పేదరిక నిర్మూలనలో భాగంగానే పి4 కార్యక్రమాన్ని చేపట్టాం. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యం. సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ప్రధాన ఉద్దేశం. మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా పేదలకు కొండంత అండఅవుతుంది. ఆ స్ఫూర్తితోనే అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు పల్లెకుంట హేమలత మార్గదర్శిగా మారి ఓవృద్ధురాలిని ఆదుకుంటున్నారు. స్పందించే మనస్సు ఉంటే... పేదల్ని ఆదుకునేందుకు మానవత్వం చూపుతూ ముందుకు వస్తారు. డబ్బుతో పాటు.. సాయం చేసే వారు కూడా మార్గదర్శులే. బంగారు కుటంబాలకు కావాల్సింది ఎమోషనల్ బాండింగ్, చేయూత మాత్రమే.

సిఎస్సార్ నిధులతో బిల్ గేట్స్, వేదాంత లాంటి సంస్థలు పనిచేస్తున్నాయి. వీటికి మించి కుటుంబాలను ఆదుకోవటమే లక్ష్యంగా పి4 కార్యక్రమం చేపట్టాం. ప్రజలేఆస్తిగా జీరోపావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం"అని సిఎం స్పష్టంచేశారు. మనం చేసే ప్రతిఆలోచన స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. ఒకరికి ఒకరు తోడుగా ఉన్న >>2



మంగళవారం అమరావతిలో పర్యటిస్తున్న మంత్రి నారాయణ

## అమరావతిలో వచ్చే మార్చికి ఉద్యోగులకు 4 వేల ఇళ్లు

### కాలువలు, రిజర్వాయర్ల పనులు వచ్చే అక్టోబర్‌కు పూర్తి: మంత్రి నారాయణ

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఎవరెన్ని కుట్రలు చేసినా అమరావతిని మూడేళ్లలో ఖచ్చితంగా పూర్తిచేసి తీరుతామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేసారు. అసలు అమరావతిలో పనులే జరగడం లేదని ఆరోపణలు చేస్తున్న వారు క్షేత్రస్థాయికి వచ్చి చూడాలని సూచించారు. రాజధాని నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు మంత్రి నారాయణ. శాఖమూరు రిజర్వాయర్,కొండవీటి వాగు,గ్రావిటీ కెనాల్‌తో పాటు అనంతవరం పార్కును మంత్రి నారాయణ పరిశీలించారు..ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు మంత్రి.

అమరావతిలో ప్రభుత్వ భవనాల నిర్మాణానికి 2014-19 మధ్యలోనే టెండర్లు పూర్తిచేసి పనులు కూడా ప్రారంభించాం. గత ప్రభుత్వం మూడుముక్కలాటతో మొత్తం నాశనం చేసింది. అసలు రాజధాని ఎక్కడో క్లారిటీ ఇవ్వలేదు. రైతులను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టింది.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఉన్న టెండర్లు క్లోజ్ చేయడంతో పాటు ఇతర ఆర్థిక అంశాలను కొలిక్కి తీసుకొచ్చి పాత నిర్మాణాలపై ఐఐటీ నిపుణులతో అధ్యయనం చేసి ముందుకెళ్తున్నామన్నారు మంత్రి. ప్రస్తుతం రాజధానిలో అన్ని పనులు ప్రారంభమయ్యాయి. వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు అధికారులు,ఉద్యోగులకు సంబంధించి 4 వేల ఇళ్ల నిర్మాణం పూర్తిచేస్తామని తెలిపారు. ఇదే సమయంలో రోడ్లు,డ్రైనేజి పనులు కూడా దాదాపు పూర్తికావచ్చినట్లు చెప్పారాయన. అయితే లేఅవుట్ రోడ్ల డిజైన్లు మాత్రం ఈనెలాఖరుకు ఐఐటీ నిపుణులు ఫైనల్ చేస్తారని అన్నారు.

ఇక రాజధానిలో వరద ముంపు నివారణ కొరకు కాలువల డిజైన్లు నెదర్లాండ్స్ అధికారులతో చేయించామన్నారు మంత్రి..రాజధానిలో కొండవీటి వాగు 23.6 కిమీ,పాలవాగు 16.5 కిమీ,గ్రావిటీ కెనాల్ ను 7.843 కిమీలు మొత్తంగా 47.94 కిమీ మేర కాలువలను వెడల్పు చేసి లోతుగా తవ్వుతున్నామన్నారు. వీటితో పాటు శాఖమూరు రిజర్వాయర్ ను 0.03 టిఎంసిల కెపాసిటీతో 50 ఎకరాల్లో కృష్ణాయపాలెం రిజర్వాయర్‌ను 0.1 టిఎంసితో 190 ఎకరాల్లో అలాగే నీరుకొండ రిజర్వాయర్‌ను 0.4 టిఎంసిల కెపాసిటీతో 440 ఎకరాల్లో నిర్మిస్తున్నట్లు మంత్రి చెప్పారు...వర్షాల కారణంగా కాలువల పనులు కొంచెం నెమ్మదిగా సాగుతున్నాయని అన్నారు...2027 అక్టోబర్ లోగా ఆయా పనులు పూర్తిచేయాలని టార్గెట్ పెట్టుకున్నప్పటికీ వచ్చే ఏడాది చివరకు పూర్తిచేసేలా వేగంగా పనులు జరుగుతున్నాయని మంత్రి నారాయణ చెప్పారు.

అమరావతిలో పనులు జరగడంలేదని కొంతమంది ఆరోపణలు చేస్తు >>2



## ఆపరేషన్ 'కుంకీ' విజయవంతం

### అటవీ ఏనుగులను కుంకీలు దారి మళ్లించాయి

### - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆపరేషన్ కుంకీ మొదలయ్యిందని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ తెలిపారు. కుంకీ ఏనుగులు ద్వారా చేపట్టిన తొలి ఆపరేషన్ విజయవంతంగా పూర్తయినట్లు కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతమైనట్లు పునరుద్ఘాటించారు. పంటల్ని ధ్వంసంచేస్తున్న ఏనుగులను కుంకీలు దారిమళ్లించాయని తెలిపారు. తొలి ఆపరేషన్‌ను విజయవంతం చేసిన అటవీశాఖ అధికారులు, సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం మరో ప్రకటన విడుదల చేసింది. ఆపరేషన్ కుంకీ మొదలయ్యింది. కుంకీ ఏనుగుల ద్వారా >>2

## హరిత ఇంధన రాష్ట్రంగా ఎపి

### గ్రీన్‌వర్క్ ఫోర్స్‌కు కేంద్ర బిందువుగా మారుతోంది..

### నేడు విజయవాడలో భారీ సదస్సు

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రీన్ వర్క్ ఫోర్స్ విప్లవానికి కేంద్ర బిందువుగా మారేందుకు రాష్ట్రం శరవేగంగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు రేపు విజయవాడ నోవాటెల్ హోటల్ లో దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్లింగ్ డ్రైవ్‌ను చేపడుతోంది. దేశ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్‌ను శక్తివంతం చేయడంతో పాటు సౌర, పవన శక్తికి నైపుణ్య హబ్ గా ఎపి అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, స్వనీతి ఇనీషియేటివ్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో ఈ డ్రైవ్‌ను నిర్వహించడం జరుగుతోంది. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో 250కి పైగా పరిశ్రమల ప్రతినిధులు, ముఖ్యమైన అభివృద్ధి భాగస్వాములు హాజరుకానున్నారు.



భారతదేశం 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్య లక్ష్యాన్ని సాధించేందుకు వేగంగా అడుగులు వేస్తుండగా.. ఆంధ్రప్రదేశ్ ఈ గ్రీన్ వర్క్ ఫోర్స్ విప్లవానికి కేంద్రబిందువుగా మారనుంది. భారతదేశంలోనే అతిపెద్ద గ్రీన్ >>2

## 25 నుంచి 'స్మార్ట్' రేషన్ కార్డులు

### - మంత్రి నాదెండ్ల



**విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్టు 5, ప్రభాత వార్త :** ఈనెల 25 నుంచి స్మార్ట్ రేషన్ కార్డులు అందచేస్తామని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. విశాఖపట్నం కలెక్టరేట్ మీటింగు హాలులో జరుగుతున్న ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సదస్సులో ఆయన మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు అవిరళ కృషి చేస్తున్నామని అన్నారు. నెలలో 15 రోజుల పాటు రేషన్ సరుకులు అందజేస్తున్నామని, 65 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధులకు, వికలాంగులకు (ప్రతి నెలా 26 నుంచి 30వ తేదీ వరకు) ఇంటివద్దకే సరకులు అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగ్గా రేషన్ సరకులు అందజేసేందుకే ఎండియు. వాహనాల విషయంలో సుమారు రూ.200 కోట్ల భారం పడినా ముందుకు వెళ్లామని, దీపం పథకం ద్వారా ఫేజ్ 1 కోటి మందికి, ఫేజ్ 2లో 95లక్షల మందికి సబ్సిడీ అందించాం...ఫేజ్ 3లో సాంకేతిక సమ >>2

## వివేకా హత్యపై విచారణ పూర్తి



### సుప్రీంకోర్టుకు వెల్లడించిన సిబిఐ

### ఎంపి అవినాష్ రెడ్డి సహా ఇతర నిందితుల బెయిలు రద్దుపై విచారణ వాయిదా

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించిన విచారణ పూర్తయ్యిందని సిబిఐ మంగళవారం నాడు సుప్రీం కోర్టుకు వెల్లడించింది. ఒకవేళ సుప్రీం కోర్టు ఆదేశిస్తే తదుపరి విచారణను కొనసాగిస్తామని సిబిఐ తరపు న్యాయవాది సుప్రీం ధర్మాసనానికి తెలిపారు. మరోవైపు ఇదే కేసుకు సంబంధించి కడప ఎంపి అవినాష్ రెడ్డిసహా ఇతరనిందితుల బెయిల్‌ను రద్దు చేసేందుకు సంబం ధించి వివేకా తనయ సునీతతో పాటు సిబిఐ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ వాయిదా పడింది.

దివంగత సిఎం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్యపై సిబిఐ విచారణ ముగిసింది. గత నెల 21వ తేదీన సుప్రీం కోర్టు సిబిఐని మూడు అంశాలపై స్పష్టత ఇవ్వాలని ఆదేశించడం తెలిసిందే. దీని తరువాతే కడప ఎంపి అవినాష్ రెడ్డి సహా ఇతర నిందితుల బెయిల్ రద్దు పిటిషన్లపై వి చారణ చేబడతామని పేర్కొనడం విదితమే. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశం మేరకు దర్యాప్తుకు సంబంధించిన స్టేటస్ వివరాలను మంగళవారం నాడు సిబిఐ సుప్రీం కోర్టుకు తెలిపింది. వివేకా హత్య కేసులో ఇంకా తదుపరి దర్యాప్తు అవసరమని సిబిఐ భావిస్తుందో? లేదో? సుప్రీం ధర్మాసనం కోరింది. దీంతో పాటు ఎపి ప్రభుత్వం కడప సెషన్స్ కోర్టులో వై.ఎస్ వివేకా తనయ సునీత, ఆమె భర్త >>2



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

## కంటైనర్‌ను ఢీకొన్న కారు

### ముగ్గురు దుర్మరణం

### తవణంపల్లె మండలంలో దుర్ఘటన

**తవణంపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా తవణంపల్లె మండలంలోని బెంగుళూరు-తిరుపతి సిక్స్‌లేన్ రోడ్డు తెల్లగుండ్లపల్లె వద్ద రోడ్డు ఆగి వున్న కంటైనర్‌ను కారు ఢీకొనడంతో ముగ్గురు వ్యక్తులు దుర్మరణం పాలైన సంఘటన మంగళవారం సాయంత్రం జరిగింది. స్థానిక ఎస్‌ఐ చిరంజీవి కథనం మేరకు వివరా >>2

## నేడు మంత్రిమండలి సమావేశం

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం కేబినెట్ సమావేశం జరగనుంది. సచివాలయంలో జరిగే ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నట్టుతెలుస్తోంది.ఈ సమావేశంలో మహిళల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై చర్చించబోతున్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి సంబంధించి అధికారికంగా ప్రభుత్వం రేపు ప్రకటన చేయనుంది. అలాగే పలు సంస్థలకు భూ కేటాయింపులపై కూడా చర్చించనున్నారు. ఇటీవల సిఎం సింగపూర్లో పర్యటించారు. ఈ పర్యటనపైనా చర్చ జరగనుంది.



## 'ఉత్తరా'న జల విలయం!

## బురద వరదలో కరిగిన 'ధరాలి'

### కొట్టుకుపోయిన ఇళ్లు, హోటళ్లు

### 60 మందికి పైగా మృతి

### ఉత్తరాఖండ్‌లో మరో నాలుగు రోజులు భారీ వర్షాలు

**డెహ్రాడూన్, ఆగస్టు 5:** ఉత్తరాఖండ్‌లోని ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా ఉండే ధరాలి గ్రామం ఆకస్మిక వరదలు, కుంభవృష్టికి కొట్టుకునిపోయింది. సముద్రం మీదపడిందా, అలలు ఒక్కసారిగా చుట్టుముట్టి గ్రామాన్ని తీసుకుపోయాయా అన్నట్లు వరద ఉధృతికి ధరాలి కనుమరుగయిపోయింది. భారీ ఎత్తున ఎగిసిపడిన బురద వరద ధరాలి గ్రామాన్ని కప్పేసింది. ఇపుడు ఆగ్రామం మరుభూమిలా మారిపోయింది. చార్‌ధామ్ యాత్రీకులు ఎక్కువగా ఈగ్రామానికి వస్తుంటారు. యాపిల్స్ ఎక్కువ ఉండే రాష్ట్రంలోని హర్సిల్ లోయ ఈ గ్రామానికి కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. ధరాలి >>2

6-8pg2exHMNWJQE 2nd pg_6-8pg2exHMNWJQE.qxd 8/6/2025 12:18 AM Page 1





ప్రధాని మోడీ, ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ సమక్షంలో పలు ఒప్పందాలపై సంతకాలు జరిగిన దృశ్యం

# భావనపాడు తీరంలో ముగ్గురు యువకులు గల్లంతు

## గజ ఈతగాళ్లతో గాలిస్తున్న పోలీసులు

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), ఆగస్టు 5 ప్రభాతవార్త :** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం భావనపాడు సముద్ర తీరం స్నానానికి దిగిన ముగ్గురు యువకులు మంగళవారం గల్లంతయ్యారు. వీరిలో ఇద్దరు వజ్రపు కొత్తూరు మండలం పూడి జగన్నాధపురం గ్రామానికి చెందిన తుమ్మల జస్వంత్ (18), మడి వానిపేట గ్రామనికి చెందిన దున్న దుర్యోధన (18)గా గుర్తించారు. మూడో యువకుడు టెక్కలి పట్నం రాయల రాజేష్‌గా గుర్తించారు. ఈ ముగ్గురు యువకులు విజయనగరంలోని ఒక కళాశాలలో డిప్లొమా చదువుతున్నారు. సెలవులకు ఇంటికి వచ్చిన యువకులు భావనపాడు తీరం వచ్చి హార్బరు గట్టు వద్ద సముద్ర స్నానానికి దిగి గల్లంతు అయినట్లు తెలిసింది. ఈ విషయం తెలిసిన వెంటనే నౌపడ ఎస్ ఐ నారాయణ స్వామి ఆధ్వర్యంలో పోలీసులు గజ ఈత గాళ్ళను పెట్టి గాలింపు చర్యలు చేపట్టారు.




బీహార్‌లో ప్రత్యేక ఓటర్ల సవరణకు నిరసనగా మంగళవారం న్యూఢిల్లీలో కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, ప్రియాంక నాయకత్వంలో భారీ ఆదోళన జరిగిన దృశ్యం

# దేశానికే ఆదర్శం పి-4

>> ప్పుడు అనేక సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. మార్గదర్శులు బంగారు కుటుంబాలకు వేసే బాట పేదరికాన్ని నిర్మూలించడమే కాకుండా శక్తివంతమై యువతను సృష్టిస్తుందన్నారు.

**మార్గదర్శుల ఎంపిక స్వచ్ఛందమే**

బంగారు కుటుంబాలను ఆదుకోవటంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా వాలంటరీగానే జరుగుతోంది. ఎక్కడా ఎవరిపైనా బలవంతం లేదు. మార్గదర్శుల ఎంపికలో ఎక్కడా వ్యతిరేకత రాకూడదు. ఎవరినీ బలవంతం చేయొద్దు. మానవత్వం ఉండే వారే ఇందులో చేరతారు. మంచి కార్యక్రమాలను అడ్డుకునేందుకు కొందరు రాక్షసుల తరహాలో వ్యవహరిస్తారు. ప్రజల మనస్సుల్లో దీనిపై వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నిస్తారు. గతంలో జన్మభూమి, శ్రమదానం, నీరుమీరు ఇలా ఏ కార్యక్రమం చేపట్టినా ఇదే విధంగా విమర్శించారు. నేను ఇలాంటివి పట్టించుకోను. కొందరికి ఆర్థిక వనరులు ఉన్నా పేదల్ని ఆదుకోవడానికి మనస్సు రాదు. కొందరికి మనస్సు ఉన్నా సమయం ఉండకపోవచ్చు. ఇలాంటి వారిని గుర్తించండి. పి4 వేదిక ఉందని చెప్పండి. ఆర్థిక అసమానతలు మరింతగా తగ్గాలి. ఇవి పెరిగితే సమాజానికి మంచిది కాదు. ఇవాళ బంగారు కుటుంబంలో సాయం పొందిన వారే రేపు మార్గదర్శి కావచ్చు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందుకుంటూనే బంగారు కుటుంబాలకు అదనపు సాయం పి4 ద్వారా అందుతుంది. విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలను కలిసి వారిలో ఆలోచనను రేకెత్తించండి" అని సిఎం సూచించారు.

**ఉద్యమస్ఫూర్తిగా పి4**

ఇప్పటి వరకూ 9,37,913 బంగారు కుటుంబాల ఎంపిక పూర్తి అయింది. 1,03,938 మంది మార్గదర్శులను గుర్తించాం. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల బంగారు కుటుంబాలకున్న అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాం. 11 ప్రశ్నలతో వివరాలు నమోదుచేసి ఎఐతో విశ్లేషించాం. 31 శాతం మంది ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, 22 శాతం మంది వైద్య చికిత్సలకు సంబంధించి, 9 శాతంమంది తమ చిన్నచిన్న వ్యాపారాలను మరింత పెంచుకోడానికి అవకాశాలు కల్పించాలి. బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవటంతో పాటు గ్రామాలు, మండలాల వారీగా దత్తత తీసుకునేందుకు ముందుకు వస్తున్నారు. అలాగే ఫండ్ ఎ నీడ్ అనే అంశాన్ని కూడా పి4 కార్యక్రమంలో పెట్టాం. ఈ కార్యక్రమం అమలును ప్రతీ మూడు నెలలకు ఓమారు సమీక్షించుకుంటాం. ప్రజాప్రతినిధులు, అధికారులుకూడా ఈకార్యక్రమంలో వాలంటరీగా పాల్గొనవచ్చు. ప్రస్తుతం నేనుకూడా మార్గదర్శిగా పేరు నమోదుచేయించుకుని 250 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. ఆకుటుంబాల సంక్షేమం కోసం ప్రణాళికా బద్ధంగా వెళ్తాం. ఎన్టీఆర్ ట్రస్ట్‌ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో ఉత్తరాఖండ్ వరదల సమయంలో ప్రతిపక్షంలో ఉన్నా తెలుగుప్రజల్ని ఆదుకునేందుకు ముందుకువచ్చాం. బాధితుల్ని తీసుకు వచ్చేందుకు ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేశాం. వారిని ఇళ్లకు చేర్చేందుకు బస్సులు ఏర్పాటు చేశాం. మార్గదర్శుల్లో స్ఫూర్తే బంగారు కుటుంబాలకు ఆసరా" అని ముఖ్యమంత్రి అన్నారు.

# 42 ఎపిపి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ

**విజయవాడ,ఆగస్టు5, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 42 అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఎపిపి) పోస్టుల భర్తీకి పోలీసు నియామక మండలి నోటిఫికేషన్ జారీ చేసింది. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 11 నుంచి సెప్టెంబరు 7వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఎస్ఎల్పి ఆర్‌బి.ఎపి.జిఒవి.ఇన్(ఆంగ్లంలో అన్ని చిన్న అక్షరాలతో) వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అక్టోబరు 5న రాతపరీక్ష నిర్వహిస్తారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ పేపర్-1 (ఆబ్జెక్టివ్),మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకూ పేపర్-2(డిస్క్రిప్టివ్)పరీక్ష ఉంటుంది. ఈ మేరకు పోలీసు నియామక మండలి చైర్మన్ రాజీవ్‌కుమార్ మీనా ఓ ప్రకటన విడుదలచేశారు. ఈ నోటిఫికేషన్‌కు సంబంధించి పూర్తి వివరాలు సంబంధిత వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చునని తెలిపారు.

# రేషన్ కార్డులు

>> స్యలను అధిగమించి అర్హులందరికీ పథక ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ ప్రజల నుంచి చార్జీలు వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని, దీనిపై ఇప్పటికే ఆయా అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసామని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. లబ్ధిదారులకు గ్యాస్ రాయితీ జమ కానీ పక్షంలో అధికారుకు హుటాహుటిన చర్యలు తీసుకోవాలి... కాలయాపన చేయకుండా సమస్యను పరిష్కరించాలని అన్నారు. రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై నిఘా పెంచామని, చట్టంలో మార్పులు కూడా తీసుకొచ్చామని అన్నారు. లీగల్ మెట్రాలజీ డిపార్ట్మెంట్ కార్యకలాపాలను పెంచామన్నారు. గత సీజన్లో రైతుల నుంచి పూర్తి స్థాయిలో ధాన్యం సేకరించి రూ.12,000 కోట్లు చెల్లించామని చెప్పారు. ఆర్టిఫిషియల్ సహాయంతో పౌర సరఫరాల శాఖలో డేటా అనాలిసిస్ చేస్తున్నామని, సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నామని అన్నారు. ప్రజలకు మరింత ఉత్తమ రీతిలో సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం మనఃస్ఫూర్తిగా భాగస్వామ్యం కావాలని కోరారు.

# చేనేతకు వస్త్రాలపై జిఎస్టీని భరిస్తాం

## మగ్గాలకు 200, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్..

### రూ. 5 కోట్లతో నేతన్నలకు త్రిఫ్ట్ ఫండ్..

### చేనేత శాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు

### జాతీయ చేనేత దినోత్సవం నుంచి నిర్ణయాల అమలు

**విజయవాడ,, ఆగస్టు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** చేనేతకు వస్త్రాలపై జిఎస్టీని భరిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.చేనేత రంగానికి ఊతమిచ్చేలా,నేతన్నలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. మంగళవారం చేనేత శాఖపై రాష్ట్ర సచివాలయంలో సీఎం సమీక్షించారు. చేనేత కార్మికులను ఏ విధంగా ఆదుకోవాలనే అంశంపై చర్చించారు. వ్యవసాయం తర్వాత చేనేతే అత్యంత కీలకమైన రంగంగా ఉందని.. దీని మీద ఆధారపడిన వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా సిఎం అన్నారు. ఈ మేరకు ఇటీవల జమ్మలమడుగు పర్యటనలో ఓ చేనేత కుటుంబ సభ్యులతో మాట్లాడిన సమయంలో తన దృష్టికి వచ్చిన అంశాలను సమీక్షలో చంద్రబాబు ప్రస్తావించారు. మగ్గాలకు 200 యూనిట్లు.. అలాగే పవర్ లూమ్స్ కు 500 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందివ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు చేపట్టాల్సిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ విషయంలో ఈ సమీక్షలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. హ్యాండ్లూమ్ వస్త్రాలపై జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరించేందుకు సిద్ధమైంది. చేనేత వస్త్రాలపై విధిస్తున్న జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రానికి చెల్లించనుంది. చేనేత వస్త్రాలపై జీఎస్టీ విషయంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేలా ఈ సమీక్షలో సీఎం నిర్ణయం తీసుకున్నారు. దీని వల్ల చేనేత రంగం పుంజుకుంటుందని... తక్కువ ధరల్లో చేనేత వస్త్రాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు వివరించారు. దీని వల్ల చేనేత వస్త్రాలకు విక్రయాలు పెరిగి నేతన్నలకు లబ్ది చేకూరుతుందని చెప్పారు. చేనేత కార్మికుల కోసం రూ. 5 కోట్లతో త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఈ నెల ఏడో తేదీన జాతీయ చేనేత దినోత్సవం నుంచి ఈ నిర్ణయాలను అమలు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో చేనేత శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఏపీకి చెందిన చేనేత ఉత్పత్తులకు 10 జాతీయ అవార్డులు వచ్చాయి...వన్ డిస్ట్రిక్..వన్ ప్రొడక్ట్ విభాగంలోనూ మొదటిసారి అవార్డు దక్కించుకుంది. ఈ అవార్డులను సమీక్షకు ముందు సీఎం చంద్రబాబుకు అధికారులు చూపించారు.

# మరో 11 మంది వైద్యులు, నర్సులపై విచారణ

## పర్యవేక్షణా రాహిత్యం, ఆడిట్ రిపోర్టుల పట్ల నిర్లక్ష్యం ప్రధాన ఆరోపణలు..

### మందుల స్టాక్ రిజిస్టర్, రోగులకు భోజన సరఫరాల్లో అవకతవకలు..

### 2020 లో గుడివాడ ఏరియా ఆసుపత్రిలో నిర్వాకాలపై ఎసిబి విచారణ

**విజయవాడ, ఆగస్టు5, ప్రభాతవార్తప్రతినిధి:** బాధ్యతా రాహిత్యం, అవకతవకలకు పాల్పడ్డారన్న అభియోగాలపై మరో 11 మంది వైద్యులు, నర్సులపై తగు క్రమశిక్షణా చర్యలు చేపట్టెందుకు వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ విచారణకు ఆదేశించారు. 2020లో గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, నర్సుల నిర్వాకాలపై ఎసిబి (అవినీతి నిరోధక శాఖ) ఇచ్చిన నివేదికను పరిశీలించిన మంత్రి ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చారు. గుడివాడ ప్రభుత్వాఆసుపత్రిలో అక్రమాలు జరుగుతున్నాయన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎసిబి ఫిబ్రవరి 2020 లో రెండు రోజుల పాటు తనిఖీ నిర్వహించి నివేదికను సమర్పించింది. ఈ నివేదిక ప్రకారం అప్పటి ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆరుగురు వైద్యులు, పరిపాలనాధికారి (ఏఓ), ఇద్దరు నర్సింగ్ సూపరింటెండెంట్లు, ఫార్మసిస్టులపై క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

ఎసిబి తనిఖీ చేసిన రెండు రోజుల్లో ఆసుపత్రి నిర్వహణ, పరిశుభ్రత, అంతర్గత ఆడిట్ రిపోర్టులపై తీసుకున్న చర్యలు, రోగులకు భోజన సరఫరా మరియు నాణ్యత మందుల సరఫరా మరియు స్టాకు వివరాలు, నియమాల ప్రకారం వైద్య సిబ్బంది పాటించాల్సిన డ్రెస్ కోడ్, పరిశుభ్రతలకు సంబందించి లోతైన పరిశీలన చేసి, వైద్య సిబ్బందిని ప్రశ్నించిన మీదట రూపొందించిన నివేదికలో పలు లోపాలను వెల్లడించింది. వివిధ స్థాయిల్లో పర్యవేక్షణా లోపాన్ని ప్రధానంగా ఎసిబి వివరించి, తత్ఫలితంగా ఎదురైన అవకతవకలను వివరించింది. ప్రభుత్వాసుపత్రుల్లో సరైన పర్యవేక్షణ విషయం పై దృష్టి సారిస్తున్న మంత్రి సత్యాకుమార్ యాదవ్ 2020లో ఎసిబి ద్వారా గుడివాడ ప్రభుత్వాఆసుపత్రిలో వెల్లడైన ఈ లోపాన్ని తీవ్రంగా పరిగణించారు. ఆసుపత్రి నిర్వహణకు సంబందించి 2014-18 కాలంలో వచ్చిన అంతర్గత ఆడిట్‌నివేదికలపై తగు చర్యలు తీసుకోకపోవడం పట్ల కూడా మంత్రి స్పందించారు. వ్యవస్థ నిర్వహణ మెరుగు పడేందుకు దోహద పడే ఆడిట్ రిపోర్టుల పట్ల ఉదాసీనతను సహించలేమని మంత్రి అన్నారు. రోగ నిర్ధారణ పరీక్షల కోసం వాడే పలురకాల కిట్లు, గ్లౌసులు వంటగది, పంపు షెడ్డు, ప్లంబర్ రూమ్ ఇతరచోట్ల చెల్లా చెదురుగా పడి ఉండటాన్ని ఏసి బి పర్యవేక్షణా రాహిత్యానికి సాక్ష్యంగా చూపింది.

వాడటానికి వీలుకాని వాహనాన్ని దీర్ఘకాలం పాటు వదిలించుకోకుండా డ్రైవరును వేరే పనులకు వాడుకొని లక్షల మేరకు జీతం చెల్లించడాన్ని ఎసిబి తప్పుపట్టింది. పర్యవేక్షణారాహిత్యం కారణంగా ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రత లోపించడాన్ని ఎసిబి వెల్లడించింది. రోగులకు భోజనం అందించే విషయంలో ఎటువంటి పర్యవేక్షణ లేకపోవడంతో పలు అక్రమాలు చోటు చేసుకున్నాయని, భోజన నాణ్యత నాసిరకంగా ఉందని, రోగుల వివరాల్లో తప్పులున్నాయని ఎసిబి వెల్లడించింది. రోగులకు మందుల సరఫరా, స్టాక్ రిజిస్టర్లో వ్యత్యాసాలు, ప్రతిరోజూ రోగులమంచాలపై దుప్పట్లు మార్చకపోవటానికి సంబంధించి ఎసిబి నర్సింగ్ సూపరింటెండెంట్లు, ఫార్మాసిస్టులను బాధ్యులుగా చేసింది.

అనకాపల్లి ప్రభుత్వాసుపత్రిలో 2020లోనే ఎసిబి జరిపిన మరో తనిఖీ దరిమిలా ఇచ్చిన నివేదిక ఆధారంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ గత నెల 27న 22 మంది వైద్యులు, ఇతర సిబ్బందిపై విచారణకు ఆదేశించారు. రెండువారాలలోపే అదే రీతిలో మరో నివేదిక వెల్లడవటం గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వాసుపత్రుల్లో నెలకొన్న బాధ్యతారాహిత్యానికి, అక్రమాలకు అద్దం పట్టిందని మంత్రి వ్యాఖ్యానించారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటినుంచి ప్రభుత్వాసుపత్రుల్లో పర్యవేక్షణ పటిష్టం చేయడంపై ద్రుష్టిపెట్టిన సత్యకుమార్ యాదవ్ ఈ దిశగా పలు సమీక్షలు చేపట్టారు.

# వివేకా హత్యపై విచారణ పూర్తి

>> నర్రెడ్డిపై దాఖలు చేసిన క్లోజర్ రిపోర్టుపైనా అభిప్రాయం చెప్పాలని సిబిఐని సుప్రీం కోర్టు కోరింది. ఇదే సమయంలో వివేకా హత్య కేసు ట్రయల్, తదుపరి విచారణ ఏకకాలంలో కొనసాగించే అవకాశం వుందా? అన్న విషయంపైనా సిబిఐ అభిప్రాయం చెప్పాలని సుప్రీం కోర్టు కోరింది. వివేకా హత్య కేసులో అన్ని కోణాల్లో విచారణ ముగిసిందని సిబిఐ తరపు న్యాయవాది తెలిపారు. జస్టిస్ ఎంఎం సుందరేషన్ నేతృత్వంలోని ధర్మాసనానికి ఈ మేరకు సిబిఐ స్టేటస్ వివరాలను అందజేసింది. మరోవైపు ఇదే కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డితో పాటు మరికొందరు నిందితులకు గతంలో తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేయగా దీనిని సిబిఐతో పాటు వివేకా తనయ సునీత సుప్రీం కోర్టులో సవాల్ చేయగా దానిపైనా మంగళవారం నాడు సుప్రీం కోర్టులో వాదనలు జరిగాయి. బెయిల్‌పై వున్న వారు సాక్షులను ప్రభావితం చేస్తున్నారని సునీత తరపు న్యాయవాది సిద్ధార్థ లూద్రా సుప్రీం కోర్టుకు తెలిపారు. వివేకా హత్య కేసు దర్యాప్తు అధికారి రాంసింగ్‌తో పాటు సునీత దంపతులపై నమోదైన కేసులో ఎపి సర్కారు దాఖలు చేసిన క్లోజర్ రిపోర్టు పరిగణలోకి తీసుకోవాలని కోరారు. అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకే రాంసింగ్‌తో పాటు సునీత దంపతులపై అప్పట్లో కేసు నమోదయ్యిందని క్లోజర్ రిపోర్టులో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా చెప్పిందని లూద్రా తెలిపారు. ఈ కేసులో అవినాష్ రెడ్డితో పాటు ఇతర నిందితుల బెయిల్ రద్దుపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని లూద్రా కోరగా దీనిపై తదుపరి విచారణను ఈ నెల 19వ తేదీకి సుప్రీం కోర్టు వాయిదా వేసింది.

## వారం - వర్జ్యం

తేది : 06-08-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
ద్వాదశి మ.2.04
మూల మ.12.56
వర్జ్యం : రా.10.56-12.37
దు.ఉ.11.49-12.40
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన కార్యక్రమాలు సకాలంలో పూర్తిచేస్తారు. ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది.

**వృషభం :** సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆరోగ్య సమస్యలు తీరతాయి.

**మిథునం:** అప్రయత్నంగా అవకాశాలు లభిస్తాయి. సన్నిహితుల నుండి ధనలాభం పొందుతారు.

**కర్కాటకం :** స్థిరాస్తి వివాదాలు ఒక కొలిక్కి వస్తాయి. అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

**సింహం:** ఉద్యోగులకు పదోన్నతులు లభిస్తాయి. వైద్య, పారిశ్రామిక రంగాలవారికి అనుకూలమైన కాలం.

**కన్య :** ఋణాలు తీరి ఊరట చెందుతారు. మంచితనంతో అందరినీ ఆకట్టుకుంటారు.

**తుల :** ముఖ్యమైన పనులు సోదరులతో సకాలంలో పూర్తి చేస్తారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం:** కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం. గృహం, స్థలాలు కొనుగోలు యత్నాలు సాగిస్తారు.

**ధనుస్సు:** సన్నిహితులనుండి కీలక సమాచారం అందుకుంటారు. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు

**మకరం:** ఇంటా బయటా సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. నూతన ప్రయత్నాలలో విజయంసాధిస్తారు.

**కుంభం:** వివాదాలకు దూరంగా వుండండి. ఉద్యోగులకు ఆకస్మిక బదిలీలు ఉంటాయి.

**మీనం :** జీవితభాగస్వామితో విభేదాలు రాకుండా తగుజాగ్రత్తలు పాటించండం చెప్పదగిన సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఉద్యోగులకు 4 వేల ఇళ్లు

>> న్నారని.. అమరావతిపై ఎన్ని కుట్రలు పన్నినా మూడేళ్లలో ఖచ్చితంగా పూర్తిచేసి తీరుతామని అన్నారు. బ్లూ గ్రీన్ రాజధానిగా అమరావతి ఉండేలా 30 శాతం పచ్చదనానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కృష్ణా రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కూడా త్వరలోనే ప్రారంభిస్తామని.. ట్రంక్ రోడ్ల పనులు ఇప్పటికే ప్రారంభం కాగా లేఅవుట్ రోడ్లకు త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లలో గతంలో పాతిన సరిహద్దు రాళ్లు తొలగిపోయాయని.. తాజాగా ఆయా లేఅవుట్‌లలో మౌలికవసతులు కల్పించే కాంట్రాక్ట్ ఏజెన్సీలు సరిహద్దు రాళ్లను పాతుతాయని తెలిపారు. రాజధానిలో సుమారు 25 వేల మందికి ఈ ఏడాది కౌలు నిధులు జమ చేయాల్సి ఉండగా...నిన్నటి వరకూ రకరకాల కారణాలతో 7 వేల మందికి జమ కాలేదన్నారు.తాజాగా పెండింగ్ లో ఉన్న నిధులు కూడా అకౌంట్లలో జమ అయ్యాయి...అయితే బ్యాంకు అకౌంట్ తప్పుగా ఉండటం,కొంతమంది మరణించడం,మరికొంతమంది భూమి అమ్ముకోవడం వంటి కారణాలతో 900 మందికి నిధులు జమకాలేదన్నారు..అటువంటి అకౌంట్లను మరోసారి పరిశీలిస్తుట్ను మంత్రి నారాయణ తెలిపారు...కౌలు నిధులు జమకాని రైతులు వెబ్ సైట్లో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

# భారత్‌పై మరిన్ని సుంకాలు

>> స్తున్న దేశాలన్నీ కూడా ముడిచమురు కొనుగోలులో రష్యాతో కలిసి కొనసాగుతున్నాయని, ఈపరిస్థితుల్లో అమెరికా మాపై ఆంక్షలు ప్రకటించడమేమిటని విదేశాంగశాఖ ప్రకటించింది. యూరోప్ రష్యా వాణిజ్యం అంటే కేవలం ఇంధనం ఒక్కటే కాదని, ఎరువులు, మైనింగ్ ఉత్పత్తులు, రసాయనాలు, ఇనుము ఉక్కు, భారీ యంత్రపరికరాలు, రవాణా సామగ్రి వంటివికూడా ఉన్నాయని భారత్ గుర్తుచేసింది. దేశ శ్రేయస్సును పరిగణణలోనికి తీసుకుని అన్ని నిర్ణయాలు తీసుకుంటామన్నారు. యూరోపియన్‌యూనియన్ రష్యాతో గత ఏడాది 78.02బిలియన్ డాలర్ల వాణిజనయంచేసిందని స్పష్టంచేసింది. అలాగే ఎల్ఎన్‌జి అంటే ద్రవరూప గ్యాస్ 16.5 మిలియన్ మెట్రిక్‌టన్నులు దిగుమతిచేసుకున్నదని అన్నారు. గతనెల 31వ తేదీనుంచేభారత్ అమెరికాఅమధ్య అగాధ: పెరుగుతూ వస్తోంది. ట్రంప్ 25శాతం సుంకాలుప్రకటించినప్పటినుంచి ఈ వివాదంపెద్దదవుతూ వస్తోంది. అంతేకాకుండా కొన్ని అస్పష్టమైన, ప్రత్యేక సుంకాలు కూడా అవసరమయితే విధిస్తామని అన్నారు. ఎన్ఎస్ఎ అజిత్‌దోవల్ రష్యాకు ఈ వారంలోనే పర్యటించనున్నారు. అలాగే విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్‌కూడా రష్యాలో పర్యటించేవీలుంది.

# కంటైనర్‌ను ఢీకొన్న కారు

>> లిలావున్నాయి. బెంగుళూరు ఎలక్ట్రానిక్ సిటికి చెందిన శ్రీకాంత్ (35), ఆతని తల్లి లక్ష్మీదేవి( 55), కుమారుడు శ్రియాన్(5) అనే వ్యక్తులు తిరుమల స్వామివారి దర్శనానంతరం తిరుగు ప్రయాణమయ్యారు. ఈనేపథ్యంలో వారు ప్రయాణిస్తున్న కారు తెల్లగుండ్లపల్లె వద్ద ఆగి వున్న కంటైనర్‌ను అతి వేగంగా వెనువైపు నుండి బలంగా ఢీకొంది. దీనితో శ్రీకాంత్, అతని తల్లి లక్ష్మీదేవిలు తీవ్ర గాయాలకు గురై అక్కడిక్కడే మృతి చెందారు. ప్రమాదంతో తీవ్రంగా గాయపడిన శ్రియాన్‌ను ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతి చెందాడు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక ఎస్ఐ తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అలాగే ప్రమాదం వల్ల ట్రాఫిక్ అంతరాయం కలగడంతో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పై చిరంజీవి తెలిపారు. ఇదే ప్రాంతంలో ఇప్పటికే పలుమార్లు ప్రమాదాలు జరగడంతో పదుల సంఖ్యలో వ్యక్తులు మృత్యువాతపడ్డారు.

# హరిత ఇంధన రాష్ట్రంగా ఎపి

>> స్కిల్లింగ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ క్లీన్ ఎనర్జీ ఆర్థిక వ్యవస్థకు మానవ వనరుల కేంద్రంగా ఎదగనుంది. వేలాది మంది యువతకు సోలార్, విండ్ ఎనర్జీ రంగాల్లో నైపుణ్య శిక్షణ పునరుత్పాదక ఇంధన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది యువతకు సోలార్, విండ్ ఎనర్జీ రంగాల్లో తయారీ నుంచి ఇన్‌స్టలేషన్, ఆపరేషన్స్, నిర్వహణ వరకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. ఇది కేవలం నైపుణ్య శిక్షణ కార్యక్రమం మాత్రమే మాత్రమే కాకుండా క్లీన్ ఎనర్జీ, వాతావరణ మార్పులకు తగ్గ నైపుణ్యాల అభివృద్ధికి, పరిశ్రమల వృద్ధికి దోహదపడే విధంగా రూపొందించడం జరిగింది. 2030కి 160 గిగావాట్ల సోలార్ మరియు విండ్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకొని కార్యాచరణ రూపొందించారు. ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ ఉత్పత్తిలో మాత్రమే కాకుండా గ్లోబల్ టాలెంట్ ఎగుమతిదారుగా కూడా నిలవనుంది. ఈ సమావేశంలో మూడు హై ఇంపాక్ట్ ప్యానెల్ డిస్కషన్స్ నిర్వహించనున్నారు. సోలార్, విండ్ పరిశ్రమల దిగ్గజాలు.. పాలసీ మేకర్లు, శిక్షణ సంస్థలతో కలిసి డిమాండ్ ఆధారిత, పరిశ్రమల అవసరాలకు తగ్గ వర్క్ ఫోర్స్ అభివృద్ధికి రోడ్‌మ్యాప్ రూపొందించనున్నారు. అదనంగా ప్రైవేట్ సెక్టార్ గ్రీన్ స్కిల్లింగ్ టాస్క్‌ఫోర్స్‌ను కూడా ప్రారంభించనున్నారు.

# బురద వరదలో కరిగిన 'ధరాలి'

>> సమీపంనుంచే భాగీరథి నది కొనసాగుతుంది. రిషికేశ్‌నుంచి బయలుదేరి చంబా, ఉత్తరకాశీ, హర్సిల్‌మీదుగా ధరాలికి వస్తారు. సముద్ర మట్టానికి సుమారు 2780 మీటర్ల ఎత్తున ఉన్న ఈ గ్రామంనుంచి గంగోత్రి ధామ్‌కేవలం 20 కిలోమీటర్లే. ఈగ్రామంలో భారీ సంఖ్యలో గెస్టుహౌస్‌లు, లాడ్జిలు కూడా ఉన్నాయి. సమీపంలోనే నీలాంగ్ లోయకూడా ఉంది. భారత్ టిబెట్ మధ్య వాణిజ్యం కొనసాగే పాతమార్గం ఇక్కడినుంచే పోతుంది. ధరాలి సమీపంలోని హార్సిల్ లోయలో భారీ విస్తీర్ణంలో యాపిల్ తోటలున్నాయి. చార్‌ధామ్ యాత్రీకులు గంగోత్రికి వెళ్లే సమయంలో ఇక్కడే ఉండేందుకు ఇష్టపడతారు. కేదార్‌తాల్‌ప్రదేశానికి ట్రెక్కింగ్‌కు వెళ్లేవారికి ఈప్రాంతం బేస్‌క్యాంప్‌గా ఉంటుంది. ధరాలీకి సమీపంలోని ఖీర్‌గడ్ నదీపరీవాహక ప్రాంతంలో భారీ వర్షాలకు నీరునిలిచిపోయింది. ఒక్కసారిగా ఈనీరంతా ధరాలిమార్కెట్‌పై విరుచుకుపడింది. దీనితో ఈగ్రామం కనుమరుగయిపోయింది. ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్‌షా, ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి మొత్తం అందరూ ఈభారీ ఆకస్మిక దుర్ఘటనకు విస్తుపోయారు. ప్రజలను అప్పటికే సురక్షితప్రాంతాలకు తరలించడంతో పెనుముప్పు తప్పింది. అయినా కూడా 60మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. కాగా ఈ మెరుపువరదల్లో 20 నుంచి 25 హోటళ్లు, హోమ్‌స్టేలు కొట్టుకునిపోయాయి. 12మందికిపైగా శిథిలాలకింద చిక్కుకుని చనిపోయి ఉంటారని గ్రామస్తులు చెపుతున్నారు. భయంతో కేకలు వేస్తూ ఎత్తయిన ప్రాంతాలకు పరుగులుతీసారు. ఈనెల 10వ తేదీవరకూ ఉత్తరాఖండ్‌లోని కొండప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి అంచనావేసింది. పర్యాటకులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని వెల్లడించింది.

# ఆపరేషన్ 'కుంకీ' విజయవంతం

>> చేపట్టిన తొలి ఆపరేషన్ విజయవంతంగా పూర్తయినట్లు డిప్యూటీ సిఎం కార్యాలయ అధికారులు తెలిపారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల పరిధిలోని మొగిలి వద్ద మామిడి తోటలను ధ్వంసం చేస్తున్న అటవీ ఏనుగుల గుంపుని కుంకీలు విజయవంతంగా దారి మళ్లించి అడవిలోకి తరిమికొట్టినట్టు అటవీ శాఖ అధికారులు ఇచ్చిన సమాచారం ద్వారా తెలియవచ్చింది. కృష్ణ, జయంత్, వినాయక అనే కుంకీలు ఈ ఆపరేషన్‌లో పాల్గొని అడవి ఏనుగులను పంటల వైపు రాకుండా అడ్డుకుని తిరిగి అడవిలోకి మళ్లించాయి. ఈ నెల రెండవ తేది రాత్రి నుంచి 4వ తేదిఉదయం వరకు కొనసాగిన ఈ ఆపరేషన్‌లో కర్ణాటక నుంచి తీసుకువచ్చిన కృష్ణ అనే కుంకీ ఏనుగు చాలా చురుకుగా పాల్గొన్నట్టు అటవీ అధికారులు తెలిపారు. మొగిలి ప్రాంతంలో 15 రోజులుగా ఏనుగుల సంచారం ఉన్న సమాచారంతో అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు.

**ఇదే తొలి అడుగు :**

కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తీసుకువచ్చిన అనంతరం రెండు నెలల శిక్షణ తర్వాత మొదటి ఆపరేషన్ విజయవంతంగా చేపట్టడం ఆనందాన్నిచ్చిందని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఏనుగుల సంచారంతో ఇబ్బందులు పడుతున్న సరిహద్దు ప్రాంతాల రైతులు, ప్రజలకు ఈ ఆపరేషన్ భరోసా ఇస్తుందన్నారు. సిఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఏనుగుల గుంపు నుంచి పంటలను, ప్రజల ప్రాణాలు కాపాడే దిశగా ప్రణాళికాబద్ధంగా పని చేస్తుందనడానికి కుంకీలతో చేపట్టిన ఆపరేషన్ తొలి అడుగు అని పేర్కొన్నారు.ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న అటవీ అధికారులకు, మావటిలు, కావడిలకు ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. అడిగిన వెంటనే కుంకీ ఏనుగులను రాష్ట్రానికి ఇచ్చి సహకరించిన కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, ఆ రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేలకు మరోసారి కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. తదుపరి ఆపరేషన్ పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని పవన్ తెలిపారు.

# అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం


వరి నాట్లు వేస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు లక్ష్మీశ

**స్వయంగా వరి నాట్లు వేసిన కలెక్టర్ లక్ష్మీశ**

**పంట సాగుకు అవసరమైన ఎరువులు సిద్ధం**

**విచ్చలవిడిగా ఎరువులు వాడి నేలను నిస్సారం చేయొద్దు**

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** అన్నదాతల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య మిస్తోందని.. రైతుల క్షేమం, సంక్షేమంతోనే వికసిత్ భారత్, స్వర్ణాంధ సాకారమవుతుందని, ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం ఇబ్రహీం పట్నం మండలం, గుంటుపల్లిలో జరిగింది. కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. రైతు జి.రవీంద్రనాథ్ ఠాగూర్ పొలంలో వరి నాట్లు వేసి.. రైతులు అన్నివిధాలా ఎదిగేందుకు మేమంతా వారి వెనుక ఉన్నామనే భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి గ్రామానికీ ప్రత్యేక సమస్యలు ఉంటాయని.. ఈ నేపథ్యంలో రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే లక్ష్యంతో ప్రతి మంగళ, బుధ వారాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాగునీరు, విత్తనాలు, ఎరువులు, సీసీఆర్‌సీ కార్డులు, పంట రుణాలు.. ఇలా ప్రతి అంశానికి సంబంధించి రైతులకు వెన్నుదన్నుగా నిలిచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివ రించారు. ఎక్కడా ఎరు వుల కొరత లేదని.. బయోమెట్రిక్ ఆధారిత ఆన్‌లైన్ విధానం ద్వారా ఎరువుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అయితే విచ్చలవిడిగా ఎరువులు వినియోగించవద్దని, తెలిసో తెలియకో అలా వినియోగిస్తే నేల నిస్సారమై, సాగుకు పనికిరాకుండా పోతుందన్నారు. వ్యవసాయ అధికారులు, సిబ్బంది, శాస్త్రవేత్తల సూచనల మేరకు మాత్రమే ఎరువులు, పురుగుమందులు వినియోగించాలని సూచించారు. పచ్చిరొట్టతో భూసారం పెరుగుతుందని..అదేవిధంగా ప్రకృతి సేద్య విధానాలను కూడా అనుసరించాలని సూచించారు. గుంటుపల్లిలో ప్రధానంగా బీపీటీ 5204, ఎంటీయూ 1318, ఎంటీయూ 1262, పీఎల్ 1100 రకాలు పండిస్తున్నారని.. వరికి సంబంధించి మొదటి దఫా యూరియా గుళికలు వేసి తర్వాత రెండు, మూడు విడతల్లో నానో యూరియాకు ప్రాధాన్యమివ్వాలని.. దీనివల్ల దాదాపు 50 శాతం ఎరువు ఆదా అవడమే కాకుండా సామర్థ్యమూ పెరుగుతోందన్నారు. జిల్లాలో ఇప్పటికే 39 వ్యవసాయ డ్రోన్లు అందించామని, ఇక్కడ కూడా అవసరం మేరకు డ్రోన్లను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమం లక్ష్యంగా హైటెక్ అగ్రికల్చర్, ప్రెసిషన్ అగ్రికల్చర్, మార్కెట్ లింక్డ్ అగ్రికల్చర్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు.

సాగు పరంగా ఎలాంటి ఇబ్బంది ఉన్నా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ (91549 70454) అందుబాటులో ఉందని.. కాల్ చేసి సమాచారమిస్తే వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎలాంటి వదంతులు నమ్మొద్దన్నారు. ఎరువులను అధిక ధరలకు అమ్మినా, కృత్రిమ కొరత సృష్టించినా సంబంధీకులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

# అమరావతిలో 230 ఎకరాల్లో కల్చర్ డిస్ట్రిక్ట్

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో నదీ అభిముఖ ప్రాంత (రివర్‌ఫ్రండట్) అభివృద్ధిలో భాగంగా 250 ఎకరాల్లో 'కల్చర్ డిస్ట్రిక్ట్'ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అమరావతిలో హరిత వనాలు, కాలువలు, తటాకాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ ప్రతిపాదనపై ప్రాథమికంగా చర్చించారు. సింగపూర్‌కు చెందిన సుర్బానా జురాంగ్ రూపొందించిన రాజధాని అమరావతి బృహత్ ప్రణాళిక (మాస్టర్ ప్లాన్)లో కృష్ణానదీ తీరంలో కల్చర్ డిస్ట్రిక్ట్‌ను త్రపిపాదించారు. దానికి మరింత విస్తృత రూపం ఇస్తూ రూపొందించిన ప్రణాళికలను అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. కల్చర్ డిస్ట్రిక్ట్ ప్రతిపాదనకు సిఎం ఆమోదముద్ర వేసినట్లు సమాచారం. పూర్తిస్థాయి ప్రణాళికలను త్వరలో సిద్ధం చేస్తారు. రాష్ట్ర చరిత్ర,సంస్కృతి,కళలకు అద్దం పట్టేలా దీన్ని తీర్చిదిద్దాలన్నది ఆలోచనగా ఉంది. కల్చర్ డిస్ట్రిక్ట్‌లో భాగంగా రివర్ ఘాట్,కల్చర్ ప్రొమెనేడ్,లాన్ టెర్రాస్,హైస్ట్రీట్, రివర్ మార్కెట్,క్రాఫ్ట్ విలేజ్,సాంస్కృతిక కేంద్ర,కమ్యూనిటీ ప్లాజా,యాంఫీ థియేటర్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వేదిక, మల్టీపర్పస్ ప్లే గ్రౌండ్,పిల్లల ఆటపాటల కోసం కిడ్స్ ప్లే ఏరియా,రిబ్బన్ వాక్,సెల్ఫీ కార్నర్స్, వ్యూయింగ్ డెక్‌లు వంటివి ఏర్పాటు చేయబోతున్నారు.

## నన్‌లపై దాడులకు నిరసనగా విజయవాడలో క్రైస్తవ సంఘాల ఆందోళన

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి** క్రైస్తవులపై దాడులను ఆపాలని డిమాండ్ చేస్తూ విజయవాడలో తెలుగు చర్చెస్ ఆఫ్ ఫెడరేషన్ ఆందళనలు నిర్వహిస్తోంది.అందులో భాగంగా నగరంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. గత వారం విజయవాడలో ఛత్తీస్‌గఢ్ పోలీసులు ఇద్దరు మలయాళీ నన్‌లను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ .. తెలుగు చర్చిల సమాఖ్య సభ్యులు, క్రైస్తవ సమాజ సభ్యులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ నిరసన ర్యాలీ బిషప్ స్కూల్ గ్రౌండ్స్ నుండి ప్రారంభమై ఎంజి రోడ్డు గుండా ప్రయాణించి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ స్మృతి వనం పార్క్ వద్ద ముగిసింది. విజయవాడ కాథలిక్ పీఠం ఆధ్వర్యంలో మోన్సిగ్నోర్ మువ్వల ప్రసాద్ నేతృత్వంలో ఈ ర్యాలీ జరిగింది. విజయవాడ కాథలిక్ డయోసెస్ మాన్సిగ్నోర్, ఫెడరేషన్ ఆఫ్ చర్చెస్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ రెవరెండ్ మువ్వల ప్రసాద్, బెథెల్ మినిస్ట్రీస్ చైర్మన్ రెవరెండ్ ఎస్. జయ కుమార్, గుణదల చర్చి రెక్టర్ ఫాదర్ ఎలేటి విలియం జయ రాజు, నన్‌లు సుగుణ, సుందరి, ఇతరులు మాట్లాడుతూ నన్‌లపై ఉన్న కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఛత్తీస్‌గఢ్‌లోని రైల్వే స్టేషన్‌లో ఉన్న నన్‌లపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. అయితే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్మృతి వనం వద్దకు చేరుకోకుండా సూర్యారావుపేట వద్ద పోలీసులు ర్యాలీని అడ్డుకున్నారు. ఈ ర్యాలీకి ఎలాంటి అనుమతి తీసుకోలేదని పోలీసులు ఆరోపించారు. అయితే, ర్యాలీలో పాల్గన్న ఒక అసోసియేషన్ నాయకుడు మాట్లాడుతూ " మేము ర్యాలీ నిర్వహించ డానికి ముందుగానే పోలీసుల నుండి అనుమతి తీసుకున్నాము. కానీ, ఒక పోలీసు అధికారి మమ్మల్ని రోడ్డుపై ఆపి, కొవ్వొత్తుల ర్యాలీకి అనుమతి లేదని వాగ్వాదం చేశారు. స్మృతి వనం వరకు మమ్మల్ని అనుమతించాలని మేము అతనిని అభ్యర్థించినప్పటికీ, పోలీసులు మా అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోలేదు. దీంతో నన్‌లు బిషప్ అజారియా స్కూల్‌కు తిరిగి వచ్చారు. " అని వివరణ ఇచ్చారు. ర్యాలీలో మైక్‌లను ఉపయోగించడానికి అనుమతి లేదని సౌత్ జోన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పవన్ కుమార్ తెలిపారు. "నిర్వాహకులు మైక్‌లను ఉపయోగించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తుండటంతో తాము వాటిని స్వాధీనం చేసుకున్నాము" అని ఎసిపి తెలిపారు.

## గ్రంథాలయం కేంద్రంగా చదువుకుని కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సత్కారం


గ్రంథాలయం కేంద్రంగా చదువుకుని కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సత్కార కార్యక్రమంలో రమాదేవి

**విజయవాడ,ఆగస్టు5, ప్రభాత వార్త ప్రతినిధి:** విజయవాడ ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో చదువుకుని కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు మంగళవారం ఘనసన్మానం జరిగింది.గ్రంథాలయం ఆధ్వర్యంలోనే జరిగిన ఈ కార్యక్రమానికి లైబ్రేరియన్ కె.రమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను దుశాలువ, జ్ఞానపికలతో ఆమె సత్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల విడుదలైన ఏపీ పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలలో ఠాగూర్ గ్రంథాలయం కేంద్రంగా చేసుకుని చదువుకున్న 13 మంది విద్యార్థులు ఎంపిక అయినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. బి.ప్రదీప్. పి.శ్రీనివాస్,. జే.వెంకటయ్య, బి.నాగరాజు, జీ.సురేంద్ర బాబు, యన్.పృథ్వీ, .హాలీమ, . ఏ.మహేష్,. గోపి.కె. వాసంతి, కె. సుష్మా శ్రీ, బి. అలివేలు,యం. బాలయ్య మొత్తం 13 మంది ఎంపిక అయ్యారని తెలిపారు వారు ఎంతో కష్టపడి తమ కుటుంబ సభ్యులను, తోటి విద్యార్థులను, గ్రంథాలయ సిబ్బంది అందరినీ గర్వపడేలా చేశారు అని అన్నారు. వారు ఇక్కడితో కాకుండా ఇంకా ఉన్నత స్థానానికి చేరాలని కోరుతున్నాను అన్నారు. అభ్యర్థులు మాట్లాడుతూ గ్రంథాలయంఎంతగానో ఉపయోగపడింది అని, ఇక్కడ చదువుకోవటానికి చాలా సౌకర్యంగా ఉంటుంది అని, కష్టపడి చదివితే ఫలితం తప్పకుండా దక్కుతుంది అని అన్నారు. నిరాశ పడకుండా ప్రిపరేషన్ చేస్తూ వెళ్తే ఎన్నటికైనా మనకి సరైన ఫలితం వస్తుంది అని పేర్కొన్నారు.కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది,విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

# శాస్త్ర విజ్ఞాన లక్ష్యాలకు తిరుపతి 'ఐసర్' మణిదీపం

## 6వ స్నాతకోత్సవంలో 255మందికి డాక్టరేట్ పట్టాలు



**శ్రీకాళహస్తి,ఆగస్టు 5 ప్రభాతవార్త** శ్రీకాళహస్తికి సమీపంలో కేంద్ర ప్రభుత్వం నెలకొల్పిన భారతీయ విజ్ఞాన శిక్షణ మరియు పరిశోధన సంస్థ భవిషత్తులో 'శాస్త్ర విజ్ఞాన లక్ష్యాలకు మణిదీపం కాగలదని మంగళవారం జరిగిన పదవ వార్షికోత్సవం,6వ స్నాతకోత్సవ సభలో ప్రసంసించారు. 255 మంది విద్యార్థులకు డాక్టరేట్ పట్టాలను అతిథులు అందించారు. ఐసర్ 2015లో మంజూరు చేసి అదే విద్యాసంవత్సరం నుంచి ప్రారంభించగా సొంత భవనాల్లో మొదటి సారి 6వ స్నాతకోత్సవాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ శాంతను భట్టాచార్య పదేళ్ళలో సాధించిన ప్రగతిని విశ్లేషించారు.పరిశోధన వైజ్ఞానిక అవిష్కరణలకు పునాది వేసే విధంగా తిరుపతి ఐసర్‌ను నిర్మించామన్నారు. సుమారు 256 ఎకరాల్లో నిర్మించిన విద్యాసంస్థ ప్రత్యేక శిల్పకళతో తీర్చి దద్దామన్నారు. ఈ కార్యంపస్‌కు గ్రీహ్ కౌన్సిల్ మరియు తేరి 4 స్టార్ ఎల్‌డి రేటింగ్ ఇచ్చాయని వివరించారు.ఇక్కడ నిర్మించిన ఒక్కొక్క భవనానికి ఎంతో ప్రత్యేకతను ఇచ్చామన్నారు. ముఖ్యంగా గ్రంథాలయం, ఆడిటోరియం వంతి భవనాల్లో భారతీయ, విదేశీ ప్రముఖ శాస్త్రవేత్తలు పేర్లను పొందు పరచామన్నా రు.దానిని నిర్మాణం లోనే మిళితం చేసామని భట్టా చార్య వివరిం చారు. భారతీయ శాస్త్రీ య రంగంలో ప్రతిభకు తిరుపతి ఐసర్ పట్టం కట్టిందన్నారు. పదేళ్ళ ప్రస్తానంలో ఎన్నో విజయాలు సాధించి నట్లు భట్టాచార్య వివరించారు. ఈ విద్యా సంవత్సరం 210పరిశోధనా పత్రాలు ప్రచురించబడ్డాయని ఇందుకు రూ.29.43 కోట్లు బహిరంగ పరిశోధనా నిధులు అందుకున్నామని వివరించారు. నెచర్ ఇండెక్స్ 2025 ప్రకారం తిరుతపి ఐసర్ 33వ స్థానంలో నిలిచినట్లు డైరెక్టర్ భట్టాచార్య వివరించారు.స్టాన్ ఫోర్ట్ యూనివర్శిటి ప్రకటించిన 'ప్రపంచ ఉత్తమ 2శాతం శాస్త్రవేత్తల జాబితాలో ఎనిమిది మంది ఫ్యాకల్టీ సభ్యులు ఉండటం గర్వకారణమన్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచి తిరుపతి ఐసర్ కొత్తగా ఒరెండు సంవత్సరాల మాస్టర్ బై రీసెర్చ్ (ఎంఎస్-ఆర్) కోర్సును ప్రారంభిస్తున్నట్లు వివరించారు.ఈ విద్యాసంవత్సరం కొత్తగా 400 మంది విద్యార్థులు చేరుతున్నట్లు వివరించారు. స్పోర్ట్స్ కాంప్లెక్సు, ఫైవ్‌స్టార్‌ల్యాబ్స్,పేఅండ్ ఈట్ మెస్, ఆధునిక నివాసాల మధ్య విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి ఏర్పాట్లు చేస్తున్నట్లు భట్టాచార్య వివరించారు. నేల ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మార్చగల శక్తికి శాస్త్రవేత్తలకు ఉంది. సోమయ్య ముఖ్యఅతిథిగా వచ్చిన గోదావరి బయోరిఫైనరిస్ లిమిటెడ్ చైర్మన్ సోమయ్య విద్యాసంస్థల ఛాన్సలర్ సమీర్ సోమయ్య విద్యార్థులను ఆకర్షిస్తూ తన ప్రసంగాన్ని ఆంగ్లంలోనూ,హిందీలో సాగించారు.

## రైల్వే జోనల్ ఎస్సి,ఎస్టి ఉద్యోగుల సంఘం ఎన్నికల్లో గజరాజు ప్యానల్ ఘన విజయం


**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 5,ప్రభాతవార్త** అకిల భారత రైల్వే ఎస్సి,ఎస్టి ఉద్యోగుల సంఘం దక్షిణ మధ్య రైల్వే జోనల్ కమిటీకి నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలను ఎన్నికల అధికారి బి వీరన్న,రైల్వే పరిశీలకుడు యట్టయ్యలు ప్రకటించారు. అసోసియేషన్ జోనల్ కమిటీకి రానున్న మూడేళ్ళ కాలవ్యవధికి నిర్వహించిన సార్వత్రిక ఎన్నికలలో ఏనుగు(గజరాజు), ధర్మచక్రం ప్యానల్‌ల మధ్య పోటీ హోరా హోరీగా సాగింది. ఈ ఎన్నికలలో ఓటర్లు ఏనుగు (గజరాజు) ప్యానల్‌కు పట్టం కట్టారు. జోనల్ అధ్యక్ష పదవికి ఏనుగు ప్యానల్ నుండి పోటీ చేసిన ఏ వినోద్ తన ప్రత్యర్థిపై 11ఓట్ల మెజార్టీతో విజయం సాధించగా, జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ధర్మనాయక్ 12ఓట్ల మెజార్టీతోను, జోనల్ కార్యదర్శిగా జి దాశరథి క్రిష్ణ 14ఓట్ల మెజార్టీతో, జోనల్ అదనపు కార్యదర్శిగా కెపి హరిప్రసాద్ రెండు ఓట్ల మెజార్టీతో కీలకమైన జోనల్ కోశాధికారిగా రాయలసీమ గుంతకల్లు డివిజన్ నుంచి పోటీ చేసిన యస్ సాయిబాబా తన సమీప ప్రత్యర్థిపై అత్యధికంగా 20ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించినట్లు ఎన్నికల అధికార యంత్రాంగం ప్రకటించింది.

## అమరావతి నిర్మాణంలో ప్రజాభాగస్వామ్యం

**- విరాళాల స్వీకరణకు సిఆర్డీఏ ఆహ్వానం**

**విజయవాడ,ఆగస్టు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి నిర్మాణంలో ప్రజలను భాగస్వాములను చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా విరాళాలు స్వీకరించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలవాలన్న ఆకాంక్ష ఉన్న వారి కోసం కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సీఆర్డీఏ వెబ్‌సైట్ సిఆర్‌డిఏ.ఎపి.జిఒవి.ఇన్‌లో ఇందుకు ప్రత్యేకంగా 'డొనేట్ ఫర్ అమరావతి' నే ఆప్షన్ ఇచ్చారు. దీనిపై క్లిక్ చేస్తే...క్యూ ఆర్ కోడ్ వస్తుంది.ఈ కోడ్‌ను స్కాన్ చేస్తే...పేమెంట్ గేట్‌వే వస్తుంది. అందులో విరాళం అందచేయాల్సిన మొత్తాన్ని నమోదు చేసి...మన యూపీఐ పాస్‌వర్డ్ ఎంటర్ చేయాలి.ఆ మొత్తం సీఆర్డీఏ ఖాతాకు జమవుతుంది.2015 అక్టోబరులో కొత్త రాజధాని నిర్మాణం కోసం అప్పటి సిఎం చంద్రబాబు...'మై బ్రిక్...మై అమరావతి'ని ప్రారంభించారు. ఒక్కో ఈ-ఇటుకను రూ.10 వెచ్చించి ప్రజలు కొనుగోలు చేశారు. దీనికి ప్రపంచ వ్యాప్తంగా ...పలు దేశాల నుంచి అనూహ్య స్పందన కనిపించింది.

## సెప్టెంబర్12నుండి తిరుపతిలో స్వర్ణోత్సవ నృత్యకళోత్సవాలు



**తిరుపతి.ఆగస్ట్ 5ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో తిరుపతిలో సెప్టెంబర్ 12నుండి 14వ తేదీవరకు మూడురోజులపాటు శ్రీకృష్ణదేవ రాయ స్వర్ణోత్సవ నృత్యకళోత్సవాలు నిర్వహిస్తున్నట్లు రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. శాస్త్రీయ నృత్య జానపద పోటీలు ఉంటాయన్నారు. బృందం నృత్యాలలో తమ ప్రతిభ చూపిన కళాకారులకు మొదటిబహుమతిగా 10వేల రూపాయలు, రెండోబహుమతిగా 6వేలు రూపాయలు, తృతీయ బహుమతిగా 3వేల రూపాయలు, సోలో నృత్యోత్సవాల్లో విజేతలకు మొదటి బహుమతి 4వేలు, రెండోబహుమతి 3వేలు. మూడోబహుమతి 2వేల రూపాయలు ,జ్ఞాపికలు అందజేస్తామన్నారు. ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులకు మెమొంటోలు, ప్రశంసాపత్రాలు అందిస్తామన్నారు. తిరుపతి,చిత్తూరు, కడపజిల్లాల కళారారులు 12వతేదీ పోటీల్లో పాల్గొనాలని తెలిపారు. మరిన్ని వివరాలకు రంగస్థలి కార్యదర్శి కెవిన్ రాజ,9347046608నంబర్‌కు సంప్రదించాలని, ఆగస్ట్ 20వతేదీ లోపు దరఖాస్తులు పంపాలని కోరారు.

## అమరావతిలో ముమ్మరంగా భూగర్భ విద్యుత్‌లైన్ల పనులు

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** పునర్నిర్మాణ పనులు శరవేగంగా జరుగు తున్నాయి. ఇక్కడ ఇప్పటికే జనావాసాలకు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు ప్రభుత్వం భూములు కేటాయించింది..ఈ భూముల్లో చాలా చోట్ల 220 కెవీ.132 కెవీ హైటెన్షన్ విద్యుత్ లైన్ల స్తంభాలు ఉన్నాయి. వీటి వల్ల నిర్మాణాలకు ఇబ్బందులు రాకుండా భూగర్భ విద్యుత్ లైన్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ప్రస్తుతం తాళ్ళాయపాలెం లోని 400 కెవీ సబ్‌స్టేషన్‌తో పాటులింగాయపాలెం,నేలపాడులో నిర్మించబోయే 220 కెవీ ఉపకేంద్రాల నుంచి లైన్లను భూగర్భంలో వేసే పనులు,ఇప్పటికే ఉనన టవర్లనుమార్చే పనులు జరుగుతు న్నాయి. భూగర్భంలో డక్ట్‌లు ఏర్పాటుచేస్తున్నారు.

# పరిశ్రమలో ఇంటర్న్‌షిప్‌లు.. భద్రతకు ఒప్పందాలు

**- కోర్సులు,సిలబస్ రూపకల్పనకు నోడల్ సెంటర్లుగా వర్సిటీలు**

**విజయవాడ,ఆగస్టు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** పరిశ్రమల్లో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు కల్పించడానికి,వాటి భద్రతకు సంబంధించి విశ్వవిద్యాలయాల నుంచి సాంకేతిక సహకారం తీసుకునేందుకు ఫ్యాక్టరీస్ విభాగం సోమవారం శ్రీ వెంకటేశ్వర,జెఎన్‌టీయూ-అనంతపురం విశ్వవిద్యాలయాలు,ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్‌తో ఒప్పందాలు కుదుర్చుకుంది. విజయవాడ లోని కార్మిక శాఖ కమీషనర్ కార్యాలయంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో వీరు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ప్రతిపాదనను ఆ శాఖ కార్యదర్శి శేషగిరిబాబు తీసుకొచ్చారు. ఈ ఒప్పందంలో భాగంగా విద్యార్థులకు పరిశ్రమల్లో ఇంటర్న్‌షిప్ అవకాశం కల్పిస్తారు. పరిశ్రమల్లో భద్రతకు సంబంధించి విశ్వవిద్యాలయాలు సాంకేతిక మద్దతునిస్తాయి. రాష్ట్రం లోని 200 ప్రమాదకర పరిశ్రమల్లో ప్రస్తుత పరిస్థితులు,ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై థర్డ్‌పార్టీ ఇచ్చే నివేదికను వర్సిటీలు పరిశీలిస్తాయి. ఫ్యాక్టరీల్లో భద్రత అధికారులను నియమించుకోవాలనే నిబంధన ఉంది. ఇందుకోసం వర్సిటీలు పీజీ డిప్లొమా కోర్సులు తీసుకురావడం లేదంటే కోర్సుల్లోనే అదనంగా సబ్జెక్టును చేర్చడం లేదా కిన్ని చాప్టర్లు ప్రవేశపెట్టడం లాంటివి చేస్తాయి.ఐటీఐ,డిప్లొమా,

బీటెక్‌ల్లో సిలబస్‌ను ప్రవేశపెట్టేందుకు వర్సిటీలు నోడల్ సెంటర్లుగా పనిచేస్తాయి. భద్రతపై ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులు.

# తిరుమల సమాచారం

## పవిత్ర ప్రతిష్టతో ఉత్సవాలు ఆరంభం



**తిరుమల,ఆగస్ట్ 5 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవారి ఆలయంలో మూడురోజులు నిర్వహించే పవిత్రోత్సవాలు మంగళవారం ఉదయం శాస్త్రోక్తంగా ఆరంభమయ్యాయి. వైష్ణవ సాంప్రదాయం ప్రకారం జాతశౌచం, మృతశౌచం వంటి సమయాల్లో తెలిసీతెలియకో భక్తులు, ఆలయ సిబ్బందిచేత కలిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎటువంటి భంగం వాటిల్లకుండా జరిపించే ఈ పవిత్రోత్సవాలు మంగళవారం నుండి మొదలయ్యాయి. వైఖానస ఆగమోక్తంగా జరిపించే ఈ ఉత్సవాల్లో తొలిరోజు ఉదయం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారిని సంపంగిప్రాకారంలోని పవిత్రమండపంలోనికి వేంచేపుచేశారు. అక్కడ హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. వేడుకగా ఉత్సవమూర్తులకు పాలు,పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలం సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. వేదపండితులు వేదసూక్తాలను పఠించారు. సాయంత్రం ఉత్సవమూర్తులు స్వామిఅమ్మవార్లు ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు రద్దుయ్యాయి. పవిత్రోత్సవాల్లో తొలిరోజు మధ్యాహ్నం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి పవిత్ర ప్రతిష్ట చేపట్టారు. ఈ సందర్భంగా అష్టదళపాదపద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలు రద్దయ్యాయి. ఈ కార్యక్రమంలో పెద్దజీయ్యంగారు, చిన్నజీయ్యంగారు. టిటిడి అదనపు ఇఒచిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధానఅర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు.

## అందరిపై శ్రీవారి ఆశీస్సులుండాలి : ప్రముఖులు



**తిరుమల,ఆగస్ట్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై కలగాలని ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం సీనియర్ ఐపిఎస్ కుమార్‌విశ్వజిత్ కుటుంబంతో కలిసి, సినీనటుడు జయరాం కుటుంబం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. దేవదేవుని దర్శనంతో అన్నీ శుభాలు కలుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. వీరికి టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రావణపౌర్ణమి రోజున మొగలిచర్ల దత్తాత్రేయ ఆలయంలో చండీహోమం



**తిరుపతి,ఆగస్ట్ 5 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణపౌర్ణమి పర్వదినం సందర్భంగా 9వ తేదీ శనివారం నెల్లూరుజిల్లా లింగ సముద్రం మండలం మొగలిచర్లలోని దత్తాత్రేయస్వామి మందిరంలో చండీహోమం నిర్వహిస్తున్నారు. ఈ హోమంలో భక్తులు ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా పాల్గొనవచ్చని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ తెలిపారు. ఆలయంలో నేరుగా హోమంలో పాల్గొనదలచిన భక్తులు 8వతేదీ నేరుగా ఉదయం 10గంటలకు ఆలయంవద్దకు చేరుకుని పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. మొగలిచర్లగ్రామంలో శీతలాదేవి విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమంతో శుక్ర,శనివారాల్లో మొగలిచర్లకు రాకపోకలు నిలుపుదలచేశారన్నారు. మరిన్ని వివరాలకు 9908973699,9182882632 నంబర్లకు సంప్రదించాలని నాగేంద్రప్రసాద్ కోరారు.

## భాకరాపేటలో కుటుంబ కథాచిత్రం షూటింగ్

**యర్రావారిపాలెం,ఆగస్ట్ 5ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని భాకరాపేటలో సరికొత్త కుటుంబ కథాచిత్రం షూటింగ్ మొదలైంది. జైచిరంజీవ ఆర్ట్‌క్రియేషన్స్‌పై ప్రొడక్షన్ నంబర్ 3 చిత్రం కోదండరామ ఆలయ ప్రాంగణం పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరిగింది. ముహూర్త సన్నివేశానికి ముఖ్యఅతిథులుగా తిరుపతి ఎస్వీపశువైద్యవిశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ కరుణానిధి క్లాప్‌కొట్టారు. విశ్రాంత బ్యాంకు మేనేజర్ డాక్టర్ జిఎస్ ప్రసాద్ కెమెరా ఆన్‌చేశారు. రవికాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. వాసుదేవరావు నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఎస్వీరంగారావు అవార్డు గ్రహీత రేవు సీతారం, సూర్యకాంతం అవార్డుగ్రహీత సుందరమ్మ, ఈశ్వర్‌సేత, తమ్మిశెట్టి మురళీరాయల్ ప్రదాన పాత్రల్లో నటించనున్నారు. గ్రామీణప్రాంతాల్లో షూటింగ్ జరుపుకోవడం వల్ల ఈ ప్రాంతాలు గురించి ప్రజలకు తెలుస్తుందన్నారు. పర్యాటకంగా అభివృద్ధికి అవకాశం కలుగుతుందని డాక్టర్ కరుణానిధి తెలిపారు.

## మాటేసి.. వెంటాడి.. వేటాడి పిల్లిని పట్టుకోలేని చిరుత

**తిరుమల,ఆగస్ట్ 5 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో స్థానికులు నివాసముంటున్న బాలాజీనగర్ ప్రాంతంలోని గంగమ్మగుడిలో సోమవారం అర్ధరాత్రి సంచరించిన పిల్లిని సమీపంలోనే మాటేసి...చెట్టుపక్కన నక్కి దాగిఉన్న చిరుతపులి పట్టుకుని వేటాడేందుకు శతవిధాలా ప్రయత్నించింది. చివరకు సాక్షాత్తు ఆ గంగమ్మతల్లి పిల్లి ప్రాణాలు కాపాడిందనే స్థానికులు మంగళవారం ఉదయం చర్చించుకున్నారు. బాలాజీనగర్ ప్రాంతం వైపు, తిరుమలలో ఇటీవల చిరుతపులుల సంచారం ఉంది. సోమవారం అర్ధరాత్రి ఓ చిరుతపులి అడవిలోంచి ఆహారంకోసం అటుగా గంగమ్మగుడి వద్దకు వచ్చింది. అదే సమయంలో ఓ పిల్లి గుడిలో ఉంది. పిల్లిని చూసిన చిరుత మాటేసి వేటాడే ప్రయత్నం చేసింది. చిరుతపులి దాడితో పిల్లి కూడా కొన్ని సెకన్లు పోరాడి తప్పించుకుంది. అక్కడ నుండి పరుగులుతీసింది. దీనికి సంబంధించిన గుడి పక్కన ఉన్న సిసికెమెరాల్లో ఈ సంఘటన దృశ్యాలు రికార్డయ్యాయి. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి,గంగమ్మతల్లి పిల్లి ప్రాణాలు కాపాడారనేది స్థానికుల విశ్వాసం. చిరుత అక్కడ నుండి అడవిలోకి వెళ్ళింది. చిరుతపుల్లి గంగమ్మగుడి వరకు రావడంతో స్థానికులు, భక్తులు భయపడుతున్నారు. అటవీశాఖ అధికారులు చిరుతను పట్టివేయడానికి బోన్లు ఏర్పాటుచేయాలని స్థానికులు కోరుతున్నారు.


**దక్షిణ మధ్య రైల్వే**

Follow us on @SCRailwayIndia మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**No. GNT/C.E వేలం కేటలాగ్ /2025-26**
**తేది: 04.08.2025**

PUB/0943

'ఇ' వేలం లీజింగ్ ద్వారా కమర్షియల్ సంబంధిత ఆర్జనా కాంట్రాక్ట్‌లు ఇవ్వటానికి గుంటూరు డివిజన్ యొక్క నెలవారీ కేటలాగ్

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్ వారు ireps వెబ్ పోర్టల్ యొక్క మోడ్యూల్ ఇ వేలం లీజింగ్ ద్వారా ఇ బిడ్స్ కోరుతున్నారు. క్యాటలాగ్‌ల యొక్క వివరాలు ఈ క్రింద ప్రచురింపబడిన విధంగా.
పే మరియు యూజ్ టాయిలెట్‌ల కాంట్రాక్ట్ మరియు క్లోక్ రూమ్ కాంట్రాక్ట్ యొక్క ఆపరేషన్ మరియు నిర్వహణ.

| క్ర. సం. | కాంట్రాక్ట్ యొక్క రకం | స్టేషన్ | కాంట్రాక్ట్ కాలపరిమితి | EMD విలువ | వేలం ప్రారంభ తేదీ, సమయం |
|---|---|---|---|---|---|
| 1. | పే అండ్ యూజ్ టాయిలెట్స్ | మిర్యాలగూడ | 3 సంగలు | బిడ్ విలువ యొక్క 10% | 20.08.2025 యొక్క 11.00గం. |
| 2. | పే అండ్ యూజ్ టాయిలెట్స్ | గిద్దలూరు | 3 సంగలు | బిడ్ విలువ యొక్క 10% | 20.08.2025 యొక్క 11.00గం. |
| 3. | పే అండ్ యూజ్ టాయిలెట్స్ | మార్కాపూర్ | 3 సంగలు | బిడ్ విలువ యొక్క 10% | 20.08.2025 యొక్క 11.00గం. |
| 4. | పే అండ్ యూజ్ టాయిలెట్స్ | వినుకొండ | 3 సంగలు | బిడ్ విలువ యొక్క 10% | 20.08.2025 యొక్క 11.00గం. |
| 5. | క్లోక్ రూమ్ | గుంటూరు | 5 సంగలు | బిడ్ విలువ యొక్క 10% | 20.08.2025 యొక్క 11.00గం. |

ఇ-టెండర్‌లలో పాల్గొనటానికి, 'ఇ' వేలం లీజింగ్ IREPS లో వారంతటవారే రిజిస్టర్ మరియు డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ పొందటం టెండర్‌దారుని యొక్క బాధ్యత అయివున్నది.
రిజిస్ట్రేషన్ కొరకు ముందుగా అవసరమైనవి మరియు IREPS పోర్టల్ ద్వారా 'ఇ' వేలం లీజింగ్‌లో పాల్గొనటానికి www.ireps.gov.in పోర్టల్ యొక్క మార్గదర్శకాలు మరియు మేన్యువల్ క్రింద అందుబాటులో ఉన్నాయి. పిలుపు వచ్చినపుడు క్రింది సంతకందారుని కార్యాలయానికి టెండరుదారుడు అవసరమైన డాక్యుమెంట్‌లను దాఖలు చేయవలెను. టెండర్‌తో సంబంధించిన అవసరమైన డాక్యుమెంట్‌ల అప్‌లోడింగ్ లేదా చెల్లింపు సమయంలో IREPS పోర్టల్‌లో సంభవించే ఆటంకాలకు రైల్వే అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు. టెండర్‌లో నిర్దేశిత నిబంధనలన్నీ సఫలంచేయని టెండర్లు వచ్చినా అవి మొత్తానికి తిరస్కరింపబడతాయి. www.ireps.gov.in పోర్టల్ యొక్క ఇ-వేలం లీజింగ్ మోడ్యూల్‌లో పై టెండర్ యొక్క పూర్తి వివరాలు అందుబాటులో ఉన్నాయి.

A1166 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, గుంటూరు.

వార్త

చెవిటివాడు ఎవరు? మాట వినలేనివాడు కాదు, మంచి మాట విననివాడు.

-మార్టిన్ లూథర్ కింగ్

# 'జన' ఔషధి చౌక బేరం!

దేశంలో రోగాల విస్తృతి ఎంత మేరకు ఉందో అంతే స్థాయిలో నకిలీ ఔషధాల విక్రయమూ వ్యాప్తి చెందుతోంది. ఔషధ నియంత్రణ మీద ప్రభుత్వాల పట్టు గురించి చెప్పాల్సి వస్తే సరిపోదనే చెప్పాలి. నిషేధిత మందులే కాదు, నకిలీమందులు కాలం చెల్లిన ఔషధాలు కూడా ఇప్పటికే మందుల షాపుల్లో దొరకుతాయి. మందుల షాపు అనగానే అదేదో ఒక వ్యాపార విక్రయశాల కనుక తెలిసో తెలియకో విక్రయాలు జరుగుతున్నాయని సరిపెట్టుకోలేం. అక్కడ ఔషధ వినియోగం, దుష్ప్రభావాల గురించి బాగా తెలిసి వివరించ గలిగిన 'ఫార్మాసిస్ట్' ఉండడం తప్పనిసరి కావున. పైగా ప్రభుత్వాల ద్వంద్వ ప్రమాణాల కారణంగా మార్కెట్‌లో ఒక ఔషధాల కాంబినేషన్ ఫార్ములాలో ప్రఖ్యాతఫార్మసీ కంపెనీలు సాధారణ మందుల జనరిక్ మందులు బజార్లో విరివిగా దొరుకుతున్నాయి. ఈ రెండింటికీ మించి మరి కొన్ని ఫార్మా సంస్థలు సాధారణ ధరలు, జనరిక్ ఔషధ ధరలకు మధ్య ధరలకు మరికొన్ని కాంబినేషన్‌లను సరఫరా చేస్తున్నాయి. ఇలా ధరల తేడాల మధ్య ఒకే రకపు ఔషధాల కొనుగోలుకు వినియోగదారుడు వెంపర్లాడుతున్నాడు.గతానికి ఇప్పటికీ తేడా ఏమిటంటే గతంలో నేరుగా మందుల షాపుల్లో కొనుగోలు చేసే రోగులు ఇప్పుడు తాజాగా పెయిన్ కిల్లర్‌లు, బి.పి,మధుమేహం షుగర్‌ల వంటి వ్యాధులకు సంబంధించి కాంబినేషన్ డ్రగ్స్‌ను 'జనరిక్' పేర్లతో అతి తక్కువ ధరకు లభించే షాపుల్లో కొనుగోలు చేస్తున్నారు. దానివల్ల అవసరమైన ఔషధాలను తక్కువ ధరకు తెచ్చుకోగలుగుతున్నారు. డాక్టర్లు నేరుగా 'జనరిక్' పేర్లతో రాయడంలోనూ చొరవ చూపడం లేదు. జనరిక్ పేర్లతోనే ప్రిస్క్రిప్షన్‌లు రాసి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తగు ఉత్తర్వుల్చినా డాక్టర్లెవరూ వాటిని పాటించి తమ ప్రిస్క్రిప్షన్ తయారీలో వాడటానికి అలవాటు పడలేదు. ఇష్టపడడం లేదనే అనుకో వాలి. లేదు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు చౌకధరలకే అత్యవసర ఔషధాలను అందిస్తున్నామని పదేపదే చెప్పదలచుకున్నా అందులో వాస్తవాలు అతి తక్కువగా ఉంటున్నాయి. మందులు రాసిన డాక్టర్ వివేకాన్ని బట్టి రోగులపైభారం పడుతుంది. నేరుగా ఏ డాక్టరూ 'జనరిక్' మందును ప్రిస్క్రిప్షన్ చేసిన దాఖలాలు కనబడవు. దానాదీనా ధరల భారం తగ్గించడంలో ప్రభుత్వ నిర్ణయాలు ఏ మాత్రం వినియోగదారునికి ఉపయోగపడేలా లేవు. ప్రభుత్వాలు తాము కాలం చెల్లిన మందుల్ని తొలగించినట్లు చెబుతూనే వాటి వాడకాలపై నిషేధం విధిస్తోంది. అలాగే కొన్ని కాంబినేషన్లను వాడొద్దని చెబుతోంది. కానీ అంతే ధైర్యంగా 'జనరిక్' మందుల విక్రయాలు అత్యంత అవకాశాలున్నాయని చెప్పడంలో ధైర్యం చేయలేకపోతోంది తాజాగా 35 అత్యవసర ఔషధాల ధరలు తగ్గించినట్లు ప్రకటించింది. అవన్నీ ప్రాణాంతక రోగాలకు వాడే మందులే.నిత్యావసర ఔషధాలే. మధు మేహం, గుండె సంబంధిత వ్యాధులు, యాంటీ బయో టిక్ సహా వివిధ రకాల కీలక ఔషధాలే ఉన్నాయి. కొత్త గా నిర్ణయించిన ఔషధాలు వాటి ధరలు తగ్గిన వైనాన్ని డీలర్లు తమ దుకాణాల్లో వినియోగదారులకు కనిపించేలా బోర్డులుపెట్టాలని జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థకోరింది. ప్రధానంగా పారాసిటమాల్, ఎసిలోఫెనాక్, ట్రిప్సిన్, కైమోట్రిప్సిన్ మెట్‌పార్మిన్, అటోర్వాస్టాటిన్ కాంబినేషన్ టాబ్లెట్‌లు మధుమేహ నియంత్రణ మాత్రల ధరలు కూడా తగ్గాయి. ఔషధాల ధరల నియంత్రణలో సత్ఫలితాలు లేవని గతంలో తెచ్చుకున్న స్టాక్‌ధర తగ్గించి అమ్మితే నష్టంవస్తుందని ఒకసారి, తీరా కొత్తగా సరకు రానందున పాతమాత్రలు పాతధరలు తప్పవంటూ కొన్నాళ్లు... ఆపైన వినియోగదారు తమ ఔషధ వినియోగాన్నే తప్ప ఇతరాలు పట్టించుకోరు.అదే వినియోగదారు కొంప ముంచుతోంది. మధ్యలో నకిలీ ఔషధాలు కూడా మార్కెట్‌లోకి వచ్చేస్తున్నాయి. అసలైన ఔషధాల పేరిట మరికొన్ని ఔషధాలు మార్కెట్‌లో దొరకుతున్నాయి. వాటి గురించే ఇప్పుడు ఎల్లెడలా ఆందోళన వ్యక్తమవుతోంది.ఈ ఔషధాల్లో హానికారక పదార్థాలుకానీ, ముడి పదార్థాలో ఒకవేళ కలిసి ఉంటే అవి ప్రాణాంతకం కావొచ్చు. శరీరంలో విషప్రభావాలు కల్పించవచ్చు. నకిలీ మందుల విక్రయంనేరమని తెలిసినా వాటినివ్యాప్తి చేయడం కొందరుపనిగా పెట్టుకుంటారు.అందుకు చాలామంది రోగగ్రస్తులు నమ్మకమైన మందుల షాపులలోనే మందులు కొనుక్కొంటారు. ఎలాంటి మందులు వాడినా డాక్టరు సునిశిత పరిశీలన,రోగవిశ్లేషణ ద్వారానే ఆరోగ్య వంతులు కాగలరు. అందుకే డాక్టరు సలహా సంప్రదింపులు అవసరం అని గుర్తించాలి. ఉత్తరప్రదేశ్‌లో గత యేడాది రూ. 30.77 కోట్ల మేరకు విలువైన డ్రగ్స్‌ను పట్టుకున్నారు. అదే కాలంలో 1166 డ్రగ్ లైసెన్సులు రద్దు చేసి, 68 మందిని అరెస్టు చేశారు. పంజాబ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్‌లలో 1.4 కోట్ల రూపాయల విలువైన 1.4 కోట్ల టాబ్లెట్స్,2లక్షల క్యాప్సిల్స్ పట్టుకున్నారు. వీటిలో నకిలీ కొలెస్ట్రాల్ మందులు ఎక్కువగా ఉన్నాయి. సింథటిక్ డ్రగ్స్, మైఫిడ్రోన్,కొకైన్ రోజువాస్ వంటి నకిలీ ఉత్పత్తులను పట్టుకొన్నారు. ఇటీవలనే హైదరాబాద్‌లోని కోఠి ప్రాంతంలో ఇద్దరు హోల్‌సేల్ ఔషధ విక్రేతల నుంచి కొలెస్ట్రాల్ నియంత్రణ మందులను పట్టుకుని డ్రగ్స్ సీజ్ చేశారు.ఈరకం మందులు సీజ్ చేయడం ఇదే తొలిసారని ఔషధ నియంత్రణ అధికారులు చెబుతున్నారు. సాధారణంగా వాడే మందులకు ప్రత్యామ్నాయంగా చౌకధరకు లభించే జనరిక్ మందులు ఉన్నా ఇతరత్రా ప్రత్యేక ప్రత్యామ్నాయ మందుల కోసం ధరభారం తగ్గుతుందనే ఉద్దేశంతో వాటిని కొనుగోలు చేస్తున్నారు. ఇలాంటి సందర్భాలలో నేరుగా తక్కువ ధరకే దొరికే జనరిక్ ఉత్పత్తుల ప్రోత్సాహమూ అవసరమే!

గొప్ప లక్ష్యాన్ని సాధించాలని ప్రయత్నించి విఫలం కావడం నేరం కాదు. గొప్ప లక్ష్యం లేకపోవడం నేరం.



లోవెల్

కీర్తి అత్తరులాంటిది. పైపైన చల్లుకోవాలే గాని తాగుతూ కూర్చోకూడదు.



హరివంశరాయ్ బచన్


# జల సమస్యను రెండు రాష్ట్రాలు పరిష్కరించుకోలేవా?

**కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడంవల్ల మహారాష్ట్ర, ఒడిశా,మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు తమ వాటా పెంచాలని కోరే అవకాశం ఉంది. కాబట్టి, పరస్పర చర్చల ద్వారానే సమస్య పరిష్కరించుకోవాలని నిపుణుల అభిప్రాయం. ఇటీవలిజూలై 16న న్యూఢిల్లీలో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి, చంద్రబాబు, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో కీలక సమావేశం జరిగింది. కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం, టెలిమెట్రీ పరికరాల ఏర్పాటుకు ఆమోదం, వివాదాల పరిష్కారానికి సమగ్ర ఆలోచనలపై చర్చ లాంటి నిర్ణయాలు వెలువడ్డాయి. తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల పంపకంపై రాజకీయ లాభనష్టాలకంటే ప్రజల శ్రేయస్సు ముఖ్యం. నదీజలాలు భవిష్యత్ తరాలకు ప్రాణాధారం. అందుకే పారదర్శకత, శాస్త్రీయత, సమాఖ్య స్ఫూర్తితో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. కొత్త కమిటీపై ప్రజలు ఆశగా చూస్తు న్నారు. ఇది శాశ్వత పరిష్కారానికి తొలి అడుగు కావాలని కోరుకుందాం.**



మన్నారం నాగరాజు

పంతొమ్మిది వందల యాభై ఆరులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటయ్యాక వ్యవసాయ అభివృద్ధిలో సాగునీటికి ప్రాధాన్యం పెరిగింది. రాష్ట్ర భౌగోళిక నిర్మాణం, సముద్ర తీర ప్రాంతం, నదుల సమృద్ధి, జనాభాలో 72.7 గ్రామీణులు వ్యవసాయంపై ఆధారపడటంతో సాగునీటి అవసరం స్పష్టమైంది. రాష్ట్రంలో సుమారు 40 శాతం పంట భూమి సాగునీటి ఆధారితంగా ఉండగా, అందులో 95శాతం వరి పంటకే ఉపయోగపడుతోంది. స్వాతంత్ర్యం తరువాత ఇంజినీర్లు, ఆర్థికవేత్తలు, వాతావరణ నిపుణులు కలిసి సాగునీటి ప్రాజెక్టులపై సమగ్ర ప్రణాళికలు రూపొందించారు. బ్రిటిష్ కాలంలో నిజాం సాగర్, ప్రకాశం బ్యారేజ్, సర్ ఆర్థర్ కాటన్, గోదావరి డెల్టా వంటి కొన్ని ప్రాజెక్టులే ఉండగా, 1956 తర్వాత నాగార్జునసాగర్, శ్రీరాం సాగర్, సోమశిల వంటి మేజర్ ప్రాజెక్టులు నిర్మించబడ్డాయి. గోదావరి, కృష్ణా, తుంగభద్ర, పెన్న నదులపై అనేక ప్రాజెక్టులు నిర్మించబడ్డాయి. 2000-01 నాటికి 45.27లక్షల హెక్టార్లకు సాగునీరు అందించబడింది. ఉపరితల జలాలు, భూగర్భ జలాలపై ఆధారపడే ఈ వ్యవస్థలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల పాత్ర ఉంది. అయితే సాగునీటి వనరుల వినియోగంలో సమర్థత, సమాన పంపిణీ, పర్యావరణ పరిరక్షణపై చర్చ అవసరం. రాష్ట్రాల మధ్య గోదావరి జలాలపై ఉన్న వివాదాలపై 1980లో ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు ఆధారంగా శ్రీరాం సాగర్ ప్రాజెక్టు ద్వారా 6.5 లక్షల హెక్టార్లకు సాగునీరు అందించబడింది. మిగతా ప్రాజెక్టుల వ్యయాల్లో గణనీయమైన పెరుగుదల కనిపించింది. ఉదాహరణకు, శ్రీరాంసాగర్ వ్యయం రూ. 4,010 లక్షల నుండి రూ.31,800 లక్షలకు పెరిగింది. 2008 నాటికి 20ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. పోలవరం, తెలుగు గంగ, నెట్టెంపాడు, కల్వకుర్తి, హంద్రీనీవా వంటి ప్రాజెక్టులు లక్షల హెక్టార్ల భూమికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో కొనసాగుతున్నాయి. తెలుగు గంగప్రాజెక్టు ద్వారా చెన్నై నగరానికి తాగునీరు, 2.3లక్షల హె.కి సాగునీరు అందించబడుతోంది. చిన్నతరహా వనరుల అభివృద్ధి కూడా గణనీయంగా జరిగింది. 2000-01 నాటికి 20.3 లక్షల చిన్న వనరులు అందుబాటులో ఉన్నాయి. అయితే భూగర్భజలాల అధిక వినియోగం, చెరువుల పూడిక సమస్య, నిర్వహణ లోపాలు సాగు సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయి. చివరిగా, సాగునీటి రంగంలో మౌలిక మార్పులకు దోహదపడే విధంగా సమగ్ర ప్రణాళికలు, పర్యావరణ పరిరక్షణ, సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తూ, మధ్యతరహా ప్రాజెక్టులకు, చిన్నవనరుల అభివృద్ధికి దృష్టి సారించాలి. నిక్షిప్త వనరులను సమర్థవంతంగా వినియోగించేందుకు




శాస్త్రీయ ధోరణిలో ముందుకెళ్లాలి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదం దశాబ్దకాలంగా కొనసాగుతోంది. 2014 రాష్ట్ర విభజన జరిగినప్పటికీ, కృష్ణా, గోదావరి నదుల్లో నీటి పంపకంలో స్పష్టత లేకపోవడం, ప్రాజెక్టులపై అనుమతుల కలిగించకపోవడం, కేంద్ర ప్రభుత్వ జోక్యం స్పష్టంగా లేకపోవడం వల్ల సమస్య మరింత సంక్లిష్టమవుతోంది. తెలంగాణ ఏర్పాటైనప్పుడు రాష్ట్రానికి కృష్ణానదిలో తగిన వాటా లభించకపోవడం అన్యాయం అని భావించింది. ఉమ్మడి రాష్ట్రంలో మహబూబ్‌నగర్, నల్గొండ వంటి జిల్లాలు త్రాగునీటి కష్టాలు ఎదుర్కొనడం, సాగు నీటి అవసరాలు తీరకపోవడం విశేషంగా ప్రస్తావించబడింది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌ద్వారా జరిగిన నీటి కేటాయింపులు తెలంగాణ రాష్ట్రం ఆమోదించలేదు. ఆ తీర్పుపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలై ఉంది. కేంద్రం మాత్రం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం వ్యవహరించాలని అభిప్రాయపడుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను విస్తరించడంతో, కృష్ణా బేసిన్ వెలుపల నీటిని తరలించే ప్రణాళికలు ప్రారంభమయ్యాయి. 2020లో రాయలసీమ ఎత్తిపోతల పథకంకి జీవో 203 ద్వారా రూ.24000 కోట్లు మంజూరు చేయడం తెలంగాణ తీవ్ర వ్యతిరేకతను కలిగించింది. ఇది కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ అభిప్రాయానికి విరుద్ధంగా ఉన్నా, కేంద్రం చర్యలు తీసుకోలేకపోయింది. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, సీతారామ, దేవాదుల వంటి గోదావరి ప్రాజెక్టులను కేంద్రం కొత్త ప్రాజెక్టులుగా గుర్తించి, డిపిఆర్‌లు సమర్పించమని కోరడం రాష్ట్రాన్ని నిరాశకు గురిచేస్తోంది.అవి 2014 కు ముందే ప్రారంభమైన ప్రాజెక్టులని తెలంగాణవాదిస్తోంది. మరోవైపు, కేంద్రం ఈ ప్రాజెక్టులకు సాంకేతిక సలహాకమిటీ ఆమోదం లేకుండా ముందుకెళ్లవద్దని సూచిస్తోంది. గోదావరి నదిపై ఇప్పటికే బచావత్ అవార్డు, జిడబ్ల్యుడిటి, కెడబ్ల్యుడిటి1 వంటి జలపంపక అవార్డులు ఉన్నాయి. కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడంవల్ల మహారాష్ట్ర, ఒడిశా,మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు తమ వాటా పెంచాలని కోరే అవకాశం ఉంది. కాబట్టి, పరస్పర చర్చల ద్వారానే సమస్య పరిష్కరించుకోవాలని నిపుణుల అభిప్రాయం. ఇటీవలిజూలై 16న న్యూఢిల్లీలో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి, చంద్రబాబు, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో కీలక సమావేశం జరిగింది. కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం, టెలిమెట్రీ పరికరాల ఏర్పాటుకు ఆమోదం, వివాదాల పరిష్కారానికి సమగ్ర ఆలోచనలపై చర్చ లాంటి నిర్ణయాలు వెలువడ్డాయి. తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల పంపకంపై రాజకీయ లాభనష్టాలకంటే ప్రజల శ్రేయస్సు ముఖ్యం. నదీజలాలు భవిష్యత్ తరాలకు ప్రాణాధారం. అందుకే పారదర్శకత, శాస్త్రీయత, సమాఖ్య స్ఫూర్తితో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. కొత్త కమిటీపై ప్రజలు ఆశగా చూస్తు న్నారు. ఇది శాశ్వత పరిష్కారానికి తొలి అడుగు కావాలని కోరుకుందాం. ●

# మానవతా విలువలు పెంచే విద్య కావాలి

సోరుపాక అనిల్ కుమార్

తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా ఇంటర్మీడియట్ విద్యార్థుల స్థాయిలో, చదువుల ఒత్తిడికి తట్టుకోలేక ఎంతోమంది యువత జీవితం మీద ఆశ కోల్పోతున్నారు. ప్రతి సంవత్సరం పది, ఇరవైకాదు,వందల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఈ దారుణ వాస్తవం మన సమాజం, విద్యా వ్యవస్థ, తల్లిదండ్రుల బాధ్యతా భావాన్ని ప్రశ్నించే స్థితికివచ్చింది. చదువు అనే పవిత్రమైన పదం ఇప్పుడు విద్యార్థులకు భయపడకంగా మారింది. జీవితాన్ని వెలిగించాల్సిన విద్య, ఎందుకు చీకట్లో ముంచుతోంది? ఒక విద్యార్థి ఉదయం నాలుగు గంటలకే లేచి, రాత్రి పది గంటల వరకు ఒక మెషీన్లా చదివే విధంగా షెడ్యూల్ చేస్తే అతని వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసం, భావోద్వేగాల స్థానమే ఎక్కడ ఉంది? అతని ఆనందం, కలలు, విశ్రాంతి అన్నీ పాఠ్యపుస్తకాల మధ్య రేకుల్లా తుడిచిపెట్టినట్లు పోతున్నాయి. చదువు అనేది నేర్చుకోవడం కోసం, జీవన నైపుణ్యాల కోసం ఉండాలి. కానీ అది ఇప్పుడు గడియారాన్ని లెక్కపెట్టి బాధగా మారింది. ప్రత్యేకించి ప్రైవేట్ కార్పొరేట్ ఇంటర్మీడియట్ కళాశాలలు వారి 100 రిజల్ట్ స్టేట్ టాపర్ మా కళాశాల నుంచే అనే ప్రకటనల కోసం విద్యార్థుల జీవితాన్ని సర్వస్వంగా వాడుకుంటున్నాయి. పబ్లిక్ ప్రాపర్టీ కంటే తక్కువ స్థాయిలో కూడా విద్యార్థులను గౌరవించకపోవడం, వారిని టార్గెట్ ర్యాంక్ల కోసం ఒత్తిడికి గురిచేయడం, మానవ సంబంధాలే లేకుండా ఒక పరీక్షల యంత్రంగా మలచడం ఇవన్నీ విద్య అనే మహత్తరమైన భావనను మట్టికరిపిస్తున్నాయి. నువ్వు ఈ టెస్టులో పాస్ కాకపోతే తల్లిదండ్రులకు ఫోన్ చేస్తాం, తక్కువ మార్కులు వస్తే వర్క్ సెక్షన్లో పెట్టేస్తాం, మరెక్కడైనా అడ్మిషన్ తీసుకోరు వంటి బెదిరింపులు ఇవే వారి భవిష్యత్తు నిర్మించాల్సిన గురువుల మాటలైతే, విద్యార్థులు దిక్కు తోచని స్థితిలోకి ఎందుకు వెళ్లరు? అంతేకాదు, తల్లిదండ్రులతో మాట్లాడే అవకాశాలు పరిమితమయ్యాయి. విద్యార్థుల అనుభవాలు, భావోద్వేగాలు, అభిరుచులు అన్నీ అణగిపోతున్నాయి. సమస్య చెప్పుకునే వేదిక లేదు. నాలో ఏదో తేడా



ఉంది, నేను ఎందుకు ఇతరుల్లా చదవలేకపోతున్నాను?అనే స్వీయ సందేహాలు విద్యార్థులను మానసికంగా నశింపజేస్తున్నాయి. ఇవన్నీ కలిసినప్పుడు ఒక విద్యార్థికి అసలు బతకాల్సిన ఉత్సాహం మిగలదు. అది జీవితానికి శాపంగా మారుతుంది. మనం ఒక యుగాన్ని నిర్మించాలనుకుంటున్నాం కానీ చదువు పేరుతో మనం ఆ యువతని నాశనం చేస్తున్నాం. ఇది వ్యక్తిగతంగా ఒక్కరి బాధ కాదు, సమాజం మొత్తానికి ఒత్తిడిగల హెచ్చరిక. ఒక విద్యార్థి ఆత్మహత్య వెనక ఒక్క పరీక్ష ఫెయిలు కాదు, కళాశాల ఒత్తిడి, తల్లిదండ్రుల అంచనాలు, గురువుల విమర్శలు, మానసిక ఒంటరితనం అన్నీ కలిసివుంటాయి. నీవు సరిగా చదవడం లేదనిపిస్తోంది. మా గౌరవాన్ని నాశనం చేస్తున్నావు, నీ వల్ల నేను మిగిలిన తల్లిదండ్రుల ముందు తలవంచుకోవాలి. ఇవన్నీ ప్రేమగా చెప్పిన మాటలు కావచ్చు, కానీ ఒక్క పిల్లోడి మనసులో అవి ఏ పిరికితనాన్ని పెంచుతున్నాయో మనం ఊహించలేము. చదువు అనేది ఎప్పటికీ ఒత్తిడిగా ఉండకూడదు. విద్యార్థులు బలంగా, ఆనందంగా, స్వేచ్ఛగా ఎదగాలంటే చదువును మానవతా విలువలతో కలిపి పోషించాల్సిన అవసరం ఉంది. ప్రతి కళాశాలలో మానసిక కౌన్సిలింగ్ ఉండాలి. విద్యార్థి పరీక్షల్లో విఫలమయ్యాడంటే ఇంకోసారి ప్రయత్నించు అనే శబ్దం వినిపించాలి. అలాగే తల్లిదండ్రులు కూడా పిల్లలను లక్ష్యాల కోసం ఉపయోగించే టూల్స్‌లా కాకుండా, మనుషులుగా చూడాలి. మార్కుల కన్నా ముందు మనిషిత్వం, విజ్ఞానం కన్నా ముందు విశ్వాసం అవసరం. ఒక్క పరీక్షలో ఫెయిలైతే జీవితమంతా ఫెయిలైపోయినట్టు భావించే దశకు విద్యార్థిని తీసుకెళ్లొద్దు. మనమందరం కలిసి ఈ విద్యా వ్యవస్థను పునరాలోచించాలి. విద్యార్థి మానవ హక్కులను కాపాడాలి. మనోబలాన్ని, వ్యక్తిత్వాన్ని పెంచేలా విద్యను రూపుదిద్దాలి. చదువు అనేది ఒక వేదం అది చైతన్యానికి, అభివృద్ధికి మార్గం చూపాలి. కానీ అదే వేదం ఒక మృత్యు సమచారంగా మారడం అత్యంత భయంకరమైనదిగా మారకూడదు. మనం విద్యార్థిని పుస్తకాల్లో కూర్చోపెట్టి పరీక్షల బలిగొంపులో నెట్టకూడదు. మనం ఒక జీవితాన్ని బ్రతికించాలి. ఒక్క పరీక్ష ఓటమి కాదు ఒక జీవితానికే తలవంచే సందర్భం కూడా కాదు. అందుకే, ఇప్పుడు ఓ మార్పు అవసరం. మరింత ఆలస్యం చేస్తే మరో విద్యార్థి కలలు చిత్తుగా మారతాయి. పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంది. ●

# అమెరికాను సంపన్న దేశంగా మారుస్తున్న భారతీయులు

మేకిరి దామోదర్

ఆధునిక టెక్నాలజీ ఫలితంగా ప్రపంచమే ఓ 'కుగ్రామంగా' మారింది. దీనితో ఎక్కడ ఏం జరిగినా క్షణాల్లో విశ్వవ్యాప్తంగా తెలుస్తోంది.మన భారతీయులు ప్రపంచంలోని అనేక దేశాల్లో స్థిరపడి రాజకీయ,సాంకేతిక, వ్యాపార రంగాల్లో ఆర్థికంగా కుబేరులుగా ఎదిగి ఆయా దేశాల్లో పాలకులై, ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తున్నారు.వారి ప్రగతి చూస్తూ మా వాళ్లని పొంగిపోతున్నారు. మనవారెక్కడున్నా జన్మభూమి రుణం తీర్చుకోవడం, మూలాలను విస్మరించకుండా మనవాళ్లను తరతరాలుగా పట్టిపీడిస్తున్న పేదరికం, ఉపాధి లేమి, నిరుద్యోగం తదితర సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి తోడ్పడాల్సిన బాధ్యతల గురించి తెలుసుకుందాం. అంతర్జాతీయ వ్యాపార దిగ్గజాలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తమ వినూత్న వ్యూహాలతో సంపదను పెంచుకున్నారు. ఫోర్బ్స్ ప్రపంచ బిలియనీర్ల సంఖ్య2025 లో 3028కి పెరగడం ఇందుకు నిదర్శనం. వీరి మొత్తం సంపద విలువ 16.1లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంది. 2025 జూలైకు సంబంధించి ఫోర్బ్స్ విడుదల చేసిన నివేదిక ప్రకారం..ఎలాన్ మస్క్ ప్రపంచ అగ్రగామి కుబేరుడుగా కొనసాగుతున్నారు. 2024 మేలో 400 బి. డాలర్ల మైలురాయిని అధిగమించిన తొలి కుబేరుడుగా నిలిచి మస్క్ అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. ప్రపంచ అగ్రగామి 10 మంది కుబేరుల సంపద విలువ జూన్ 1 నాటికి 100 బిలియన్ డాలర్లకు అధికమై 2లక్షల కోట్ల డాలర్లకు చేరింది. ఇది ఇలా ఉంటే ప్రపంచ కుబేరుల జాబితాలో దశాబ్దాలుగా అగ్రస్థానంలో కొనసాగిన మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ ఇప్పుడు టాప్ 10 జాబితాలో స్థానం కోల్పోయారు. ఆయన చేసిన భారీ దానధర్మాల కారణంగా ప్రపంచ సంపద గణనలో జరిగిన మార్పులతో ఈ పరిణామం చోటు చేసుకుంది. ప్రపంచ కుబేరుల జాబితాలో ఐదో స్థానంలో ఉన్న ఆయన ఏకంగా 12వ స్థానానికి పడిపోయారు. దాదాపు 116 బిలియన్ డాలర్ల సంపదతో ప్రపంచ కుబేరుల్లో 15వ స్థానంలో ముఖేష్ అంబానీ ఉన్నారు. వంద బిలియన్ డాలర్ల (సుమారు రూ. 8.85 లక్షల కోట్లు) క్లబ్‌లో ఉన్న ఏకైక ఆసియావాసి ఈయనే. అమెరికాలోని సంపన్న భారతీయులు 43 దేశాలకు చెందిన 125 మంది బిలినీయర్లలో మన వాళ్లే 12 మంది. అగ్రస్థానంలో జయ చౌధ్రీ, తొలిసారిగా సుందర్ పిచాయ్,సత్య నాదెళ్లకు చోటు దక్కింది. అమెరికాను ప్రవాస భారతీయులు మరింత సంపన్న దేశంగా మారుస్తున్నారు. ఫోర్బ్స్ జాబితా ఈ విషయాన్ని ధ్రువీకరిస్తోంది. మొత్తం 43 దేశాలకు చెందిన 125 మంది ప్రవాస బిలియనీర్లు అమెరికాలో ఉన్నట్టు ఫోర్బ్స్ గుర్తించింది. వీరిలో 12 మంది భారతీయులే ఉన్నారు. ఈ సంఖ్య పరంగా ఇజ్రాయిల్‌ను మన దేశం అధిగమించింది. ఈ జాబితాలోని 10దేశాల ప్రవాస బిలియనీర్లలో మూడవ వంతు మంది భారత్‌కు చెందిన వారున్నారు. ఇజ్రాయిల్, తైవాన్, కెనడా, చైనా మరో 5 దేశాలకు చెందినవారు ఉన్నారు. గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ సీఈవో సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్ సీఈవో సత్యా



నాదెళ్ల, నికేశ్ అరోరా తొలిసారిగా ఈ జాబితాలో చేరారు. అగ్రస్థానంలో 17.9 బి. డాలర్ల సంపదతో జయ్ చౌధ్రీ (65) అగ్రస్థానంలో ఉన్నారు. 1980 ప్రాంతంలో యూనివర్సిటీ ఆఫ్ సిన్సినాటిలో చేరడం కోసం తొలిసారిగా విమానం ఎక్కిన ఈయన 2008లో స్కాలర్ అనే సైబర్ సెక్యూరిటీ సంస్థను ఏర్పాటు చేశారు. 2018లో నాస్ డాక్‌లో లిస్ట్ అయిన ఈ కంపెనీలో ఆయనకు, ఆయన కుటుంబానికి 40 శాతం వాటా ఉంది. హిమాలయాల్లోని చిన్న గ్రామం ఈయన స్వస్థలం. 8వ తరగతి వరకు ఆ ఊరికి విద్యుత్, పదవ తరగతి వరకు సురక్షిత నీటిసరఫరాలేదు. అటువంటి ప్రాంతం నుంచి వచ్చి అమెరికాలో చదువుకుని, ఉద్యోగంలో చేరిన ఆయన.. తర్వాత తన భార్యతో కలిసి సెక్యూర్ ఐటి అనే అంకురాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత బిలియనీర్ గా మారగలిగారు. ఈ జులై నాటికి 1బిలియన్ డాలర్ల (రూ.8550 కోట్ల) కంటే అధిక సంపద ఉన్నవారితో ఈ జాబితాను ఫోర్బ్స్ ప్రకటించింది. ఇది ఇలా ఉంటే భారత దేశంలో గత ఏడాది 2024 పై యూబీఎస్ నివేదిక మేరకు 39 వేల మంది కొత్త మిలియనీర్లు అవతరించారు. అంత క్రితం ఏడాదితో పోలిస్తే వీరి సంఖ్య 4.4శాతం వృద్ధి చెందడంతో ప్రపంచవ్యాప్తంగా మిలియనీర్ల సంఖ్య వృద్ధి విషయంలో భారత్ నాలుగో స్థానంలో ఉందని, యుబీఎస్ గ్లోబల్ వెల్త్ రిపోర్ట్ వెల్లడించింది. తొలి మూడు స్థానాల్లో తుర్కియే, యూఏఈ, రష్యా ఉన్నాయి. మొత్తం 9,17,000మంది మిలియనీర్ల (కనీసం 10లక్షల డాలర్లు రూ. 8.5 కోట్ల సంపద ఉన్నవారు)లో బ్రెజిల్, రష్యా, దక్షిణాఫ్రికా కంటే మెరుగ్గా భారత్ ఉంది. అయితే చైనా 63లక్షల మంది మిలియనీర్లతో అగ్రస్థానంలో ఉంది.మొత్తం 56 దేశాల నుంచి సమీకరించిన సమాచారం ఆధారంగా రూపొందించిన ఈ నివేదిక ప్రకారం అమెరికా, మెయిన్ ల్యాండ్, చైనా చేతిలోనే సగానికి పైగా వ్యక్తిగత సంపద ఉంది. ప్రపంచ సంపదలో భారత్ వాటా 3.4శాతమే. ఆదాయ వృద్ధి తక్కువ, గత ఐదేళ్లుగా సగటు ఆదాయం వృద్ధి విషయంలో అట్టడుగు స్థానాల్లో ఉన్న ఆరు దేశాల్లో భారత్ కూడా ఒకటి. వచ్చే 25 ఏళ్లలో సంపద గరిష్ఠంగా బదలీ అయ్యే దేశాల్లో భారత్ కూడా ఒకటిగా మారుతుంది. ఈ దేశంలో ఉన్న యువ జనాభా కారణంగా ఒక తరం నుంచి మరో తరానికి సంపద బదలీ అవుతుంది. మన దేశ వ్యక్తిగత సంపదలో అగ్రగాములు అంబానీ వారసులే. దేశంలో వ్యక్తిగత సంపద విలువ రూ.1,000కోట్లకు మించిన వాణిజ్యవేత్తలతో 360 వెల్త్ వన్ సంస్థ రూపొందించిన జాబితాలో అగ్రస్థానంలో ముఖేష్ అంబానీ వారసులు నిలిచారు. తొలితరం పారిశ్రామికవేత్తలతో పాటు వారసత్వంగా వచ్చిన వ్యాపార సామ్రాజ్యాలను మరింతగా విస్తృతం చేసిన వారు ఈ జాబితాలో చోటు చేసుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా సంపన్నులుగా మన భారతీయులు(తెలుగు)వారు కొనసాగుతున్నారు. వీరి మూలాలైన తాత, ముత్తాతలు, వీరికి ఆ స్థాయిని కల్పించిన జన్మభూమి భారత దేశానికి తమ వంతు బాధ్యతతో సేవలు అందించాల్సిన అవసరం ఎంతో ఉంది. ఈదేశంలో పేదరికం, అసమానతలు ఉపాధి లేమి, నిరుద్యోగం లాంటి సామాజిక రుగ్మతలను రూపుమాపాల్సిన అవసరం ఉంది.వారి సేవలను స్వాగతించుకుంటూ భారత ప్రభుత్వం తోడ్పాటుతో పరిశ్రమలు పెట్టడానికి సౌకర్యం కల్పించి సద్వినియోగపరుచుకోవాల్సినబాధ్యత కూడా మెండుగా ఉంది. దాతృత్వంతో మన దేశంలోనిపేదరికాన్ని రూపుమాపి సోదర భారతీయుల కళ్ళల్లో ఆనందంతోపాటు దేశప్రతిష్ఠను పెంచడంలో ఉన్న సంతృప్తి వెలకట్టలేనిది.ప్రవాస భారతీయకుబేరులు జన్మభూమి రుణం తీర్చుకోవడంలో ఇదే శ్రేష్ఠమైన కార్యంగా భావించాలి. ●

# ప్రజావాక్కు



## అవయవదానంలో ముందంజ

తెలంగాణ రాష్ట్రం మరోసారి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడం అభినందనీయం.అవయవదానంలో దేశంలోనే తొలి స్థానంలో నిలిచింది. ఇది రాష్ట్రానికి గర్వకారణంగా మారింది. కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకారం, తెలంగాణ రాష్ట్రం 2024లో అత్యధిక అవయవదానాలు చేసింది. జాతీయ అవయవ మార్పిడి సంస్థ ఈ గణాంకాలను విడుదల చేసింది.జీవితం అనంతరం దానం చేసిన అవయవాల సంఖ్య గణనీయంగా పెరిగింది. తెలంగాణ ఈ విభాగంలో దేశంలోనే ముందంజలో ఉంది. ఇది సామాజిక చైతన్యానికి నిదర్శనం. రాష్ట్రప్రభుత్వం నడుపుతున్న 'జీవన్ దాన్' కార్యక్రమం కీలకం. ఈపథకం ద్వారా అవయవ దాతల సంఖ్య వేగంగా పెరిగింది. ఇది రాష్ట్ర విజయానికి వెన్నెముకగా నిలిచింది.అవయవదానంలో దేశానికే ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఒక ఉదాహరణగా నిలుస్తోంది.

- కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా

## పరిశుద్ధతకు ప్రాధాన్యం ఇవ్వాలి

దేశం స్వచ్ఛ భారత్‌వైపు ముందుకు సాగుతూ ఉంది కాబట్టిప్రజలు పరిశుద్ధతకు ప్రాధాన్యం ఇవ్వాలి. ముఖ్యంగా గ్రామస్థాయి నుండి నగరస్థాయి వరకు ప్రజలు పారిశుద్ధ్యానికి ప్రాధాన్యతను ఇవ్వాలి. పారిశుధ్య కార్మికులతో పాటు ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.అలాగే బహిరంగ ప్రదేశలైనబస్టాండ్, రైల్వే స్టేషన్, పార్కులు, సినిమా హాళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. అలాగే నగర పాలకసంస్థ వారు నగరాన్నిఅందంగా తీర్చిదిద్దాలి.

- డి. చాంద్ బాషా, కర్నూలు

## వాహనాల లైటింగ్ తగ్గించాలి

ఒకప్పుడుస్వదేశీఅంబాసిడర్,మారుతి వంటి కార్లు,బస్సులు, ద్విచక్ర వాహనాల వంటి మోటారు వాహనాలు పరిమిత వేగంతో పయనించటమే గాక వాటి హెడ్‌లైట్లపై సగం నల్లరంగు వేయడటమో నల్ల స్టిక్కర్లు అంటించటమో జరిగేది. ఫలితంగా కాంతి అన్ని వైపులా ప్రసరించకుండా ఎదుటి వాహనాలు స్పష్టంగా కనిపించేవి. కనుక ఇకనైనా వాహన తయారీ కంపెనీలు ఎదుటి వాహనాలకు ఇబ్బంది లేని విధంగా లైటింగ్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించాలి.

- టి. సాంబశివరావు, గుంటూరు

## పెరిగిన ఫీజులు

ఇటీవలి కాలంలో ఇంజినీరింగ్ కళాశాలలు తమ ఫీజులను భారీగా పెంచబోతున్నారన్న వార్తలు విద్యార్థుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇది ఇప్పటికే ఆర్థికంగా ఒత్తిడిలో ఉన్న మధ్య తరగతి, పేద కుటుంబాలకు మరింత భారంగా మారుతోంది. కోచింగ్, హాస్టల్, ప్రయాణ ఖర్చులతో విద్యార్థులు ఇప్పటికే తీవ్ర ఆర్థిక పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు అదనపు ఫీజుభారం వల్ల వారి విద్యను మధ్యలోనే నిలిపేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇంజినీరింగ్ విద్య యువత భవిష్యత్తుకు పునాది. దీన్ని వ్యాపార ఉద్దేశాలతో నడపడం సమాజానికి హానికరం. విద్యను కేవలం ధనవంతులకు పరిమితం చేయడం వల్ల సామాజిక అసమానతలు పెరిగే ప్రమాదం ఉంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఫీజు సమీక్షించాల్సి ఉంటుంది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## అక్రమ కట్టడాలను నిర్మూలించాలి

రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రభుత్వ ఆర్థిక సహకారంతో పేద ప్రజలకు పంచిన ఇళ్ల స్థలాలలో కబ్జాదారులు కన్ను వేసి చాలా గజాలు ఆక్రమించుకోవడం జరుగుతుంది. అక్రమకట్టడాలు నిర్మించడం జరుగుతుంది.కాలనీలలో కొన్ని ఇండ్లస్థలాలు కొనుగోలు అమ్మకాలు జరిగాయి. ప్రభుత్వ రెవెన్యూ రికార్డులలో ఎవరికి ఎంత భూమి ఎంత ఇంటి స్థలం ఉందో రికార్డులు చూపుతున్నాయి. కానీ కబ్జాదారులు ఇళ్ల స్థలాల అక్రమణకు పాల్పడుతున్నారు. దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారు. రెవిన్యూ అధికారులకు, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా ఇలాంటి ఫలితం లేకుండా ఉంటుంది. కనుక రాష్ట్ర రెవిన్యూ శాఖ మండల తహసిల్దార్ ఆధ్వర్యంలో ప్రతి మండల కేంద్రంలో ఉన్న కాలనీలలోఇంటి స్థలాల కొలతలు,సరిహద్దులు, వంటి విషయాలను పరిశీలించి వివాదాలు లేకుండా చూడాలి.

- డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

## కనీస సదుపాయాలు కల్పించాలి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ద్వారా ఆర్థికాభివృద్ధి సైకిల్ ముందుకు వెళుతుంది. ఇసుక,సిమెంట్, ఐరన్ వంటి సామాగ్రికి డిమాండ్ పెరిగి ఉత్పత్తి పెరుగుతుంది. అంతమాత్రమేకాదు గ్రామాలలో కూలీలకు డిమాండ్ పెరుగుతుంది. ఉత్పత్తి వస్తువుల డిమాండ్ పెరిగేలా చూడడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యం.

-భారత అవినాష్, జనగామ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విజయవాడ వార్త

## ఖాళీ స్థలాల యజమానులు ఎక్కడ ఉన్నా పన్ను కట్టాల్సిందే : కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 5,ప్రభాతవార్త:** ఖాళీ స్థలాల పన్ను వసూలు చేయడం కోసం విజయవాడ నగరపాలక సంస్థ రెవిన్యూ విభాగం,టౌన్ ప్లానింగ్ విభాగంతో పాటు జిల్లా రెవిన్యూ శాఖ జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్



శాఖ సమన్వయం అవసరమని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఆయన వేకెంట్ ల్యాండ్ టాక్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్ల కలెక్టర్ జి.లక్ష్మీశాకు విన్నవించగా,కలెక్టర్ అనుమతితో వేకెన్ట్ ల్యాండ్ టాక్స్ కమిటీ ఏర్పాటైన తర్వాత మొదటి సమావేశం ఆయన ఈ రోజు నిర్వహించారు. ఖాళీ స్థలాల పన్నుల డిమాండ్ గత సంవత్సరం 237 కోట్ల రూపాయల్లో ఉంటే వసూలు కేవలం 19 కోట్లు మాత్రమే వస్తుందని బకాయిలు ఉన్న స్థలాల పన్నులు యజమానులకు తెలియకపోవడం వల్ల వసూలు చేయలేకపోతున్నారని, అందుకోసం ఈ ప్రత్యేకమైన కమిటీని ఏర్పాటు చేశారని,విజయవాడ నగరపాలక సంస్థ రెవిన్యూ,టౌన్‌ప్లానింగ్ విభాగం నగర పరిధి లోని ఖాళీ స్థలాలకు సంబంధించిన డాక్యుమెంట్ వివరాలు జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు అందించిన వెంటనే స్థలం విక్రయాల డాక్యుమెంట్ల ఆధారంగా,యజమానుల వివరాలు తెలుసుకోవడమే కాకుండా వారు ఆ డాక్యుమెంట్లో సమర్పించిన అడ్రస్ ఆధారంగా వారికి నోటీసులు జారీ చేయాలని సమావేశంలో చర్చించారు. ఖాళీ స్థలాల పన్ను బకాయిల జాబితాను సర్కిల్,వార్డ్,సచివాలయం వారీగా విభజించి ప్రతి ఖాళీ స్థలం యజమానిని కనుక్కొని వాళ్ళకి నోటీసులు జారీ చేయాలని, విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల ఖాళీ స్థలాల యజమానులు ఎక్కడున్నా సరే వారికున్న ఖాళీ స్థలాల పన్న బకాయిలు చెల్లించాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కమీషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓ కె.చైతన్య,డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ పివివి దుర్గాప్రసాద్, డిప్యూటీ కమీషనర్(రెవిన్యూ) జి.సృజన,చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్,అసిస్టెంట్ కమీషనర్లు, హెలెన్, శ్రీనివాన్, ఎయువి శర్మ,డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్,అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రాంబాబు,మోహన్‌బాబు పాల్గొన్నారు.

## ప్రజలపై విద్యుత్తు చార్జీల భారాన్ని తగ్గించాలి : సిపిఎం

**ఎ కొండూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త :** యేరుదాటాక తెప్ప తగలేసిన చందంగా గత వైసిపి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన స్మార్ట్ మీటర్లను పగులకొట్టండని అలాగే పెంచిన విద్యుత్ ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని గగ్గోలు పెట్టిన టిడిపి సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక జగన్మోహన్‌రెడ్డి విధానాన్ని కొనసాగించడం కూటమి ప్రభుత్వం రూ.16,700 కోట్ల చార్జీలను పెంచి



ప్రజలపై భారం మోపారని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి పానెం ఆనందరావు తీవ్రంగా విమర్శించారు. ఎ కొండూరు మండలం చీమలపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వాలు వేలకోట్లు పెంచే అదానికి మేలుకన్న ఒప్పందం ప్రకారం స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారని ఇళ్లకు షాపులకు, వ్యవసాయ పంప్ సెట్లకు స్మార్ట్ మీటర్లు అమర్చవద్దని ఆనందరావు డిమాండ్ చేశారు. కేంద్రంలో రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఈ విధానాలను రద్దు చేయకుండా కొనసాగిస్తే ప్రజలకు వినియోగదారులకు రైతులను ఏకంచేసి మరో విద్యుత్ పోరాటం నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆనందరావు హెచ్చరించారు. ఇంకా ధర్నా కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఆళ్ల అమ్మిరెడ్డి జరబల చంటి ఎస్‌కె రసూల్, కృష్ణారావు, పుల్లారావు, బిచ్చారలు, సర్వేశ్వరరావు, సంసోను, కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పాఠశాల,కళాశాలల్లో మిగిలిన ఖాళీ సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం : ప్రిన్సిపాల్

**ఎ కొండూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాల / కళాశాలలో మిగిలిన ఖాళీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.సిద్దయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి కేటగిరీల వారీగా బిసి-1, ఎస్‌టి-1, బిసిసి-1, ఓసి-1 మొత్తం 4సీట్లు ఖాళీగా ఉన్నాయని బిసి మరియు 10వ తరగతిలో బిసిసి-6, ఎస్టీ-2, బిసి-2, ఓసి-1, సీట్లు ఉన్నాయని బిసి-సిలో కేటగిరి లేని ఎడల ఆ సీట్లు ఎస్సీ కేటగిరికి కేటాయించనున్నట్లు ప్రిన్సిపాల్ సిద్దయ్య తెలిపారు. అలాగే ఫస్ట్ ఇంటర్ ఎంపిసి విభాగంలో బిసిసి-7 సీట్లు ఉన్నాయని బిసి-సి-7 సీట్లు ఉన్నాయని బిసి సి కేటగిరి లేనిచో ఆ సీట్లు ఎస్సీ కేటగిరికి కేటాయించడం జరుగుతుందని బైపిసి విభాగంలో ఎస్టీ కేటగిరికి 1 సీటు ఖాళీగా ఉందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## జిజిహెచ్‌లో విజయవంతమైన అరుదైన శస్త్ర చికిత్స

గుంటూరు తూర్పు, ఆగస్టు 5 (ప్రభాతవార్త) : జీజీహెచ్ వైద్యులు అరుదైన శస్త్ర చికిత్సను మంగళవారం విజయ వంతంగా నిర్వహించారు. ముఖంపై కణితితో బాధపడుతున్న ప్రత్తిపాడుకు చెందిన అశోక్‌కు పరీక్షల్లో పారోటిడ్ కార్సినోమా అని గుర్తించి, క్యాన్సర్‌గా మారే ప్రమాదం ఉండటంతో వెంటనే నాలుగు గంటల పాటు శస్త్ర చికిత్స తీసుకుని మత్తు వైద్యుల సహకారంతో డా.కిరణ్‌కుమార్ మరియు వారి బృందం అత్యంత నైపుణ్యంతో షుమారు 4లక్షల రూపాయలు ఖర్చు అయ్యే ఆపరేషన్‌ను ఎన్టీఆర్ వైద్య సేవ పథకం క్రింద పూర్తిగా ఉచితంగా విజయ వంతంగా పూర్తి చేశారు. శస్త్ర చికిత్స అనంతరం రోగిని నిరంతరం పర్యవేక్షిస్తూ



చికిత్స చేశారు. ఈ వ్యాధి సాధారణంగా లాలాజల గ్రంధిలో మిక్స్ పెరోటిడ్ ట్యూమర్‌గా గుర్తించారు. అల్ట్రా సౌండ్, సిటీ స్కాన్ చేయగా సూపర్ పీష్షియల్ లోబ్ నుండి వచ్చిన బినైన్ ట్యూమర్‌గా తాత్కాలికంగా నిర్ణయించారు. కొన్ని సార్లు ఈ గడ్డ మాలిగ్నంట్ ట్యూమర్‌గా మారి క్యాన్సర్ గడ్డ పెరగడం వలన వస్తుంది. సమయానికి చికిత్స చేయకపోతే ఇది మెడ నరాలు మరియు ఇతర అవయవాలకు వ్యాప్తి చెంది ప్రాణాంతకంగా మారుతుంది. రోగికి పరిస్థితి వివరించి శస్త్ర చికిత్స తప్పని సరి అని తెలిపారు. రోగి ఆరోగ్య సమస్యలు పరిగణలోకి చికిత్స అందించారు. ప్రస్తుతం రోగి పూర్తిగా కోలుకొని ఇంటికి డిశ్చార్జ్ అవుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎస్.ఎస్.వి. రమణ ఆపరేషన్ విజయ వంతం చేసిన సర్జరీ బృందం మరియు అశోక్ రోగి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆపరేషన్‌లో డాక్టర్లు వై.కిరణ్‌కుమార్, గోవింద్‌నాయక్, సంతోష్, వినయ్, సంజయ్, దీక్షిత్, తేజా, పోలయ్యా, శాంసన్, చంద్రశేఖర్, మదుషాలిని, తానియ, నర్సులు రాజ్యలక్ష్మీ, స్రవంతి, లావణ్య, రజియ సిబ్బంది పాల్గొన్నారు.

## శక్తి పంపులు రెసిలెంట్ ఎగ్జిక్యూషన్ మరియు ఎక్స్‌పోర్ట్ మొమెంటం

**విజయవాడ, ఆగస్టు 5, ప్రభాతవార్త :** జూన్30న ముగిసిన తమ త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ఆగస్టు 5న 2025 శక్తి పంపులు (ఇండియా) లిమిటెడ్ చైర్మన్ దినేష్ పాటిదార్ వెల్లడించారు. ఎఫ్‌వై 26కి బలమైన ప్రారంభం సాధించామన్నారు. సౌరపంపు విభాగంలో బలమైన అమలు, స్థిరమైన ఎగుమతి ఊపు మరియు సామర్థ్యం మరియు సాంకేతికతలో వ్యూహాత్మక పెట్టుబడులతో నడిచిందన్నారు. పిఎం సూర్య ఘర్, ముఫ్త్ బిజిలి యోజన వంటి ప్రభుత్వ చొరవల మద్దతుతో రూఫ్‌టాప్ సోలార్ విభాగం ఆకర్షణ పొందుతోందన్నారు. యుఎస్‌ఎ, మిడిల్‌ఈస్ట్, ఆఫ్రికా లనుండి డిమాండ్ పెరగటంతో తమ వ్యాపార సామర్థ్యం మరింత పెరుగుతోందన్నారు.

## హజ్ కమిటీ డైరెక్టర్లు సిఎంతో మర్యాదపూర్వక కలయిక

**తిరువూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త :** హజ్ కమిటీ చైర్మన్ మహమ్మద్ హసన్ భాష మరియు హజ్ కమిటీ డైరెక్టర్లు షేక్ అబ్దుల్ హుస్సేన్ మరియు 12మంది డైరెక్టర్లతో సహా సిఎం చంద్రబాబును కలిసి హజ్ కమిటీ వేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ విజయవాడలో హజ్‌హౌస్ నిర్మించాలని, హజ్‌కి వెళ్లే ప్రతి ఒక్కరికి లక్ష రూపాయలు మేనిఫెస్టోలో పెట్టిన హామీని తప్పకుండా నెరవేర్చాలని మక్కా యాత్రికులు



హజ్‌కు వెళ్లుటకు విజయవాడలో కూడా రీ ఎంబ్రేషన్ పాయింట్ పెట్టినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ వినతిపత్రం అందచేశారు. స్పందించిన సిఎం తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

## వాట్సాప్ గవర్నెన్స్ (మన మిత్ర యాప్)పై అవగాహన కల్పించండి : కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 5,ప్రభాతవార్త: :** డిజిటల్ సేవల్లో భాగంగా అందుబాటులో ఉన్న వాట్సప్ గవర్నెన్స్(మన మిత్ర యాప్)పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ అన్నారు. ప్రజల చేతిలో ప్రభుత్వంలో భాగంగా అందుబాటులో ఉన్న వాట్సాప్ గవర్నెన్స్(మనమిత్ర యాప్)పై సచివాలయ అధికారులు,సిబ్బందితో అవగాహన ర్యాలీని జిల్లా కలెక




్టర్ డాక్టర్ లక్ష్మీ శ,జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మంగళవారం బందరు రోడ్డు లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం లోనే తొలిసారిగా మన రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్‌ను తీసుకురావడం జరిగిందని, దీనిలో భాగంగా ఒక్క నెంబరుతో 26 శాఖలకు చెందిన 200కు పైగా సేవలు ప్రతి పౌరునికి అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. మనమిత్ర వాట్సప్ నంబర్ 9552300009పై అవగాహన కల్పించాలన్నారు.మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్‌పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేలా నేటి నుండి ప్రతి నెల 5వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో ర్యాలీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒకవేళ ఆరోజు సెలవు రోజైతే మరుసటి రోజు నిర్వహిస్తామన్నారు. అవగాహన ర్యాలీలో గ్రామ,వార్డు సచివాలయాల విఆర్‌ఓలు,విలేజ్ సర్వే అసిస్టెంట్లు,వార్డు రెవిన్యూ సెక్రటరీలతో పాటు,అగ్రికల్చర్, హార్టికల్చర్,సెరికల్చర్,ఫిసరీస్ అసిస్టెంట్లు,వార్డ్ హెల్త్ సెక్రటరీలు,ఏఎన్‌ఎంలు కూడ ఈ ర్యాలీలో పాల్గొని అవగాహన కల్పిస్తారన్నారు. జిల్లా లోని ఎంపీడీఓలు,మున్సిపల్ కమీషనర్లు ప్రతి నెల నిర్వహజంచే ర్యాలీలను పర్యవేక్షణ చేస్తారని ఆయన పేర్కొన్నారు.ర్యాలీని బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించారు. అవగాహన ర్యాలీలో నగరపాలక సంస్థ అడిషనల్ కమీషనర్ చంద్రశేఖర్,గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోగి ఉన్నారు.

## సబ్సిడీపై పాడి రైతులకు దాణ కట్టలు

**తిరువూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు మండలం ఆంజనేయపురం రైతు భరోసా కేంద్రంలో పశువులకు సబ్సిడీపై దాణ కట్టలను పాడి



రైతులకు గ్రామ సర్పంచ్ మామిడి కుటుంబరావు, వెటర్నరీ అసిస్టెంట్ సంధ్యారాణి అందచేశారు. కార్యక్రమంలో మామిడి శరత్, షేక్ ఇమామ్ నరసింహారావు, షేక్ మస్తాన్ నారాయణరావు, మాధవ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణా కేంద్రాల్లో నూతంగా ఏర్పడిన చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి : సిపి రాజశేఖరబాబు


**విజయవాడ క్రైం,ఆగస్టు 5,ప్రభాతవార్త :** నూతనంగా ఎంపికైన హోంగార్డు సిబ్బంది ప్రతి ఒక్కరూ టెక్నాలజీ పరంగా సిసి కెమేరాల పర్యవేక్షణ,డ్రోన్స్ ఆపరేట్ చేయడం,సిసిటిఎన్ఎస్, కంప్యూటర్ సిల్క్స్,సిడిఆర్ అనాలసిస్ తదితర టెక్నాలజీ తెలిసి ఉండాలని, శిక్షణా కేంద్రాల్లో కొత్తగా వచ్చిన చట్టాలపై పూర్తి అవగాహన కల్గి ఉండాలని అన్నింటిలో మెరుగ్గా రాణించి రోల్ మోడల్‌గా నిలవాలని సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. మూడు రోజుల క్రితం ప్రభుత్వం విడుదల చేసిన పోలీసు కానిస్టేబుల్ ఫలితాల్లో విజయవాడలో హోం గార్డులుగా పనిచేస్తూ కానిస్టేబుల్స్‌గా సెలక్ట్ అయిన 21 మంది



హోంగార్డులు,నేడు పోలీస్‌కమీషనర్ కార్యాలయంలో సిపి రాజశేఖరబాబును కలిశారు. ఆయన వారితో సమావేశమై వారితో మాట్లాడి వివరాలను తెలుసుకొని వారిని అభినందించి మెమెంటోలతో వారిని సత్కరించారు. అనంతరం ఆయన కుటుంబపరంగా వారి స్థితిగతుల గురించి తెలుసుకున్నారు. వారి భార్యలు ఏమి చేస్తున్నారో తెలుసుకున్నారు. మహిళలు కూడా జాబ్ చేసే విధంగా వారిని ప్రోత్సహించాలని తద్వారా కుటుంబ పరిస్థితులు ఆర్థికంగా మెరుగుపడి పిల్లలు ఉన్నత స్థాయిలకు చేరుకుంటారని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ డిసిపి కెజివి సరిత,హోంగార్డు ఆర్ఐ సుధాకరరెడ్డి,ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## మున్నేరు పాత ఆనకట్టు కాలువల మరమత్తులకు నిధులు మంజూరు చేయండి

**వత్సవాయి, ఆగష్టు 5, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య టిడిపి రాష్ట్ర పాలిట్ బ్యూరో సభ్యులు రాజకీయ కార్యదర్శి టిడి జనార్ధన్‌తో కలసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి మున్నేరు నదిలో తాత్కాలికంగా రింగ్ బండ్లు నిర్మించేందుకు రూ.71.25లక్షలు విడుదల చేయాలని ఆయన దృష్టికి తెచ్చారు. మండలంలోని పోలంపల్లి వద్ద ఉన్న 1894లో నిర్మితమైన మున్నేరు ఆనకట్ట కింద వత్సవాయి పెనుగంచిప్రోలు



2023-24లో వరుసగా వచ్చిన భారీ వర్షాలు వరదల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న మున్నేరు నది పాత ఆనకట్టు, మున్నేరు కాలువలు కాచవరం కాలువ మరమత్తుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వరదల ప్రభావంతో సాగునీటి సరఫరా నిలిచిపోవడంతో వేలాది ఎకరాల పంటలు నష్టపోయాయని తెలిపి, మరమత్తుల కోసం ఎఫ్‌డిఆర్ కింద రూ.3.30కోట్లు మంజూరు చేయాలని కోరారు. ఖరీఫ్‌సీజన్ 2025-26లో పంటలకు సాగునీరు అందించేందుకు నందిగామ మండలాల్లోని సుమారు 25 గ్రామాలకు చెందిన 36వేల ఎకరాల ఆయకట్టు సాగునీటిపై ఆధానపడి, వరదల కారణంగా పలుచోట్ల గండ్లు ఏర్పడి కాలువలు పూర్తిగా దెబ్బతిన్నాయని తక్షణ చర్యలు తీసుకోకపోతే ఖరీఫ్ పంటలకు సాగునీరు అందకుండా వేలాదిమంది రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. అందుకు సానుకూలంగా స్పందిస్తూ తక్షణ నిదుల మంజూరుకు చర్యలు తీసుకుంటానని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

## రెండు దుకాణాల్లో రూ.5లక్షల నగదు చోరీ

**పొన్నూరు, ఆగస్టు 5,ప్రభాతవార్త:** పొన్నూరు పట్టణంలోని ఐలాండ్ సెంటర్‌లో దుర్గ పెయింట్ షాపులో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులో ఛోరీకి పాల్పడ్డారు. ఈ ప్రాంతంలో రెండు దుకాణాల్లో ఛోరీకి పాల్పడ్డారు. రెండు షాపుల షట్టర్లను పగుల కొట్టి సుమారు రూ.5లక్షల నగదు చోరీ జరిగినట్లు బాధితులు చెప్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారిలో రెండు షాపుల్లో ఛోరీ జరగడంతో చుట్టు ప్రక్కల షాపుల వాళ్ళు కూడా హడలి పోతున్నారు. గతంలో కూడా ఇదే ప్రాంతంలో అనేక చోరీలు జరిగాయి. అయితే రాత్రి వేళల్లో గస్తీ సక్రమంగా నిర్వహించడం లేదనే విమర్శలున్నాయి. గతంలో పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ ముమ్మరంగా తిరిగేవారని దీంతో ఛోరీలకు ఆస్కారం లేకుండా ఉండేదని పలువురు చెప్తున్నారు. ఇప్పటికైనా అర్బన్ పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని భవిష్యత్‌లో ఛోరీలు జరగకుండా చూడాలని పలువురు షాపుల నిర్వాహకులు కోరుతున్నారు. ఛోరీ జరిగిన ప్రదేశంలో అర్బన్ ఎస్సై వాగాల శ్రీహరి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మొదటి త్రైమాసికంలో పెరిగిన టాటా పవర్ లాభాలు

**విజయవాడ, ఆగస్టు 5, ప్రభాతవార్త :** తమ లాభాలు జూన్30, 2025 మొదటి త్రైమాసికంలో పెరిగినట్లు టాటా పవర్ సిఇఓ, ఎండి డా ప్రవీర్ సిన్హా తెలిపారు. మా అన్ని విభాగాల్లో బలమైన పనితీరుతో, క్లీన్ ఎనర్జీ వాల్యూ చైన్ అంతటా ఆవిష్కరణ, స్థాయి, సామర్థ్యంతో ముందుకెళుతున్నామన్నారు. 13మిలియన్ కస్టమర్లకు నమ్మకమైన విద్యుత్‌నందిస్తూన్నామని, 2030 నాటికి 40 మిలియన్లమందికి అందించడం లక్ష్యమన్నారు. ఏపిలో 7వేల ఎండబ్ల్యు పునరుత్పాదక ఇంధన అభివృద్ధిపై ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు.

## విశాఖ, తిరుమలకు వి 5జి సేవలు

**విజయవాడ, ఆగస్టు 5, ప్రభాతవార్త :** విశాఖపట్నం, తిరుమలలో తమ 5జి సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు టెలికం సంస్థ వి ప్రతినిథులు తెలిపారు. దేశవ్యాప్తంగా తాము 5జి సర్వీసులు ఢిల్లీ ఎన్‌సిఆర్, ముంబై, బెంగుళూరు, మైసూరు, నాగపూర్, చండీగడ్, పాట్నా, జైపూర్, సోనిపట్, అహ్మదాబాద్, రాజ్‌కోట్, సూరత్, వడోదర, చత్రపతి శంభాజినగర్, నాసిక్, మీరట్, మలప్పురం, కోడికోడ్ లతో పాటు ఇపుడు ఏపిలో కూడా విశాఖ, తిరుమల లో అందిస్తున్నామన్నారు.

## కాలిఫోర్నియా బాదంతో ఆరోగ్యకర రక్షాబంధన్

**విజయవాడ, ఆగస్టు 5, ప్రభాతవార్త :** కాలిఫోర్నియా బాదంతో రక్షాబంధన్‌ను ఆరోగ్యకరంగా వేడుక చేసుకోవాలని సంస్థ ప్రతినిథులు తెలిపారు. ఆనందకరమైన భోజనం, తీపి వంటలతో పాటు పోషకాహారాలను రోజువారీ ఆహారంలో చేర్చడం ద్వారా వేడుకలను మరింత ఆనందంగా జరుపుకోవాలన్నారు.

## షేక్ రాజా హాస్టల్‌లో బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను పరిశీలించిన కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 5,ప్రభాతవార్త:** ఒన్‌టౌన్,కొత్తపేట,షేక్ రాజా హాస్పటల్‌లో బయో మెడికల్ మేనేజ్‌మెంట్ ఎలా నిర్వహిస్తున్నారనే అంశంపై క్షేత్రస్థాయిలో కమీషనర్ ధ్యానచంద్ర మంగళవారం పరిశీలించారు. హాస్పటల్ నుండి వచ్చే వ్యర్థాలను విభజించి నిబంధనల ప్రకారం వాటిని సేకరిస్తున్న విధానాన్ని ఈ సందర్భంగా కమీషనర్ పరిశీలించారు. మంగళవారం తన పర్యటనలో భాగంగా ఆయన కొత్తపేట,ఒన్‌టౌన్,ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బయో మెడికల్ వ్యర్థాలను రంగులతో కూడిన బ్యాగుల్లోనే వేసి, సకాలంలో వాటిని వాణా చేస్తున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలించారు.బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే, అది ప్రజారోగ్యానికి పెనుముప్పు అవుతుందని, అందువల్ల ప్రతి హాస్పటల్,క్లినిక్ నిబంధనలకు కట్టుబడి వ్యర్థ నిర్వహణ చేయాలన్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం,ఎంజి రోడ్డులో ఆగస్టు 15న జరిగే రాష్ట్ర స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లలో ఎటువంటి లోపం ఉండరాదన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ



కల్పించే సౌకర్యాలలో ఎటువంటి లోపం లేకుండా ఏర్పాట్లు ఘనంగా నిర్వహించాలన్నారు. కృష్ణలంక వద్ద గల అన్న క్యాంటీన్‌ను పరిశీలించి అన్న క్యాంటీన్‌కు వచ్చే ప్రజలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని,త్రాగునీటి సరఫరా వాడుకనీటి సరఫరాను నిత్యం అధికారులు పర్యవేక్షిస్తుండాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా చూసుకోవాలని, అన్న క్యాంటీన్లో పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొల్పాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి,చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు,చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, పర్యవేక్షణ ఇంజనీర్ పి.సత్యన్నారాయణ,డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలి : బాపట్ల జిల్లా కలెక్టర్

**బాపట్ల,ఆగస్టు05,ప్రభాతవార్త:** డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు.మంగళవారం నగరం మండలం, ఈదుపల్లి గ్రామంలో జ్వరాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈదుపల్లి గ్రామంలో డెంగ్యూ జ్వరంతో ఒక మహిళ మృతి నమోదైనందున ఆయన ఈదుపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈదుపల్లి గ్రామంలో జ్వరాలు, విష జ్వరాలు ఉన్నాయని తెలియగానే జిల్లా వైద్యాధికారి, సిబ్బంది వెంటనే స్పందించి ఇంటింటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారని ఆయన తెలిపారు. ఈదుపల్లి గ్రామంలో 450 కుటుంబాలు ఉన్నాయని, 1700 మంది నివసిస్తున్నారని ఆయన తెలిపారు. గ్రామంలో ఆయన ప్రతి ఇంటిని పరిశీలించారు. ఈ ప్రాంతం సముద్ర తీర ప్రాంతం కావడం వలన నీరు ఇంకిపోయి ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండని పరిస్థితిని ఆయన తెలిపారు. డెంగ్యూ జ్వరంతో తుమ్మల సుబ్బారావు చనిపోయినట్లు వచ్చిన వార్తల్లో నిజం లేదని ఆయన తెలిపారు. తుమ్మల సుబ్బారావు క్రానికల్ డయాబెటిస్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ మరణించినట్లు ఆయన తెలిపారు. తుమ్మ సుబ్బారావు భార్య మహాలక్ష్మీ డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ ఆర్.ఎం.పి వద్ద చికిత్స పొందిందని ఆయన తెలిపారు. ఆర్‌ఎంపీ డాక్టర్ వద్ద వైద్యం పొందుట వలన ఆమె ఆరోగ్యం దెబ్బతిన్నదని ఆయన తెలిపారు. సంబంధిత ఆర్‌ఎంపీ డాక్టర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. 450 కుటుంబాలను జల్లిడ పట్టి వీవర్స్ సర్వే నిర్వహించగా ఎవరికి డెంగ్యూ లక్షణాలు లేవని ఆయన తెలిపారు.ఈదుపల్లి గ్రామంలో తాగునీటి సమస్యను 30 రోజుల్లో పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈకి ఆయన మంచినీటి సమస్య పరిష్కారంపై పలు సూచనలు చేశారు. గ్రామంలో ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు నిల్వ ఉన్నచోట దోమలు వృద్ధి చెందకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. వైద్యాధికారులు ఇంటింటికి వెళ్లి డెంగ్యూ సంబంధిత వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. పీహెచ్సీ, సిహెచ్సి పరిధిలోని ఆర్‌ఎంపీ డాక్టర్ లను పిలిపించి వారు చేయవలసిన వైద్యం, చేయకూడని వైద్యం పై అవగాహన కల్పించాలని ఆయన వైద్యాధికారులకు సూచించారు. ఆర్‌ఎంపీ డాక్టర్లు ఇన్ పేషెంట్లుగా వైద్యం అందించకూడదని ఆయన అన్నారు. జిల్లా స్థాయిలో,మండల స్థాయిలో ఆర్‌ఎంపీలు వైద్యం అందించే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఆర్‌ఎంపీలు పెద్ద కేసులను తప్పు ద్రోవ పట్టించే విధంగా ఉంటే



వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎవరికైనా వైద్యం వలన ఇబ్బంది కలిగితే జిల్లా కలెక్టర్ వారికి ఏ సమయంలోనైనా ఫోన్ చేసి వివరాలు తెలపవచ్చని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఈదుపల్లి గ్రామస్తులకు తెలిపారు. మహాలక్ష్మీకి జ్వరం వచ్చిన సంగతి ఉన్నతాధికారులకు తెలుపకపోవడంలో సంబంధిత ఏఎన్‌ఎం, నర్స్, ఆశ వర్కర్ పై తగు చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా వైద్యాధికారికి సూచించారు. గ్రామంలో పారిశుధ్యానికి సంబంధించి సిబ్బందిని రోజువారి వేతనం కింద నియమించాలని జిల్లా కలెక్టర్ రేపల్లె ఆర్డిఓ కి సూచనలు జారీ చేశారు. గ్రామంలో ఎప్పటికప్పుడు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ జ్వరాలు పూర్తిగా తగ్గేవరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన వైద్యాధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ విజయమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ అనంతరాజు, రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మీ జడ్పీ డిప్యూటీ సీఈవో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో టొయోటా ఇన్నోవా ఆవిష్కరణకు 20 ఏళ్ళు పూర్తి

**అమరావతి, ఆగస్టు 5, ప్రభాతవార్త :** దేశంలో టొయోటా ఇన్నోవా ఆవిష్కరించి 20 ఏళ్ళు పూర్తి చేసుకున్నట్లు టయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రాంతీయ సేల్స్ హెడ్ వరింధర్ వాద్వా తెలిపారు. 12లక్షలకు పైగా యూనిట్లు విక్రయించామన్నారు. మిలియన్ల భారతీయుల వ్యాపార, గృహ వ్యక్తిగత ప్రయాణ అవసరాలకు విశ్వసనీయ సహచరుడిగా ఎదిగి ప్రియమైన ఎంపివి లలో ఒకటిగా నిలిచిందన్నారు.

# కస్తూర్బా గాంధీ విద్యాలయంలో నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

**సత్తెనపల్లి టౌన్,ఆగస్టు 5ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణంలోఎన్టీఆర్ సాగర్ సమీపంలో మంగళవారం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమము



మాజీ మంత్రివర్యులు సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు .విద్యార్థితో కలిసి పాఠశాల ఆవరణ పరిశీలించారు.ప్రిన్సిపల్ ఎం. ప్రసన్న రాణి సందర్భముగా శాసనసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మరియు కస్తూర్బా గాంధీ విద్యాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర సలహాదారు ఎస్ సి ఎం సుభాని విద్యార్థులు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజతే

**వినుకొండ,ఆగస్టు5,ప్రభాతవార్త:** ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే



పరిష్కరించాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజె వినుకొండ శాఖ ఆధ్వర్యంలో మండల తహాశీల్దార్ బి. సురేష్‌నాయక్‌ను కలసి వినతిపత్రం మంగళవారం అందజేశారు. ఇళ్ళ స్థలాలు మంజూరు కాని జర్నలిస్టులకు తక్షణమే మంజూరు చేయాలని,అక్రిడిటేషన్లు మంజూరు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టులకు హెల్త్‌స్కీమ్ మెరుగుపర్చాలని, ప్రమాద భీమా పునరుద్దరించాలని తెలిపారు. అలాగే పొరుగు రాష్ట్రాల్లో అమలు అవుతున్న విశ్రాంత జర్నలిస్టుల పింఛన్ పథకాన్ని ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్పందించిన తహాశీల్దార్ జర్నలిస్టుల సమస్యలు ప్రభుత ్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిషా ్కరానికి కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజె వినుకొండ శాఖ అధ ్యక్షులు పొరెళ్ళ రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు దేవిశెట్టి బాల కోటేశ్వరరావు, వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కాకుమాను మండలంలో పొలం పిలుస్తోంది

**కాకుమాను ఆగస్టు 5,(ప్రభాత వార్త) :** మండల పరిధిలో గరికపాడు, తెలగాయపాలెం,గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి వి.సుధాకర్ మంగళవారం తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయింది కనుక కౌలు రైతులందరూ తప్పనిసరిగా కౌలు రైతు గుర్తింపు కార్డులను ,అర్హులైన కౌలు రైతులను గుర్తించి వాళ్లకి కౌలు రైతు కార్డులు ఇప్పించవలసిందిగా ఆర్ఎస్కే సిబ్బందికి ఏవో సూచన చేశారు. ఖరీఫ్ సీజన్లో వరి ని వెద పద్ధతి లో సాగు చేస్తున్నారు. కాబట్టి అందరు కూడా తప్పనిసరిగా పంట నమోదును ఆర్ఎస్కే సిబ్బంది ద్వారా చేయించు



కోవాల్సిందిగా రైతులకు తెలియజేసారు.వరి సాగు చేసే రైతులందరూ కూడా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (శిలీనీత్రీ) పథకాన్ని కి అర్హులు కాబట్టి ప్రతి ఒక్క రైతు వరి పంట సాగు చేసే వారు అందరూ కూడా 800 ఎకరాకి మీ దగ్గరలో ఉన్న సిఎస్ సెంటర్ కి(మీ సేవ సెంటర్) అమౌంట్ పే చేయవలసిందిగా, అంతేకాకుండా క్రాప్ ఇన్సూరెన్స్ ఈనెల 15 తారీకు తో గడువు ముగిసింది కాబట్టి రైతు సోదరులందరూ వరి పంటకి క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. అన్నదాత సుఖీభవ పథకంలో అర్హులై ఉండి బ్యాంకులో విశిది। లింకు లేనివాళ్ల తక్షణమే లింక్ చేపించుకోవాల్సిందిగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వి.వి. ఎ భాస్కర్ రెడ్డి ,మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పాడిరైతుల సంక్షేమమే సంగండైరీ ముఖ్య ఉద్దేశం : డైరెక్టర్ గోల్లపూడి శ్రీనివాసరావు

**కాకుమాను,ఆగస్టు 5,(ప్రభాతవార్త) :** పాడిరైతుల సంక్షేమం కోసం సంగండైరీ ఎప్పుడు కట్టుబడి



ఉంటుందని సంగండైరీ డైరెక్టర్ గొల్లపూడి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలో స్థానిక పాలకేంద్రం నందు మంగళవారం పాడి రైతులకు బోనస్ పంపిణీ చేయడం జరిగింది. 170 మందికి 516575/నగదును నూటికి ఏడు రూపాయలు చొప్పున పంపిణీ చేయడం జరిగింది.అదేవిధంగా మండల పరిధిలో తెలగాయపాలెం పాలకేంద్రంలో 49 మంది పాడిరైతులకు నూటికి 6/ రూపాయల చొప్పున 176083/ నగదు పంపిణీ జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమం కొరకు సంగండైరీ ఛైర్మన్ దూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అహర్నిశలు కష్టపడుతున్నారు అని అన్నారు. అనంతరం అపికట్ల చిల్లింగ్ సెంటర్ మేనేజర్ వీరేంద్ర కుమార్ మాట్లాడుతూ సంగండైరీని రాష్టంలో ఇతర జిల్లాలో కూడా విస్తరించి పాడిరైతుల మన్ననలు పొందుతుంది అని అన్నారు. పాడిరైతులకు డివిసి అభయ, వడ్లమూడి ఆస్పటల్ యందు ఉచిత వైద్య పరిక్షలు, 50 రాయతీతో కూడిన వైద్య పరిక్షలు చేయడం, పాడిగెదెలకు ఇన్సూరెన్స్ చేయడం జరుగుతుంది అని అన్నారు. అనంతరం పాడిరైతులకు బోనస్ పంపిణీ చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో స్థానిక పాలకేంద్రం అద్యక్షురాలు తోకల పద్మజ లక్ష్మి ్మ, రూట్ సూపర్ వైజర్ గంగాధర్, కో ఆర్డినేటర్ సుదీర్, వేతన కార్యదర్శి సూర్యనారాయణ, డైరెక్టర్స్, మరియు పాడిరైతులు పాల్గోన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై ఏపీయూడబ్ల్యూజే నిరసన

**పత్తిపాడు,ఆగస్టు5, (ప్రభాతవార్త):** నియోజకవర్గ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.జర్నలిస్టుల సమస్యలను



పరిష్కరించాలని కోరుతూ డిమాండ్స్ డే పేరుతో చేపట్టిన కార్యక్రమంలో యూనియన్ నాయకులు, సభ్యులు,జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శనగా తహాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు.సమస్యలు పరిష్కరించాలంటూ అక్కడ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ ఏపీయూడబ్ల్యూజే నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయినప్పటికీ కొత్త అక్రిడేషన్లు మంజూరు చేయకుండా పాత వాటినే రెన్యువల్ చేస్తూ వస్తోందని పేర్కొన్నారు.అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు లేకపోవడం వల్ల ఆరోగ్య భీమా పొందలేకపోతున్నారని అన్నారు. అట్లాగే కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు.అనంతరం తహసిల్దార్ సుజాతను కలిసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం అందజేశారు.జర్నలిస్టుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తహసిల్దార్ హామీ ఇచ్చారు.ఈ నిరసన కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ ఏపీయూడబ్ల్యూజే నాయకులు మామిళ్ళపల్లి సుబ్బారావు,రామిశెట్టి అదేశ్వరరావు,జోగి ఆనంద్ బాబు,జెట్టి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాయపాలెంలో పొలం పిలుస్తోంది

**ప్రత్తిపాడు,ఆగస్టు 5,(ప్రభాతవార్త):** మండల పరిధిలోని మల్లాయపాలెం గ్రామంలోనీ రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి ఎస్.కె సుగుణ బేగం తెలియజేశారు.ఈ సందర్భంగా



ఆమె మాట్లాడుతూ ఎన్ఎస్ఎఫ్ఎం స్కీం కింద రైతులకు 100 శాతం సబ్సిడీపై మినుము విత్తనాలు అందించడం జరిగిందని,గ్రామంలోని ప్రతి రైతు ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని అలా చేసుకోవడం వలన రైతులు వారి పంటను మద్దతు ధరకు అమ్ముకోవడానికి,ఏదైనా పంట నష్టం పరిహారం పొందాలన్న తప్పనిసరిగా ఈ క్రాప్ చేయించుకోవాలని అన్నారు.అదే విధంగా రైతులకు 20 శాతం సబ్సిడీపై కిసాన్ డ్రోన్స్ అందుబాటులో ఉన్నాయని డ్రోన్స్ కావలసిన రైతులు ఐదుగురు సభ్యులు కలిసి గ్రూప్ గా ఏర్పడి మీసేవ కేంద్రాలు సంప్రదించినట్ల అయితే బ్యాంకు ద్వారా లోన్ ఇప్పించటం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు అదే విధంగా గ్రామ వ్యవసాయ సహాయకులు గణేష్ పాల్గొన్నారు.

# ప్రజలపై విద్యుత్తు చార్జీల భారాన్ని తగ్గించాలి : సిపిఎం

**పెదనందిపాడు, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియ వెంటనే నిలిపి వేయాలని, అదనపు విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలని కోరుతూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్ లోని సచివాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం సాధారణ సమయాల్లో ఒక రేటు, మనం ఎక్కువగా కరెంటు వాడుకునే సమయంలో అదనపు రేటు వసూలు చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ పంపిణీ మొత్తం ఆదాని కంపెనీకి అప్పగించేందుకు జరిగే సన్నాహాల్లో భాగంగా ఇదంతా జరుగుతుందని, దీని ఫలితంగా వ్యవసాయదారులకు, ఎస్సీ, ఎస్టీ



మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ ఇప్పటికే ప్రజల మీద తీవ్ర స్థాయిలో విద్యుత్ భారాలను మోపారని, కూటమి నేతలు ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్ భారాలను తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టాలని పిలుపునిచ్చారని తెలిపారు. ప్రస్తుతం తమ ఏడాది పాలనా కాలంలో విద్యుత్ ఛార్జీల భారం తగ్గకపోగా మరింత పెరిగిందని, స్మార్ట్ మీటర్లను ఆఫీసులకు, వ్యాపార సంస్థలకు బిగించారని తెలిపారు. ప్రస్తుతం ప్రతి ఇంటికి బిగించేందుకు ఆదాని కంపెనీ వ్యక్తులు ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతాయని, ముందుగా రీఛార్జి చేసుకుంటేనే కరెంటు వస్తుందని, మీటర్ కు అయ్యే ఖర్చు ప్రజల మీద నెలవారీగా బిల్లులు వేసి వసూలు చేస్తారని తెలిపారు. గృహ వినియోగదారులకు ప్రస్తుతం ఇచ్చే ఉచిత విద్యుత్ రద్దు అవుతుందని పేర్కొన్నారు. మిగతా వినియోగదారులపై కూడా ఇప్పటికంటే అనేక రెట్లు విద్యుత్ భారం పెరుగుతుందని చెప్పారు. అనంతరం పెదనందిపాడు విద్యుత్ కార్యాలయం వద్ద వినతిపత్రం అందజేసి, ప్రజల దగ్గర స్మార్ట్ మీటర్లు వద్దని సంతకాలతో సేకరించిన పత్రాలను అందజేశారు. కాకుమాను విద్యుత్ కార్యాలయం వద్ద స్మార్ట్ మీటర్లు వద్దని వినతి పత్రం, సంతకాల సేకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, సభ్యులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, దేవరకొండ శ్రీనివాసరావు, నల్లమోతు రాజేంద్ర, ఫణిదపు భువనేశ్వరి, గోనె సుబ్బారావు, గుగ్గిలం సాయిబాబు. తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డకు తల్లిపాలే ఆరోగ్యం

**పెదనందిపాడు, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** పెదనందిపాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ పౌష్టికహారం తీసుకోవాలని, అలా తీసుకుంటే బిడ్డ పుట్టిన తర్వాత వారికి ఆరోగ్యకరమైన పాలు బిడ్డకు అందుతాయని అన్నారు. బిడ్డకు తల్లిపాలే ఆరోగ్యమని తల్లిపాలకు మించిన ఔషధం లేదన్నారు. గర్భిణీ స్త్రీ లకు ప్రతి విషయం లో అంగన్వాడీ కార్యకర్తలు సలహాలు, సూచనలు



అందించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ షేక్ కరీముల్లా,ఏపీఎం సుబ్బారావు, సి హెచ్ ఓ చెన్నయ్య.అంగన్వాడీ సూపర్ వైజర్లు మెహర్ ఉన్నిసా బేగం. జరీనా .అంగన్వాడి కార్యకర్తలు అమరేశ్వరి. కోటేశ్వరమ్మ .ధనలక్ష్మి తదితరులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఐ నరహరిని కలిసిన జనసేన నాయకులు



**ప్రత్తిపాడు, ఆగస్టు 5, (ప్రభాతవార్త):** నియోజకవర్గ కేంద్రం ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన నరహరిని జనసేన పార్టీ మండల అధ్యక్షులు మెరికనపల్లి వెంకట సాంబశివరావు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఐ నరహరిని సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత వైస్ ప్రెసిడెంట్ బోలే ప్రవీణ్ కుమార్ యాదవ్,మెరికనపల్లి గోపి ప్రసాద్ నాయుడు,చాగంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్‌ను కలిసిన నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు

**గుంటూరు విద్య,ఆగష్టు 5,ప్రభాతవార్త :** నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర మానవ వనరుల శాఖమంత్రి నారా లోకేష్‌ను కలసి వివిధ సమస్యలపై ప్రాతినిధ్యం చేయడం జరిగింది.ప్రభుత్వ విద్యలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను మోడల్ స్టేట్‌గా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైందని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.ఉండవల్లి నివాసంలో మాజీ శాసనమండలి సభ్యులు ఏ.ఎస్.రామకృష్ణ ఆధ్వర్యంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలిశారు.ఎంఈవో పోస్టుల్లో జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు కూడా అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.2003డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు



చేయాలని కోరారు.ఈ మేరకు మంత్రికి వినతిపత్రం అందజేశారు.రాజకీయ జోక్యం లేకుండా ఇటీవల ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి పారదర్శకంగా జరిగాయని,అదేవిధంగా రాష్ట్రంలో నూతనంగా మోడల్ ప్రైమరీ స్కూళ్ళను ఏర్పాటు చేయడంపై ఉపాధ్యాయులు సంతోషంగా ఉన్నారని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు పరిషా ్కరం చూపుతామని మంత్రి ఆయా నాయకులకు హామీ ఇచ్చారు.నాయకులకు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ..ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు చర్చల ద్వారా పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.ఎవరూ ఆందోళన పడాల్సిన పనిలేదన్నారు.ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఇకపై ఆయా జిల్లాల్లో జరిగే క్లస్టర్ సమావేశాలకు తప్పనిసరిగా హాజరవుతానని చెప్పారు.విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలతోపాటు నైతిక విలువలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలని,అంకితభావంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కొండూరు శ్రీనివాసరాజు,బొనిగెల హైమారావు,రాష్ట్ర క్రమశిక్షణా సంఘం ఛైర్మన్ చెరుకూరి సుభాష్‌చంద్రబోస్,రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి జె.శ్రీనివాసరావు,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎమ్.రెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కెఎల్‌యులో ప్రాజెక్టులు,స్టార్టప్‌ల పై విద్యార్థులకు అవగాహన

**తాడేపల్లి,ఆగష్టు 5,ప్రభాతవార్త :** కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో వై 24బ్యాచ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రాజెక్టులను, స్టార్టప్‌లను ఎలా రూపొందించుకోవాలనే అంశంపై ప్రముఖ వ్యాపార నిపుణురాలు ,బహుళ బ్రాండ్ల స్థాపకురాలు,మహిళా అభివృద్ధి కోచ్ స్వేత డి ఆర్యా ముఖ్యవక్తగా పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అన్ని ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు,స్టూడెంట్ యాక్టివిటి సెంటర్ (సాక్) సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉదయం, మధ్యాహ్నం రెండు భాగాలుగా నిర్వహించారు. సదస్సులో విద్యార్థులకు సృజనాత్మక ఆలోచనల నుండి సామాజికంగా ప్రభావవంతమైన వ్యాపార నమూనాల రూపకల్పన వరకు ప్రేరణను అందించింది.ఈ సందర్భంగా స్వేత డి ఆర్యా విద్యార్థులను ప్రేరేపించేలా తమ జీవిన ప్రయాణాన్ని,తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. తన కుటుంబంలో మహిళలు పనిచేయ కూడదన్న అభిప్రాయాన్ని ఎదుర్కొంటూ, గృహిణిగా 10ఏళ్ళు గడిపిన తర్వాత కూడా ఆమె తన సృజనాత్మకతను కోల్పోకుండా హెరిటేజ్ జ్యూవెలరీను రీమోడల్ చేయడం ద్వారా తన వ్యాపార ప్రయాణాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.ఆమె సా ్థపించిన మూడు బ్రాండ్లు రియాష్ ఫైన్ జ్యూవెల్స్,రియాష్ చాందీ,రియాష్ రిగాలియా వంటి పలు బ్రాండ్ల పేరులతో ఆమె వ్యాపారాలు విజయవంతంగా నడుస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరికి ఆలోచనలు వస్తాయి,కానీ వాటిని అమలు చేయడమే ముఖ్యమైందన్నారు. త్వరగా విజయాన్ని ఆశించకుండా వినియోగదారుల అవసరాల ను అర్థం చేసుకొని,పరిశోధన చేసి,స్థిరమైన వ్యాపార నమూనాను రూపొందిం చాలని ఆమె హితవు పలికారు. ఆమె ప్రసంగంలో ఆమె అభివృద్ధి ప్రయాణం,వ్యాపారంలో ఎదురైన సవాళ్ళు,సమాజానికి ఉపయోగ పడే విధంగా సమస్యలకు పరిష్కారాలు రూపుదిద్దుకోవడంప ప్రాముఖ్యతను చూపారు.కార్యక్రమాన్ని స్టూడెంటో ఆక్టివిటి సెంటర్ డైరెక్టర్ పి.సాయివిజయ్ వై-24బా ్యచ్ సోషల్ ఇంటర్న్‌షిప్ కార్యక్రమంలో భాగంగా విజయవంతంగా నిర్వహించినట్లు సాయి విజయ్ పేర్కొన్నారు.కార ్యక్రమానికి ప్రొఫెసర్ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏ.వి.ఎస్. ప్రసాద్,డాక్టర్ వెంకట్రామ్,డాక ్టర్ రాజశేఖర్,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

# కెఎల్ వర్సిటీలో మహిళా సిబ్బందికి అవగాహన సదస్సు

**తాడేపల్లి,ఆగష్టు5,ప్రభాతవార్త :** కెఎల్ యూనివర్సిటీ సిఎల్ఆర్ (కాంట్రాక్టు) మహిళా సిబ్బంది కోసం ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ టీమ్ డిజిటల్ పేమెంట్ల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సదసు ్సలో సామాన్య మహిళలకు సాంకేతిక మీడియా వాడుకలో,ఆన్‌లైన్‌ల సేవల విని యోగంలో,డిజిటల్ సాంకేతికతలో మహిళల భాగస్వామ్యం,ఆన్‌లైన్ భద్రత,డిజిటల్ సాధికారత సాధించడానికి ఎదురయ్యే సవాళ్ళను అధిగమించే మార్గాలు వంటి అంశాలపై చర్చించారు.



పరిజ్ఞానం,డిజిటల్ హక్కుల ప్రాముఖ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు పూర్వ విద్యార్థుల విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.సోని తెలిపారు.ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా మహిళల సామర్థ్యాన్ని పెంపొ ందించడం వలన మహిళలు దేశాభివృద్ధికి కీలకపాత్ర పోషిస్తారన్నారు. ముఖ్యంగా డిజిటల్ పేమెంట ్లు మహిళా సిబ్బందికి ఆధునిక కార్యాలయ పరిసరాల్లో,సోషల్ కార్యక్రమంలో వర్సిటీ ప్రొఫెసర్ వైస్ చాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు,డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ కనీ ్వనర్,అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రూత్ రమ్య,పూర్వవిద్యార్థుల విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.సోని,అలాగే ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ కో-కన్వీనర్ డాక్టర్ ఎన్.శ్రీలక్ష్మీ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

మంగళగిరి, ఆగస్టు 5, ప్రభాతవార్త జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) మంగళగిరి శాఖ ప్రతినిధులు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కోరికల దినాన్ని



పురస్కరించుకొని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర శాఖ పిలుపులో భాగంగా మంగళగిరి శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టులు తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, మంగళవారం వినతి పత్రాల సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత మంగళగిరి అంబేద్కర్ సెంటర్ నుండి ప్రదర్శనగా తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. డిప్యూటీ తహసిల్దార్ అంకారావుకు వినతి పత్రాన అందజేశారు. తాడేపల్లి తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సీతారామయ్యకు వినతి పత్రం అందజేశారు. అనంతరం యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఇకపై పాత అక్రిడేషన్ ల గడువును పొడిగించకుండా జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ లో జర్నలిస్ట్ యూనియన్లకు ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని తక్షణమే పునరుద్ధరించాలని తెలిపారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇస్తామన్న కూటమి ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలని కోరారు. విశ్రాంత పాత్రికేయులకు ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పాత్రికేయుల పింఛన్ పథకాన్ని ఏపీలోనూ అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే మంగళగిరి నియోజకవర్గ శాఖ అధ్యక్షులు జొన్న వెంకటేష్, కార్యదర్శి బత్తుల సాంబశివరావు, ఉపాధ్యక్షులు షేక్ సుభాని. సహాయ కార్యదర్శి మెడకాయల మస్తాన్ రావు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు తాడిబోయిన నాగేశ్వరరావు, సింహాద్రి శ్రీనివాసరెడ్డి, జిల్లా యూనియన్ నాయకులు కొండా అభిరామ్ కృష్ణారెడ్డి ఆర్గనైజింగ్ సెక్రెటరీ కటికల కమల్, కార్యవర్గ సభ్యులు చదలవాడ సాయి చంద్, రాయపూడి చిన్నబాబు, సందీప్, ప్రదీప్, యూనియన్ నాయకులు టి. రాంబాబు, వేముల రాంబాబు గండికోట దుర్గారావు, పల్లి ప్రకాష్ బాబు, గాజుల సురేష్, ఇంధనం నాగరాజు జర్నలిస్టులు సుబ్రహ్మణ్యం ఆరేపల్లి రాజు, అన్వర్ ఖాన్ సిరిబాబు. గండికోట సాయి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధి నివారణపై అవగాహన

**సత్తెనపల్లి టౌన్,ఆగస్టు 5,ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణంలోని ఆర్డిఓ ఆఫీస్ సమీపంలో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీలో భాగమైన పల్నాడు జిల్లా డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హ్ఐవి /ఎయిడ్స్ (దిశా) ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా లోని ఐసీటీసీ/పీపీటీసీటీ/డీసీఆర్సీ కౌన్సిలర్స్ ప్రతినెలా జిల్లా లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మొదటి మంగళవారం జరిగే ఆశా డే సందర్భంగా,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోలో జరిగిన ఆశాడే కార్యక్రమానికి ఐసీటీసీ కౌన్సిలర్. హాజరయ్యారుఈ కార్యక్రమంలో హ్ ఐ వి పరీక్ష ప్రాముఖ్యత గురించి మరియు హ్ ఐ వి వచ్చే మార్గాల



గురించి మరియు హ్ ఐ వి వచ్చిన తర్వాత అందించే చికిత్స గురించి సుఖవ్యాధుల గురించి, తల్లి నుంచి బిడ్డకు వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఏపీ సాక్స్ చేస్తున్నటువంటి వివిధ రకాల కార్యక్రమాల గురించి ఆశా వర్కర్స్ అందరికి కూడా అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ :ఆసియా జమీల , కౌన్సిలర్ :రఘునాధ్, ల్యాబ్ టెక్నీషియన్ :మహబూబ్ సుభాని , ఏ ఎన్ ఎమ్ లు, ఆశ సిబంది నర్సింగ్ సిబ్బంది ఇతర సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి ఆధ్వర్యంలో బాలింతలకు పండ్లు పంపిణీ

**సత్తెనపల్లిటౌన్,ఆగస్టు5,ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌లో మంగళవారం తల్లి పాల వార్షికోత్సవాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి ఆధ్వర్యంలో బాలింతలకు రొట్టె,పండ్లు పంపిణీ చేయట మైనది.అనంతరం డా.సుజాత తల్లిపాల యొక్క ఆవశ్యకతను బాలింతలకు వివరించారు. కార్యక్రమంలో హాస్పటల్ సూపరిండెంట్ డా.లక్ష్మణరావు ,లయన్స్ క్లబ్ అధ్యక్షులు బండ్లమూడి వీరాంజనేయులు, పొన్నెకంటి కిషోర్ బాబు,



పెద్దింటి వెంకటేశ్వర్లు,టి.భావన్నారాయణ, కె.రాజశేఖర్, బి.రోశయ్య,యం.రమేష్ బాబు, జి.శ్రీనివాసరావు,పి.రామకోటయ్య, కె.విష్ణువర్ధనరావు, టి.సీహెచ్. సాంబశివయ్య పాల్గొన్నారు.

# 9న పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ సహాయ కేంద్రం భవన నిర్మాణ భూమి పూజా కార్యక్రమం

**గుంటూరు విద్య,ఆగష్టు 5,ప్రభాతవార్త :** జ్ఞానాన్ని అందించే విద్య కులమతాలకు అతీతంగా అందరికీ అందాలన్న ఆశయంతో జీవించిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ పేరుతో ఆగష్టు 9వ తేది ఉదయం 7.48గంటలకు స్థానిక నల్లచెరువు 5/3వ అడ ్డరోడ్డు (సంపత్‌నగర్) పండిట్ ఉపాధ్యాయ సహాయ కేంద్రం భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దీన్ దయాళ్ ఉపాధ్యాయ సహాయ కేంద్రం



వ్యవస్థాపకులు కపిలవాయి బద్రీనారాయణ పేర్కొన్నారు.భూమి పూజా కార్యక్రమ గోడ ప్రతులను స్థానిక నగరంపాలెంలోని ప్రజ్ఞ పాఠశాల్లో ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (అపుస్మా) జిల్లా అధ్యక్షుడు నాయుడు చక్రనాగ్ ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బద్రి నారాయణ మాట్లాడుతూ కరోనా విపత్కర సమయంలో దీన్ దయాళ్ సహాయ కేంద్రం ఆధ్వర్యంలో వెయ్యిమందికి పైగా ప్రైవేట్ ఉపాధ్యాయులు అధ్యాపకులు,స్వచ్ఛంద సంస్థలు,దాతల సహకారంతో నిత్యవసరాలు ఆర్థిక చేయూత అందించినట్లు చెప్పారు.భూమి పూజా కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసస్వామి,ప్రైవేటు ఉపాధ్యాయ సంఘాలు అపుస్మా,అప్స నాయకులు,బైరేశెట్టి మల్లికార్జునరావు తదితరులు పాల్గొంటారని చెప్పారు.గోడ పత్రికల ఆవిష్కర కార్యక్రమంలో ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు మేడూరి రాజేంద్ర ప్రసాద్,నాయుడు కోటేశ్వరరావు,రాయసం కృష ్ణకిషోర్,మీరా షహిద్,విజయకుమార్,రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలలో అధికారుల తనిఖీలు

**నకరికల్లు, ఆగస్టు 5 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నకరికల్లులో మంగళవారం ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలను అధికారులు నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కే దేవదాసు వివరాలు తెలిపారు. తహశీల్దార్ కే పుల్లారావు వారి సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తనిఖీలలో వారు సోర్స్ ఆఫ్ సప్లై, స్టాక్ బోర్డు, స్టాక్ రిజిస్టరు పరిశీలించారు. ఎరువుల నిల్వలు, రైతులకు జారీ చేసే విక్రయ రశీదులు చూసారు. రైతులకు ఎమ్మార్పీ ధరకు మించి అమ్మితే ఎఫ్‌సిఒ 1985చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ పుల్లారావు హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్తు స్మార్ట్‌మీటర్లు రద్దు చేయాలంటూ ధర్నా


**కారంపూడి, ఆగస్టు 5 ప్రభాతవార్త:** స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, పెంచిన విద్యుత్తు ఛార్జీలను తగ్గించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ), రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కారంపూడి విద్యుత్తు సబ్‌స్టేషన్ వద్ద మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి షేక్ సైదా మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అదానీ, అంబానీలకు ఊడిగం చేస్తూ వారికి కావాల్సినవి దోచి పెట్టడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. అందులో భాగంగానే ఏపీలో కూటమి




ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో మోడీకి వత్తాసు పలుకుతూ రాష్ట్రమంతా స్మార్ట్ మీటర్లు బిగించాలని పన్నాగం పన్నారన్నారు. దీనివల్ల పేదలకు భారంగా మారుతుందన్నారు. జగన్ ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లు బిగిస్తే వాటిని పగులగొట్టండని నారా లోకేష్ అప్పట్లో పిలుపునిచ్చారన్నారు. తీరా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యుత్తు ఛార్జీలు పెంచడమే కాకుండా స్మార్ట్ మీటర్లను బిగించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఇలాంటి బూటకపు ప్రభుత్వాలను ప్రజలు నమ్మొద్దన్నారు. ఎన్నికలకు ముందు ఒక మాట, ఎన్నికల తర్వాత మరోమాట చెప్పే కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. తక్షణమే స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని వెనక్కి తీసుకోవాలని, పెంచిన విద్యుత్తు ఛార్జీలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు కూలీ సంఘం నాయకురాలు జక్కంపూడి పద్మ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లు బిగించడానికి పూనుకున్నప్పుడు కూటమి నాయకులు ధర్నాలు చేశారన్నారు. తీరా గెలిచాక విద్యుత్తు ఛార్జీలు పెంచడాన్ని స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని ప్రజలు వ్యతిరేకిసడ్తున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని వెంటనే విరమించుకోవాలన్నారు. ఈ ధర్నాలో సీపీఐ కారంపూడి మండల మాజీ సహాయ కార్యదర్శి కూరాకుల వెంకట శివయ్య, ఒప్పిచర్ల కార్యదర్శి ఇందూరు శ్రీనివాసరావు, కార్యదర్శి మేకపోతు చినకోటిరెడ్డి, కారంపూడి పట్టణ సహాయ కార్యదర్శి జింకల వెంకట కోటేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు నూనె వెంకటేశ్వర్లు, రైతు కూలీ సంఘం నాయకురాలు నరసమ్మ, లక్ష్మయ్య, వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడిలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన తహాశీల్దారు

**కారంపూడి, ఆగస్టు 5 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడిలో ఎరువుల దుకాణాలను సోమవారం మండల వ్యవసాయశాఖ అధికారితో కలిసి



కారంపూడి తహాశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. వాటితోపాటు లైసెన్స్, బిల్లు బుక్, స్టాక్ నిల్వలను ఆయన పరిశీలించారు. రైతులకు ఎరువుల కొరత సృష్టిస్తే సహించేది లేదని తహాశీల్దారు హెచ్చరించారు.

## ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మనోభావాలు కించపరచాలని చూస్తే ఊరుకునేది లేదు

### తెదేపా జిల్లా మైనార్టీ అధ్యక్షుడు అమీర్ అలీ


**పిడుగురాళ్ళ, ఆగస్టు 5 ప్రభాతవార్త :** గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ అహ్మద్‌ను మార్ఫింగ్ వీడియోలతో వైసీపీ నేతలు అభాసుపాలు చేయాలని చూస్తున్నారని, అహ్మద్ మనోభావాలను కించపరచాలని చూస్తే ఊరుకునేది లేదని టీడీపీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు అధ్యక్షుడు అమీర్ అలీ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 20 యేళ్లుగా టీడీపీ జెండా ఎగురలేదని, నసీర్ అహ్మద్ అఖండ విజయం



సాధించారని చెప్పారు. ఇది సహించలేని కొందరు నసీర్ అహ్మద్‌పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ ఆదరణలతో కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ గుంటూరు నగరాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. వైసీపీ నేతలు జీర్ణించుకోలేక సోషల్ మీడియా ద్వారా అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని మైనార్టీ వర్గాలన్నీ నసీర్ అహ్మద్‌కు అండగా ఉన్నాయని అమీర్ అలీ అన్నారు.

## ధనుంజయరావుకు నివాళులర్పించిన కూటమి నేతలు


**పిడుగురాళ్ల, ఆగస్టు 5 ప్రభాతవార్త :** పిడుగురాళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ పల్చూరి ధనుంజయరావు గుండెపోటుతో మంగళవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న కూటమి నేతలు ధనుంజయరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు పాండురంగ శ్రీనివాసరావు,



జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమీర్ అలీ, బీసీ సెల్ అధ్యక్షుడు వల్లెపు రామకృష్ణ, క్లస్టర్ ఇన్‌చార్జి వడ్డపల్లి సాంబశివరావు, టీడీపీ సీనియర్ నేత కోట హరి, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు నెకరికంటి శివ, సుతారు మల్లేశ్వరరావు, గోళ్ల కిరణ్, షేక్ సైదా, పణితి కాంతారావు, వెంకటేశ్వరరావు, చల్లగుళ్ల రూబెన్, బట్టికాల వెంకటేశ్వర్లు, జువ్వెనబోయిన రామారావు, జి కృష్ణ, సుబ్బారావు, పేతురు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**గురజాల, ఆగస్టు 5 ప్రభాతవార్త:** ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని శ్రామిక మహిళా కన్వీనర్ డి శివకుమారి అన్నారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీలో జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.



ఆశావర్కర్లపై పనిభార పెరిగిందని, ఏఎన్‌ఎంలు చేయాల్సిన డ్యూటీలు కూడా ఆశాల తోటి చేయిస్తున్నారని, ఆశా వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలని, కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, గ్రాడిటి అమలు చేయాలని, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మాడుగుల పీహెచ్‌సీ అధ్యక్షురాలిగా పి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిగా సుమతి, గురజాల పీహెచ్‌సీ అధ్యక్షురాలిగా సీత, ప్రధాన కార్యదర్శిగా పి జ్యోతి ఎన్నికయ్యారు. ఆశావర్కర్లు ఐక్యతతో మరిన్ని సౌకర్యాల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

## వాట్సప్ గవర్నెన్స్ పై అవగాహనా ర్యాలీ


**తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్5(ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలో వాట్సాప్ మనమిత్ర గవర్నమెంట్ అవేర్‌నెస్ ర్యాలీ



ఘనంగా నిర్వహించబడింది. మునిసిపల్ కార్యాలయం వద్ద చేపట్టిన ర్యాలీని మునిసిపల్ కమీషనర్ లక్ష్మీపతి ప్రారంభిం చారు. గాంధీచౌక్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో మునిసిపల్ ఉద్యోగులు, సిబ్బంది, మున్సిపల్ కమీషనర్, ఆర్ఓ, మున్సిపల్ సిబ్బంది, మేనేజర్, సచివాలయ సిబ్బంది, సీఓలు, మరియు ఆర్పీలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ప్రజల్లో అవగాహన పెంచే ఉద్దేశ్యంతో నిర్వహించిన ఈ ర్యాలీకి విశేష స్పందన లభించింది.

## సోమేపల్లి వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులు అర్పించిన మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట, ఆగస్టు5, ప్రభాతవార్త:** పట్టణంలోని సిఆర్‌కాలనీకి చెందిన వ్యాపారవేత్త సోమేపల్లి వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఎస్‌యంఎస్



షాదిఖానాలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు మర్రిరాజశేఖర్ పాల్గొని వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. రాజశేఖర్‌తోపాటు సోమేపల్లి వెంకటసుబ్బయ్య, సోమేపల్లి శ్రీనివాసరావు, నాయుడు రమేష్, పెంటేల నారాయణ మూర్తి, ఎవియం సుభాని, కొండెబోయిన ఆంజనేయులు, జాలాది సుబ్బారావు, కొండ్రగుంట రామకృష్ణ, దొప్పలపూడి అప్పారావులు పాల్గొని వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుమారుడు సోమేపల్లి సురేష్‌ను వారు పరామర్శించారు.

## మంత్రివర్గ సమావేశంలో ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల గురించి చర్చించాలి : యస్‌టియు రాష్ట్ర నాయకులు కె కోటేశ్వరరావు


**చిలకలూరిపేట, ఆగస్టు5, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 13నెలలు గడిచినా నేటికి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయలేదని యస్‌టియు రాష్ట్ర ఆర్థిక సంఘ కార్యదర్శి కె కోటేశ్వరరావు



అన్నారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన యస్‌టియు ప్రాంతీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం జరగనున్న మంత్రివర్గ క్యాబినెట్ సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల గురించి చర్చించాలని యస్‌టియు సంఘం డిమాండ్ చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలలో ఒకటి నెరవేర్చలేదని వారు తెలిపారు. జూన్‌నెలలో బదిలీలు జరిగిన 60వేల మంది పైగా ఉపాధ్యాయులకు నేటికి జీతాలు అందలేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి జీతాలు ఇప్పించేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. 12వ వేతన సవరణ సంఘం కమిటి చైర్మన్‌ని నియమించాలని ఈ లోగా 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, సంఘనాయకులు కె కోటేశ్వరరావు, వి జయప్రకాష్, షేక్ ముగ్దుల్‌భాషా, దుర్గా ప్రసాద్, జి కోటేశ్వరరావు, సతీష్‌కుమార్, బొంతా రవి, మస్తాన్‌వలి, చావల మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి ప్రక్కన ఉన్న సంజీవనగర్ ప్రాంతంలో ప్రధాన కాలువ పూడికతీత


చిలకలూరిపేట, ఆగస్టు5, ప్రభాతవార్త: మాజీమంత్రి, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి ఆదేశాల మేరకు మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు



సూచనలతో మంగళవారం సంజీవ నగర్, జాతీయ రహదారి మధ్యలో ఉన్న డ్రైనేజీ కాలువలో పూడికతీతను తీసివేసే కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ పూడికతీత కార్యక్రమాన్ని కాంట్రాక్టర్ కోస్టల్ ఇన్‌ఫ్రా వారు చేపట్టారు. గత 20 సంవత్సరాలనుండి పేరుకు పోయిన పూడికను తీసివేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పూడిక పూర్తిగా తీస్తే సంజీవనగర్ వాసులకు వర్షం వచ్చినప్పుడు ఇళ్లలోకి నీరుపోయే ప్రమాదం నుంచి బయటపడినట్లు అవుతుంది. ఇది గమనించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి యుద్ధప్రాతి పదికన ఈ పనులు చేపట్టాలని కాంట్రాక్టర్లను ఆదేశించడంతో మంగళవారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.


## జాతీయ ఫాస్టర్స్ ఫెలోషిప్ జాతీయ సహాయ కార్యదర్శిగా నందమూరి క్రిష్టర్ ఎన్నిక

**చిలకలూరిపేట, ఆగస్టు5, ప్రభాతవార్త:** జాతీయ ఫాస్టర్స్ ఫెలోషిప్ జాతీయ సహాయ కార్యదర్శిగా నందమూరి క్రిష్టర్ ఎన్నికయ్యారు. కోనసీమ జిల్లా తాపేశ్వరంలో శనివారం జరిగిన జాతీయస్థాయి ఫాస్టర్ల సమావేశంలో చిలకలూరిపేట శాంతి నిలయం అధినేత, రాష్ట్ర ఫాస్టర్స్ ఫెలోషిప్ అదనపు కార్యదర్శి, పల్నాడుజిల్లా అధ్యక్షులు బ్రదర్ నందమూరి క్రిష్టర్‌ను జాతీయ సహాయకార్యదర్శిగా ఎన్నుకున్నారు. 17 రాష్ట్రాల ప్రతినిధులు సభ్యులుగా ఉన్న ఈ ఫెలోషిప్‌కు క్రిష్టర్‌ను ఎన్నుకోవడం పట్ల పల్నాడుజిల్లాలోని ఫాస్టర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజులలో దేశవ్యాప్తంగా క్రైస్తవ సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని నందమూరి క్రిష్టర్ ఈ సందర్భంగా తెలిపారు.



## అక్రిడేషన్లను పొడిగించవద్దు : కొల్లూరు జర్నలిస్టు యూనియన్

**కొల్లూరు, ఆగస్టు 5 (ప్రభాతవార్త) :** ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఆదేశాల మేరకు కొల్లూరు జర్నలిస్టులు ఆధ్వర్యంలో వెంటనే అక్రిడేషన్లను జారీ చేయాలని జర్నలిస్టుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఇప్పటికైనా ప్రభుత్వం అక్రిడేషన్లను పొడిగించుకోకుండా ఇవ్వాలని మంగళవారం కొల్లూరు జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లుకు వినతిపత్రాన్ని అందజేశారు.



# చంద్రబాబు,జగన్‌కు మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు తెలుసుకోవాలి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఆగస్టు5, ప్రభాతవార్త: నాణ్యమైన మద్యాన్ని తక్కువ ధరకు మాత్రమే రాష్ట్రంలో అమ్మాలని, ప్రజల ఆరోగ్యం కంటే ప్రభుత్వానికి ఏది ముఖ్యంకాదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్మోహమాటంగా చెప్పారని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు పోయినా పరవాలేదు వారితో విషపూరిత మద్యం తాగించినా ఖజానా నింపండి అని తన పార్టీవారిని, అధికారులను పీడించి రూ 3,700 కోట్లు జగన్ కొల్లగొట్టాడని అన్నారు. చంద్రబాబుది ప్రజల హితం కోరే స్వభావమైతే, జగన్‌ది స్వార్దపూరిత నిరంకుశ విధానమని అన్నారు. ఈ ఇద్దరి మధ్యఉన్న వ్యత్యాసాలను ప్రజలు అర్ధం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. మద్యం పాలసీ అంటే కేవలం ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలా చేసే ముఖ్యమంత్రులకు భిన్నంగా చంద్రబాబు సెప్టెంబర్ 1 నుంచి నూతన మద్యం విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయనునండటం నిజంగా గర్వించదగిన విషయమని అన్నారు. జగన్ హయంలో ఎపి మద్యం ఆదాయం పొరుగు రాష్ట్రాలకు వెళితే, ఇప్పుడు పొరుగా రాష్ట్రాల మద్యం ఆదాయం తగ్గటం చంద్రబాబు మద్యం పాలసీలో ప్రవేశపెట్టిన సంస్కరణల ప్రభావమేనని ప్రత్తిపాటి తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో రూ100 మందుసీసా ఉందా, రూ200 సీసా ఉందా, రూ 300 మందు ఉందా అని అడిగే పరిస్దితి. దానికోపేరు, బ్రాండ్, నాణ్యతా ప్రమాణాల నిర్ధారణ లేబుల్స్ ఏమి ఉండేవికావు. కొత్త సీసాలో సరికొత్తగా తయారుచేసిన రంగురంగుల విషపు ద్రావణం మాత్రమే మద్యంగా ఉండేది. మరిప్పుడు మద్యపాన ప్రియులకు నచ్చిన బ్రాండ్స్, తక్కువ ధరలలో ప్రధానమైన లిక్కర్ కంపెనీల మద్యం మాత్రమే అమ్ముతున్నారు. అలాంటి దానిలోకూడా ఇంకా ఆల్కహాల్ శాతం తక్కువ ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి నిన్నటి సమీక్షలో చెప్పడం, ప్రజల ఆరోగ్యరక్షణపై ఆయనకున్న నిఖార్సైన నిబద్ధతకు నిదర్శనమని ప్రత్తిపాటి వివరించారు.



**జగన్ మద్యంస్కామ్ – భోఫార్స్ స్కాం కంటే ప్రమాదకరమైనది** జగన్ మద్యం స్కామ్, భోఫార్స్ స్కామ్ కంటే ప్రమాదకరమైనదని ప్రత్తిపాటి తెలిపారు. నాడు భోఫార్స్ విమానాల కొనుగోలులో అవినీతికి పాల్పడినందున దేశభద్రత, ప్రజల రక్షణకు ఎలాగైతే కనిపించని ప్రమాదం వాటిల్లిందో, అంతకు 100రెట్లు ప్రభావం జగన్ మద్యం స్కామ్‌వల్ల రాష్ట్ర ప్రజానీకం అను భవిస్తుంది. ప్రజల ప్రాణాలే పెట్టుబడిగా పెట్టి వైసిపి ప్రభుత్వం యధేచ్ఛగా విషపూరిత మద్యం అమ్మకాలు సాగించింది. బలహీనులైన మందుబాబుల ప్రాణాలతో చెలగాటమాడి వైసిపి నేతలు వేలకోట్లు కొల్లగొట్టారు. అటువంటి పాపాల బారాన్ని నేడు రాష్ట్రంలోని జైళ్లుకూడా మోయలేని పరిస్దితులలో ఉన్నాయి. క్రిమినల్ మనస్తత్వం ఉన్న జగన్ ముఖ్యమంత్రి స్దానంలో ఉండటమే రాష్ట్రంలో గత ఐదేళ్లలో జరిగిన అనర్ధాలు, అకృత్యాలకు కారణమని అన్నారు. మద్యం సహా ఇసుక, ల్యాండ్, శ్యాండ్, సిలికా, క్వార్జ్, ఆఖరికి మట్టి సహా ప్రకృతి సంపదను, ప్రజల, ప్రభుత్వ ఆస్దులను యధేచ్ఛగా దోచేసిన జగన్ అయన పార్టీ నేతలు ఇప్పటికి చింతచచ్చినా పులుసు చావలేదు అన్నట్లే మాట్లాడుతున్నారని అన్నారు. లిక్కర్‌స్కామే లేదన్నట్లు, మద్యం అమ్మకాలలో తామేతప్పు చేయనట్లు, తమకేమి తెలియనట్లే బుకాయించడం గుండెల తీసిన జగన్‌బంట్లుకే సాధ్యమని అన్నారు. చంద్రబాబు నిజంగా కక్ష్యసాధింపులకు పాల్పడితే, వైసిపి నేతలు రోడ్లపై కాదుకదా, ఇళ్లలో కూడా ప్రశాంతంగా ఉండలేదని ప్రత్తిపాటి తెలిపారు. కీలెరిగి వాతపెట్టే కూటమి ప్రభుత్వంలో తమ ఆటలు సాగవని, బలప్రదర్శనలు కుదరవని, కుట్ర రాజకీయాలు పనిచేయవని జగన్, వైసిపి నేతలు గ్రహించాలన్నారు.

**తాము అమాయకులమనే నోళ్లన్ని జైలుగోడలలో మూతబడతాయి**

మద్యం కుంభకోణం గుట్టమట్లు బయటపడుతున్నా, నిందుతులు ఒక్కొక్కరు పట్టుబడుతున్నా, ప్రజల రక్తాన్ని పీల్చి దోచి, దాచిన నోట్లకట్లలు కళ్లమందు కనిపిస్తున్నా, సిట్ విచారణలో రోజుకో కుట్ర కోణం వెలుగుచూస్తున్నా, ఇంకా నిస్సిగ్గుగా తమకేపాపం తెలియదన్నట్లు మీడియా ముందు వేషాలు వేస్తున్నవారితోపాటు, తాము అమాయకులం, సచ్చీలులం, తమపై పాలకులు కక్షసాధింపులకు పాల్పడు తున్నారంటున్న వైసిపి నేతల మురికినోళ్లు జైలుగోడల మధ్యకు చేరాక మూతపడతా యని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

## అదనపు విద్యుత్తుఛార్జీల భారం తగ్గించాలంటూ ప్రజాసంఘాల ధర్నా

**తెనాలి టౌన్ ఆగస్ట్5(ప్రభాతవార్త):** అదనపు విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలపై భారం మోపడాన్ని నిరసిస్తూ, సీఐటీయు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో, పట్టణంలోని చెంచుపేట లో విద్యుత్ వినియోగ దారుల ప్రజా



వేదిక ఆధ్వర్యంలో, విద్యుత్ డిఈఈ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో జిల్లా ప్రజాఐక్య వేదిక నాయకులు ఎన్.భావన్నారాయణ మాట్లాడుతూ పాలకులు విద్యుత్ చార్జీలు పెంచుట లేదని చెబుతున్నారు అని వాస్తవానికి ఆ భారం ప్రజలు అనుభవిస్తూ వున్నారని తెలిపారు యెప్పుడో గడిచిన కాలానికి ఇప్పుడు అదనపు చార్జీలు వసూలు యేలా చేస్తారని ప్రశ్నించారు. వైసీపీ టిడిపి, జనసేన, బీజేపీ ఒకరిని ఒకరు విమర్శించు కోవడం తప్ప ప్రజల మీద భారాలు వేయడం లో తేడా యేమీ తేడా వుండదు అని చెప్పారు అదాని, షిర్డీ సాయి కంపెనీ ల తో వైసీపీ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను యెందుకు కూటమి ప్రభుత్వం రద్దు చేయడం లేదని విమర్శించారు గత ఒప్పందం వలన ఇప్పుడు భారాలు మోపుతున్నామనీ చెప్పారు. ఇది ఒకర్దో, లేక ఇద్దరు నాయకుల సమస్య కాదని ప్రజలందరి, సమస్య అని చెప్పారు ప్రజలు పెద్దయెత్తున కదిలిస్తే పాలకులు దిగి వస్తారని తెలిపారు .సీఐటీయూ జిల్లా కార్యదర్శి కేబీ.ప్రసాద్ మాట్లాడుతూ రాజకీయ అభిప్రాయాలు తో సంబంధం లేకుండా విద్యుత్ వినియోగ దారుల ప్రజాఐక్య వేదిక రాష్ట్ర స్థాయిలో ఏర్పడిందని, ఆ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఆగస్ట్ మూడోతేదీ సదస్సు నేడు ధర్నా కార్యక్రమం చేపట్టామని చెప్పారు స్మార్ట్ మీటర్ లు మరియు ట్రూ అప్ చార్జీలు ఎఫ్పీపిపిసీఏ చార్జీల భారాలు రద్దు చేయాలని ముఖ్యమంత్రి కి ప్రజలు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమం వుంటుందని, అలాగే బంద్ కార్యక్రమం వుంటుందని చెప్పారు. స్మార్ట్ మీటర్లు బిగించిన ఇళ్లలో ప్రజల అవస్థలు వర్ణనాతీతం అని చెప్పారు. అప్పులు తెచ్చి కట్టినా బిల్లులకే సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు చిన్న చిన్న వ్యాపారులు దివాలా తీస్తున్నారు అని చెప్పారు కొంత మంది వ్యాపారులు మాని వేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వ కాలంలో మూడు వేలకోట్లు ట్రూ అప్ చార్జీలు ప్రజలు చెల్లించారని, ఆ భారం తప్పింది అని ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఇంత లోనే మరో పన్నెండు వేల కోట్ల రూపాయలు ట్రూ అప్ చార్జీల వసూలు కోసం రంగం సిద్ధం చేస్తున్నారు అని చెప్పారు రెండువేల సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి ఏపిఎస్ఈబీ ని ముక్కలు చేసి ఆరుకొత్త కంపెనీలు యేర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. వాటిని అజమాయిషీ చేయుట కు ఏపిఈఆర్సీ యేర్పాటు చేశారని, ఆ ఆదేశాల మేరకు డిస్కమ్ లు గత పది సంవత్సరాలుగా ట్రూ అప్ ఎఫ్పిపిసీఏ చార్జెస్ అదనంగా వసూలు చేస్తున్నారని తెలిపారు కేంద్రం అడుగుజాడ లలో ప్రయాణం ఆపి ప్రజల బాధలను రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకోవాలి అని కోరారు. తదనంతరం ఏడిఈ అశోక్ బాబు కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్.హుస్సేన్ వలి, జెవివి నాయకులు అహ్మద్ హుస్సేన్, బుద్ధిస్ట్ సొసైటీ రాష్ట్ర నాయకులు వై.అశోక్ కుమార్, ముఠా కార్మిక సంఘం నాయకులు జీవీ. సుబ్బయ్య, సీహెచ్. శేషగిరి రావు, కే.శ్రీనివాన రావు, చిన వెంకటరావు, మోహన్, చిన్ని పోస్టల్ నాయకులు పి.జోనేష్ ఆర్టీసీ రిటైర్డ్ నాయకులు కే.శంకరరావు ,ఎస్. సుబ్రహ్మణ్యం, ఎం.ఆదినారాయణ, భవన నిర్మాణ సంఘం నాయకులు నాని, చిన్ని రవికుమార్, వి.లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతో వ్యాధి నిరోధక శక్తి పెంపు


**కొల్లూరు, ఆగస్టు 5 (ప్రభాతవార్త) :** పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు పడితే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని కొల్లూరు, దోనేపూడి సెక్టార్ల సూపర్‌వైజర్లు రజనీ, ఫజరున్నీసాలు తెలిపారు. మంగళవారం పెసర్లంక, జువ్వపాలెం, అంగన్‌వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సమావేశంలో సూపర్‌వైజర్లు రజని, ఫజరున్నీసాలు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు పట్టడం వలన తల్లిపాల ఉత్పత్తి ప్రక్రియ వేగ వంతం అవుతుందన్నారు. తల్లిపాలు త్రాగే పిల్లలలో శారీరక, మానసిక వికాసం ఎక్కువగా ఉంటుందన్నారు. బిడ్డకు టీకాలు ఇప్పించినప్పుడు



తల్లికి లేదా శిశువుకు జ్వరం వచ్చినప్పుడు కూడా తల్లిపాలు పటిటంచవచ్చునన్నారు. బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా తల్లులకు రొమ్ము క్యాన్సర్ నిరోధకంగా పని చేస్తుందన్నారు. తల్లి పసుపు రంగులోని చిక్కటి పాటు (ముర్రుపాలు) బిడ్డకు అమృతం లాంటివన్నారు. ముందుగా ఆయా గ్రామాలలో అంగన్‌వాడీలు, వైద్య సిబ్బంది, ఫ్లకాడ్స్, బ్యానర్లు ప్రదర్శిస్తూ తల్లిపాలు ముద్దు–డబ్బా పాలు వద్దు అనే నినాదంతో ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కాశీ విశాలాక్షి, నిర్మలాజ్యోతి, నాంచారమ్మ, బాలత్రిపుర సుందరి, సుష్మశ్రీ, ఆశా కార్యకర్తలు, గర్భవతులు తల్లులు పాల్గొన్నారు.

## మద్దిరాల, పోతవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది


చిలకలూరిపేట, ఆగస్టు5, ప్రభాత వార్త: మండలంలోని మద్దిరాల, పోతవరం గ్రామాలలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అధికారులు పొలం



పిలుస్తోంది కార్యక్రమం మంగళ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్దానిక వ్యవసాయ శాఖ విస్తరణాధికారి ఎస్ ప్రవీణ్ పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధానమంత్రి పసల్‌భీమా యోజన పధకం ఆగస్టు 15వరకు పొడిగించడం జరిగిందని, కంది, వరి, ఎర్ర మిరిప వేయు రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్నదాత సుఖీభవ పధకానికి అర్హత ఉండి లబ్దిపొందని యెడల గ్రీవెన్స్ పెట్టుకునే సౌకర్యం ఉందని, రైతు సేవా కేంద్రంలో సిబ్బందిని సంప్రదించి ధరఖాస్తు చేసుకోవచ్చు నని తెలిపారు. ప్రస్తుతం పంట కార్యక్రమం ప్రారంభమైనందున అపరాలు, ప్రత్తి, ఇతర పంటలు వేసిన రైతులందరూ పంట నమోదు చేసుకోవాలని కోరారు. పంట నమోదు చేయించు కున్నప్పుడే ప్రభుత్వ పధకాలకు, ప్రభుత్వమిచ్చే మద్దతు ధరలకు అర్హులవుతారని తెలిపారు. కౌలు రైతులు కూడా గుర్తింపు కార్డును పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసేవా కేంద్ర సిబ్బంది నాగసాయి హర్ష, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**పొన్నూరు, ఆగస్టు 5,ప్రభాతవార్త:** జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా కూటమి ప్రభుత్వం చొరవ చూపాలని




ఎపియుడబ్ల్యుజె సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులందరికీ సత్వరమే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని, తదితర సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను అందజేశారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ దుర్గారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎంబిఎం షరీఫ్, కార్యదర్శి జి.ఎల్.ప్రసాద్, జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.

## వరి వెదసాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

### -మండల వ్యవసాయ విస్తరణాధికారి శ్రీకాంత్

**పొన్నూరు, ఆగస్టు 5,ప్రభాతవార్త:** రైతులు వ్యవసాయంలో ఖర్చులు తగ్గించుకునే విధంగా ఆలోచన చేయాలని మండల వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్ సూచించారు. మండల పరిధిలోని



ఉప్పరపాలెం, సీతారామపురం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు వరివెద సాగు చేసిన పొలంలో 20–25రోజుల పైరుకు కలుపు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. గడ్డిజాతి ఊద మొక్కల కలుపు నివారణకు బెస్ ఫైరిబాక్ సోడియం 10శాతం ఎకరాకు 100మి.లీ.పిచికారి చేయాలన్నారు. వెడల్పాకు మొక్కల కలుపు నివారణకు 2–4డి సోడియం సాల్ట్ 80శాతం ఫర్నాక్సోన్ ఎకరాకు 400గ్రాములు, మెట్ సల్ఫ్యూరాన్ మిథైల్, క్లోరిమ్యూరాన్ ఎకరాకు 8గ్రాములు పిచికారి చేయాలన్నారు. భూమిలో తగినంత తేమ వున్నప్పుడే కలుపు మందు పిచికారి చేయాలని సూచించారు. కౌలు రైతులు తప్పనిసరిగా సీసీఆర్సీ కార్డులు తమ గ్రామ వీఆర్వో నుండి తీసుకోవాలన్నారు. ప్రతి రైతు సేవా కేంద్రంలో యూరియా ఇండిండెంట్ పెట్టామన్నారు. త్వరలో యూరియా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామపురం సర్పంచి చుండి పద్మావతి, ఖగ్గా వెంకట నరసయ్య, వ్యవసాయ విస్తరణాధికారి డి.యామిని, గ్రామ వ్యవసాయ సహాయకులు బి.ప్రీతి, బి.తేజస్విని, ఎంపిఈఓ సింహాద్రి సురేష్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

# చిరంజీవి బర్త్‌డే 22న 'త్రిబాణధారి బార్బరిక్' విడుదల



మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా ఆగస్ట్ 22న మా 'త్రిబాణధారి బార్బరిక్ ' చిత్రాన్ని విడుదల చేస్తుండటం ఆనందంగా ఉంది.. రిలీజ్ డేట్ ప్రెస్ మీట్‌లో ప్రముఖ నటుడు సత్య రాజ్‌స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద విజయ్ పాల్ రెడ్డి అడిదెల నిర్మిస్తున్న చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. ఈ మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించారు. పాన్ ఇండియన్ యాక్టర్ సత్య రాజ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ చిత్రంలో వశిష్ట ఎన్ సింహా, సత్యం రాజేష్, ఉదయభాను, క్రాంతి కిరణ్, సాంచీ రాయ్ వంటి వారు ప్రధాన పాత్రల్ని పోషించారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఈ క్రమంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో..

సత్య రాజ్ మాట్లాడుతూ,త్రిబాణధారి బార్బరిక్ సినిమాలో పని చేసినందుకు ఆనందంగా ఉంది. మేమంతా కూడా మాదే మెయిన్ పాత్ర అని చెప్పుకోవచ్చు. కానీ ఇందులో కథే మెయిన్ హీరో. డైరెక్టర్ మోహన్, నిర్మాత విజయ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాజేష్ వీళ్లే అసలైన బాణాలు. ఈశ్వర్ గారు నాతో డ్యాన్స్ చేయించారు. రమేష్ మా అందరినీ అద్భుతంగా చూపించారు. డబ్బింగ్ చెప్పేటప్పుడు ఇతర సీన్లను కూడా అడిగి చూశాను. కెమెరా యాంగిల్‌తోనే సస్పెన్స్‌ను క్రియేట్ చేశారు. అలా దర్శకుడు, కెమెరామెన్ కలిసి అద్భుతం చేశారు. 70 ఏళ్లు దాటినా కూడా నేను కొత్త కొత్త పాత్రల్ని చేయాలని అనుకుంటున్నాను. రెగ్యులర్ పాత్రల్ని కాకుండా 'బార్బరిక్' లాంటి కొత్త పాత్రల్ని మరిన్ని చేయాలని అనుకుంటున్నాను. నా డియర్ ఫ్రెండ్ మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే సందర్భంగా ఆగస్ట్ 22న ఈ చిత్రం విడుదల కాబోతోంది. చిరంజీవి కంప్లీట్ యాక్టర్. ఆయన గొప్ప నటుడు, డ్యాన్సర్, అద్భుతమైన వ్యక్తి. మా మూవీ ఆయన పుట్టిన రోజున రిలీజ్ అవుతుండటం ఆనందంగా ఉంది అని అన్నారు. ఉదయ భాను మాట్లాడుతూ నేనేమీ సినిమాలకు దూరంగా ఉండలేదు. నాకు నచ్చిన పాత్రలు వస్తేనే నటిస్తున్నాను. ఆర్టిస్టులకు ఉండే ఆకలిని తీర్చే పాత్రలో ప్రస్తుతం నటించాను. 'బార్బరిక్'చిత్రంలో ఓ ఛాలెంజింగ్ పాత్రను మోహన్ గారు నాకు ఇచ్చారు. ప్రతీ పాత్రను నేను ప్రాణం పెట్టి పోషిస్తాను. నాకు రాజేష్ మంచి స్నేహితుడు. ఆయన ఏ ప్రాజెక్ట్ చేస్తున్నా కూడా నన్ను కన్విన్స్ చేస్తుంటారు. మోహన్ నెరేట్ చేసినప్పుడు ఆ కథ, ప్రతీ సీన్ నా కంటికి కనిపించింది. మన భాషలో ఇలాంటి చిత్రాలెందుకు రావు? అని అంతా అంటుంటారు. అలాంటి వారిని ఆశ్చర్యపరిచేలా మా చిత్రం ఉంటుంది. విజయ్ పాల్ గారు చాలా ప్యాషనేట్ ప్రొడ్యూసర్. ఇలాంటి నిర్మాతలకు సక్సెస్ వస్తే ఇంకెంతో మందిని పైకి తీసుకు వస్తారు. వశిష్ట చాలా మంచి వ్యక్తి. క్రాంతి ఎనర్జీ నెక్ట్స్ లెవెల్లో ఉంటుంది. సాంచీ, మేఘన అందరం కలిసి ఎంతో సరదాగా షూటింగ్ చేశాం. రమేష్ మా అందరినీ చక్కగా చూపించారు. సత్య రాజ్‌తో పని చేయడం మా అదృష్టం. ఆయన ఎంతో ఒదిగి ఉంటారు. ఆయన్నుంచి మేమంతా ఎంతో నేర్చుకున్నాం. ఈ చిత్రం అందరికీ కన్నుల పండువగా ఉంటుంది. అందరూ చూసి ఆదరించండి అని అన్నారు.

వశిష్ట ఎన్ సింహా మాట్లాడుతూ,'త్రిబాణధారి బార్బరిక్' నాకెంతో ప్రత్యేకం. మోహన్ చెప్పిన కథ విన్నప్పుడే టైటిల్ చాలా కొత్తగా అనిపించింది. కథ, స్క్రీన్ ప్లే చాలా బాగా అనిపించింది. ఇది చిన్న సినిమా అని మోహన్ నాకు ఓ కథ చెప్పారు. కానీ సెట్ మీదకు వచ్చిన తరువాత ఇది చిన్న సినిమా కాదని నాకు అర్థమైంది. ఇంత మంచి చిత్రాన్ని ఇచ్చిన మోహన్‌కి థాంక్స్. ఇలాంటి చిత్రాలు అరుదుగా వస్తుంటాయి. నన్ను ఈ మూవీలో చాలా కొత్తగా చూపించారు. ఇందులో ప్రతీ పాత్ర అద్భుతంగా ఉంటుంది. ఈ సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది. విజయ్ చాలా ప్యాషనేట్ ప్రొడ్యూసర్. సత్య రాజ్ గారితో పని చేయడం ఆనందంగా ఉంది. ఉదయ భాను ఆరా నెక్ట్స్ లెవెల్. క్రాంతి, సాంచీ, మేఘన, కార్తికేయ అందరూ అద్భుతంగా నటించారు. ఈశ్వర్ కొరియోగ్రఫీ చాలాకొత్తగా ఉంటుంది. కెమెరామెన్ రమేష్ పని రాక్షసులు. నేను చిరంజీవి అభిమానిని. ఆయన బర్త్ డే సందర్భంగా ఆగస్ట్ 22న ఈ చిత్రం విడుదల కాబోతోంది. అందరూ చూడండి అని అన్నారు..ప్రొడ్యూసర్ విజయ్ పాల్ రెడ్డి అడిదెల మాట్లాడుతూ మా 'బార్బరిక్' చిత్రం ఆగస్ట్ 22న రాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేయండి

## ఆడియన్స్ థ్రిల్‌అయ్యే సినిమా 'బకాసుర రెస్టారెంట్'



యమలీల, ఘటోత్కచుడులా తరహాలో ఆడియన్స్‌ను థ్రిల్ ఫీలయ్యే సినిమా 'బకాసుర రెస్టారెంట్: దర్శకుడు ఎస్‌జే శివ

'బకాసుర రెస్టారెంట్' అనేది ఇదొకకొత్తజానర్‌తోపాటు కమర్షియల్ ఎక్స్‌పర్‌మెంట్. ఇంతకు ముందు వచ్చిన యమలీల,ఘటోత్కచుడులాఆడియన్స్ థ్రిల్లింగ్‌గా ఫీలయ్యే కథ ఇది. ఇలాంటి కొత్త కథలనే జనాలు ఆదరిస్తారనే నమ్మకం వుంది. మన జీవితంలోకి ఓ తిండిబోతు దెయ్యం వస్తే ఆ తిప్పలు ఎలా ఉంటాయి అనేది కథ. సినిమా మొత్తం కంప్లీట్ ప్యాకేజీలా ఉంటుంది. హారర్ థ్రిల్లర్,కామెడీ, ఎమోషన్ అన్నీ ఉంటాయిఖి అంటున్నారు దర్శకుడు ఎస్‌జే శివ. ఆయన దర్శకత్వంలో కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్', ఈచిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్షమయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఆగస్టు 8న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమోతుంది. ఈ సందర్భంగా దర్శకుడు ఎస్‌జే శివతో జరిపిన ఇంటర్వ్యూ ఇది.

**బకాసుర రెస్టారెంట్ ఎలాంటి కథాంశం ?**

బకాసుర ఎంటర్‌టైన్‌మెంట్ అనేది ఒక హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్. ఇప్పటి వరకు తెలుగులో చాలా జోనర్‌లు వచ్చాయి. ఇదొక కొత్త జోనర్. మా సినిమాతోనే ఇంట్రడ్యూస్ చేస్తున్నాం. ఇదొక తిండిబోతు కథ. దానిని నుంచి వచ్చే కామెడీ కాబట్టి హంగర్ కామెడీ అంటున్నాం. ఫైనల్‌గా ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడమే మా లక్ష్యం.

**ఈ సినిమాలో హీరోగా కమెడియన్ ప్రవీణ్‌ను తీసుకోవడానికి కారణం ఏమిటి?**

మొదట వేరే హీరోలతో డిస్కస్ చేశాం. కానీ అందరూ సోలో హీరో కథలైతే చేస్తాం అన్నారు. కానీ ఈ కథ అలాంటిది కాదు. ఆ సమయంలోనే ప్రవీణ్ కూడా హీరోగా ఇంట్రడ్యూస్ అయ్యే ప్లానింగ్‌లో వున్నాడని తెలిసి ఆయన్నీ కలిశాం.ఐదుగురు బ్యాచిలర్స్ మధ్య జరిగే కామెడీ కథ ఇది. ఇక ఈ కథ వినగానే ప్రవీణ్ ఈ సినిమాకు కథే హీరో.. తప్పకుండా మనం చేద్దా అన్నాడు.

**ఇది బకాసుర రెస్టారెంట్‌లో జరిగే కథనా?** రెస్టారెంట్ పెట్టడమే కథ. రెస్టారెంట్ పెట్టాలని కలలు కనే ఓ యువకుడి కథ ఇది. ఈ అంశానికి హారర్, థ్రిల్లింగ్, ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్ అంశాలు జోడించాం. ఇదొక క్లీన్ కామెడీ.. అందరూ ఫ్యామిలీతో కలిసి చూడదగ్గ చిత్రమిది. **ఇదొక కొత్త జానర్.. ఎక్స్‌పెరిమెంట్ అనుకోవచ్చా?**

నిజమే ఇదొక కొత్తజానర్‌తో పాటు కమర్షియల్ ఎక్స్‌పర్‌మెంట్ అనుకోవచ్చు. **మీ తొలి సినిమా అనుభవం ఎలా ఉంది?**

సినిమా తీయడం చాలా టఫ్.. ఇక్కడ సినిమా బిజినెస్‌లో ఎవరైనా కథ ఏమిటి? ఎలా ఉండబోతుంది? అని అడగటం లేదు. ప్యాడింగ్ ఎవరు? ఎంత పెట్టారు? ఎంత ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు అని అడుగుతున్నారు. సినిమా అనేది ఎంటర్‌టైన్‌మెంట్ కానీ దాని గురించి తప్ప అన్నీ అడుగుతున్నారు.

**భవిష్యత్‌లో ఎలాంటి సినిమాలను తీస్తారు?** నాకు విఠలాచార్య లాంటి సినిమాలు అంటే ఇష్టం.

**మీ తదుపరి చిత్రం కూడా మీ బ్యానర్‌లోనే చేస్తారం?** మా ఎస్‌జే బ్యానర్‌లో కొత్త దర్శకులకు మాత్రమే అవకాశం. సో.. నా తదుపరి చిత్రం ఇందులో ఉండదు. ఈ బ్యానర్‌లో వరుసగా సినిమాలు చేస్తాం. **దర్శకుడిగా మీ లక్ష్యం ఏమిటి?**


చాలా తక్కువ వర్కింగ్‌డేస్‌లో సినిమాలు చేయడం అంటే ఇష్టం.. అప్పుడూ అందరూ బాగుంటారు. మా బకాసుర రెస్లారెంట్ ఐదు కోట్ల రూపాయాలతో తీసిన 12 కోట్ల రూపాయాల అవుట్‌పుట్ కనిపిస్తుంది.

## 'ప్రేమలో రెండోసారి' లిరికల్ సాంగ్ రిలీజ్



బి.వేణుగోపాలస్వామి. చార్టెడ్ అకౌంటెంట్ . చేతుల మీదుగా 'ప్రేమలో రెండోసారి' లిరికల్ వీడియో విడుదల.సాకేరామయ్య సమర్పణలో సిద్ద క్రియేషన్ బ్యానర్‌లోసత్యమార్క దర్శకత్వంలో, ప్రొడ్యూసర్ సాకే నీరజ లక్ష్మీ నిర్మిస్తున్న చిత్రం 'ప్రేమలో రెండోసారి'. ఈ చిత్రానికి సంబంధించి లిరికల్ వీడియో సాంగ్ ని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత తీ వేణుగోపాలస్వామి. చార్టెడ్ అకౌంటెంట్. చేతుల మీదుగా 'ప్రేమలో రెండోసారి' లిరికల్ వీడియో విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా తీ వేణుగోపాల స్వామి మాట్లాడుతూ 'ప్రేమలో రెండోసారి' చిత్ర టైటిల్ చాలా బాగుంది. ఈ జనరేషన్ యువతకు ఈ సినిమా ఎంతో నచ్చుతుందని, ప్రతి ఒక్కరి జీవితంలో ఒకసారి ప్రేమకు దూరమైనప్పుడు ఏదో ఒక సందర్భంలో మరోసారి ప్రేమలో పడడం సహజం కాబట్టి తెలుగు ప్రేక్షకులకు నీ అలరిస్తుందని అన్నారు. సాంగ్స్ చాలా మెలోడీగా ట్రెండింగ్‌గా ఉన్నాయని, కచ్చితంగా ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని ,మ్యూజిక్ డైరెక్టర్ రమణ సాకే ని అభినందించారు. ఈ సాంగ్ లోనే సినిమా ప్రతిభ,టీం యొక్క కృషి ఎంతగానో తెలుస్తుందని, టీం అందరికి అల్ ది బెస్ట్ చెబుతూ వారిని అభినందించారు. ఈ సినిమా చక్కటి ప్రేక్షకాదరణ పొందుతుందన్న నమ్మకం నాకుంది అన్నారు. హీరో రమణ సాకే గుడ్ లుకింగ్ తో యువతను ఆకర్షించేలా నటించారని ఎన్నో సినిమాల్లో అవకాశం రావాలని టాప్ హీరోల స్థాయికి ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. హీరో, మ్యూజిక్ డైరెక్టర్ రమణ సాకే మాట్లాడుతూ, ఈ సినిమాలో 7 సాంగ్స్ ఉన్నాయని, ప్రతి ఒక్కటి సందర్భానికి తగినట్లు చాలా మెలోడీగా వచ్చాయని, సినిమా మ్యూజిక్ మొత్తం ప్రేక్షకులను మంత్రం ముద్దుల్ని చేస్తుందని సినిమా చూసేటప్పుడు ఆడియన్స్ వారిని వారు మరిచిపోయి సినిమాలో లీనమైపోతారని ఆ విధంగా ఈ సినిమా ఎంతో హిట్ అవుతుందని చెప్పారు. ఈ సినిమా నేటి పెద్దలకు పిల్లలకు, యువతీ యువకులకు ,బాగా కనెక్ట్ అవుతుంది. ఈ సినిమా తప్పకుండా మంచి విజయాన్ని అందుకుంటుందన్న నమ్మకం ఉందన్నారు. డైరెక్టర్ సత్యమార్క మాట్లాడుతూ, మా హీరో కొత్త వారు అయినా చాలా బాగా నటించారు. వనిర్మాత సాకే నీరజ లక్ష్మీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఖర్చు పెట్టారని చెప్పారు, బి వేణుగోపాల స్వామి లిరికల్ వీడియో లాంచ్ చేసి సపోర్టు చేసినందుకు కృతజ్ఞతలు. తెలుపుకున్నారు. ఇందులో నటీ నటులు: హీరో రమణ సాకే, హీరోయిన్ వనిత గౌడ, జబర్దస్త్ శ్రీను, బాబీ, దుర్గారావు, జబర్దస్త్ ఫణి, రాణి, సతీష్ సారపల్లి, చిరంజీవి, విక్టర్,సుజిత్, ప్రదీప్, బి ఎస్ మన్యం, అవ్వరు సురేష్ తదితరులు నటించారు.

## 'మాస్‌జాతర' నుంచి ఓలేఓలే సాంగ్‌అదుర్స్



విజయ్ దేవరకొండ మాస్ మహారాజా రవితేజ 'మాస్ జాతర' చిత్రం నుంచి రెండవ గీతం 'ఓలే ఓలే' విడుదల భీమ్స్ సిసిరోలియో శైలిలో ఉత్సాహభరిత గీతంగా 'ఓలే ఓలే' తమ ఎనర్జీతో పాటను మరో స్థాయికి తీసుకెళ్ళిన రవితేజ, శ్రీలీల జోడి. మాస్‌మహారాజారవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం 'మాస జాతర'. భాను భోగ వరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్ టైన్ మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. 'మాస్ జాతర' కోసం అందరూ ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకులను మెప్పించి.. సినిమాపై భారీ అంచనాలు ఏర్పడేలా చేసింది. మొదటి గీతంగా విడుదలైన 'తు మేరా లవర్ 'అందరినీ ఉర్రూతలూ గించింది. ఇప్పుడు రెండవ గీతంగా 'ఓలే ఓలే'ను విడుదల చేసింది చిత్ర బృందం. అందరూ కాలు కదిపేలా ఎంతో ఉత్సాహభరితంగా ఈ గీతముంది.

ధమాకా జోడి రవితేజ,శ్రీలీల తెరపై కనిపిస్తే ఆ సందడే వేరు. 'ఓలే ఓలే' పాటతో ఈ జోడి మరోసారి ఆకట్టుకుంది. ఇద్దరూ పోటాపోటీగా నర్తించి పాటను మరో స్థాయికి తీసుకెళ్ళారు. రవితేజ తన వింటేజ్ స్టెప్పులతో అలరించారు. శ్రీలీల తన అసాధారణ నృత్య ప్రతిభతో మరోసారి కట్టిపడేశారు. ఇద్దరూ కలిసి ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా తెరపై మెరుపులు మెరిపిస్తున్నారు. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో తనదైన శైలిలో స్వరపరిచిన 'ఓలే ఓలే' మాస్ రాజా అభిమానులకు, మాస్ ప్రేక్షకులకు విందు భోజనంలా ఉంది. థియేటర్లలో ప్రేక్షకుల చేత.. ఈలలు, చప్పట్లతో స్టెప్పులు వేయించేలా ఎంతో ఉత్సాహభరితంగా ఈ గీతం సాగింది. ఇక ప్రతిభావంతులైన రోహిణి సోరట్ తన గాత్రంతో పాటకు మరింత జోష్ తీసుకొచ్చారు. భాస్కర్ యాదవ్ దాసరి అందించిన సాహిత్యం ఉల్లాసంగా, ఆకర్షణీయంగా ఉంది. పాట యొక్క మూడ్‌కి సరిగ్గా సరిపోయే మాస్ ఫ్లేవర్‌తో ఆయన సాహిత్యం నిండి ఉంది. సంగీతం, సాహిత్యం, గాత్రం అన్నీ చక్కగా కుదిరి.. 'ఓలే ఓలే'ను అదిరిపోయే మాస్ గీతంగా మలిచాయి. దర్శకుడు భాను బోగవరపు.. రవితేజ అభిమానులతో పాటు, మాస్ ప్రేక్షకులు మెచ్చే విధంగా 'మాస్ జాతర'ను మలుస్తున్నారు. పాటల విషయంలోనూ ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

మాస్ రాజా వింటేజ్ వైబ్స్, కమర్షియల్ హంగులతో ఈ చిత్రంతో థియేటర్లలో మాస్ పండుగను తీసుకురాబోతున్నారు. వరుస ఘన విజయాలతో దూసుకుపోతున్న ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్యతో కలిసి 'మాస్ జాతర' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. 'మాస్‌జాతర' సినిమాపై అంచనాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ఫుల్ మీల్స్ మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోన్న ఈ చిత్రం ఆగస్టు 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. తారాగణం: రవితేజ, శ్రీలీల,దర్శకత్వం: భాను బోగవరపు. నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య, సంగీతం: భీమ్స్ సిసిరోలియో,కూర్పు: నవీన్ నూలి,ఛాయాగ్రహణం: విధు అయ్యన్న మాటలు: నందు సవిరిగాన కళా దర్శకత్వం: శ్రీ నాగేంద్ర తంగాల,ఎగ్జిక్యూటివ్ నిర్మాత: ఫణి కె. వర్మసమర్పణ: శ్రీకర స్టూడియోస్ నిర్మాణ సంస్థలు: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, పీఆర్‌ఓ: లక్ష్మీవేణుగోపాల్ .

## 'చిత్రాలయం 'బ్యానర్‌పై కొత్త చిత్రం ప్రారంభం



.చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెంబర్ 3గా వేణు దోనేపూడి నిర్మాతగా కొత్త చిత్రం ప్రారంభం..చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెంబర్ 3గా వేణు దోనేపూడి నిర్మాతగా గుణి మంచికంటి దర్శకత్వంలోఅతిరథ మహారధుల సమక్షములో కొత్త సినిమాను ప్రారంభమైంది. టిను ఆనంద్,ఉపేంద్ర,జార్జ్‌మరియన్,అక్షయ్, విష్ణు, కార్తికేయ,ఆస్తా,మాళవితదితరులు ప్రధాన పాత్రలో రూపొందనున్నఈచిత్ర ప్రారంభోత్సవం ఘనంగాజరిగింది. ఈచిత్రానికి కొండల్ జిన్నా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

ఈ కార్యక్రమానికి రమేష్ ప్రసాద్ అక్కినేని, ఆది శేషగిరి రావు ఘట్టమనేని, కేఎస్ రామారావు, డైరెక్టర్ పి. మహేష్ బాబు, కేఎల్ నారాయణ, తమ్మారెడ్డి భరద్వాజ్, పరుచూరి గోపాలకృష్ణ, బి గోపాల్, కోటగిరి వెంకటేశ్వరరావు, మాధవపెద్ది సురేష్, జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు వంటి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ముహూర్తపు సన్నివేశానికి రమేష్ ప్రసాద్ అక్కినేని స్క్రిప్ట్‌ను అందించగా.. ఆది శేషగిరి రావు క్లాప్ కొట్టారు. కేఎస్ రామారావు కెమెరా స్విచ్ ఆన్ చేయగా.. మహేష్ బాబు.పి గౌరవ దర్శకత్వం వహించారు. నేపాల్ దేశ రాజవంశానికి చెందిన సమృద్ధి ఈ చిత్రంతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయమవుతోంది. త్వరలోనే సినిమాకు సంబంధించిన మరికొన్ని ఇంట్రెస్టింగ్ అప్‌డేట్స్ తెలియజేస్తామని చిత్ర యూనిట్ తెలియజేసింది.నటీనటులు : టిను ఆనంద్, ఉపేంద్ర, జార్జ్ మరియన్, అక్షయ్, కార్తికేయ, అభినవ్, హర్ష, కిషోర్ కృష్ణ, ఆస్తా, మాళవి, సమృద్ధి, విష్ణు ఓయ్, కె.ఎల్.దామోదర్ ప్రసాద్, అనీష్ కురివిల్లా, కాదంబరి కిరణ్ తదితరులు. సాంకేతిక బృందం : బ్యానర్ : చిత్రాలయం స్టూడియోస్, నిర్మాత : వేణు దోనేపూడి, సహ నిర్మాత : కొండల్ జిన్నా,దర్శకత్వం : గుణి మంచికంటి ,సంగీతం : స్టీఫెన్, ఆనంద్,ఆర్ట్ : సాహి సురేష్, ఎడిటింగ్ : విజయ్ ముక్తవరపు, కెమెరామెన్ : అజయ్ అబ్రహం, జార్జ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వైశాఖ్ నాయర్‌కో డైరెక్టర్ : కిషోర్,కాస్ట్యూమ్స్ : ప్రియాంక, కొరియోగ్రఫీ : జెడి. మాస్టర్, యాక్షన్స్, నటరాజ్, పి.ఆర్.ఒ : మోహన్ తుమ్మల.

## ఆగస్టు 15న స్ట్రీమింగ్
## జె.ఎస్‌కె జానకి వర్సస్ స్టేట్ ఆఫ్‌కేరళ



జీ5లో ఇండిపెండెన్స్ డే సందర్భంగా పవర్ ఫుల్ లీగల్ డ్రామా 'జె.ఎస్.కె జానకి వి వర్సస్ స్టేట్ ఆఫ్ కేరళ' ఆగస్టు 15 నుంచి స్ట్రీమింగ్.. భారత దేశంలోని అతిపెద్ద స్వదేశీ ఓటిటి ప్లాట్‌ఫారమ్ అయిన 5 2025లో మరో సూపర్‌హిట్ ప్రీమియర్‌తో ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. సంక్రాంతికి వస్తున్నం, రాబిన్‌హుడ్, భైరవం వంటి వరుస తెలుగు సూపర్‌హిట్‌లను అందించిన తర్వాత జీ5 తెలుగు ఇప్పుడు మరో అద్భుతమైన సినిమాను అందించబోతోంది. విమర్శకుల ప్రశంసలు పొందిన మాలీవుడ్ లీగల్ డ్రామా 'జె.ఎస్.కె జానకి వర్సస్‌స్టేట్ ఆఫ్ కేరళ' తెలుగు ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధంగా ఉన్న ఈ చిత్రం తెలుగు, తమిళం, మలయాళ, కన్నడ, హిందీ భాషలలో స్ట్రీమింగ్ కానుంది.సురేష్ గోపి, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన జె.ఎస్.కె మూవీకి ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహించగా.. కాస్మోస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రి. ఫణీంద్ర కుమార్ నిర్మించారు. ఈ చిత్రంలో గిరీష్ నారాయణన్ స్వరపరిచిన పాటలు, గిబ్రాన్ అద్భుతమైన నేపథ్య సంగీతం స్పెషల్ అట్రాక్షన్ కానున్నాయి. ఈ చిత్రానికి రెనదివే సినిమాటోగ్రఫీ అందించారు. ఈ ఆగస్టు 15న 'జె.ఎస్.కె జానకివర్సస్ స్టేట్ ఆఫ్ కేరళ' ప్రత్యేక డిజిటల్ ప్రీమియర్‌ను జీ5లో మాత్రమే చూడండి. ఈ స్వాతంత్ర్య దినోత్సవం, ఈ వీకెండ్‌ను ఉత్కంఠభరితమైన కోర్టు డ్రామాతో ఎంజాయ్ చేయండి. ప్రఖ్యాత న్యాయవాది డేవిడ్ అబెల్ డోనోవన్ (సురేష్ గోపి) సహాయంతో లైంగిక వేధింపుల నుండి బయటపడిన జానకి విద్యాధరన్ (అనుపమ పరమేశ్వరన్) చుట్టూ ఈ కథ తిరుగుతుంది.జీ512 భాషల్లో అత్యద్భుతమైన కంటెంట్‌ని ప్రేక్షకులకు అందించగలుగుతోంది.

## సు ఫ్రమ్ సో' ఎంటర్‌ట్రైనింగ్ ట్రైలర్



2019మైత్రి మూవీ మేకర్స్ 'సు ఫ్రమ్ సో'ఎంటర్‌టైనింగ్ రైడ్ ట్రైలర్ రిలీజ్‌లేటెస్ట్ కన్నడ బ్లాక్ బస్టర్ 'సు ఫ్రం సో' ఇప్పుడు తెలుగు ప్రేక్షకులుని ఆలరించడానికి రెడీ అయ్యింది. మంచి కంటెంట్ కి మద్దతుగా నిలిచే మైత్రీ మూవీ మేకర్స్ ఈ రూరల్ కామెడీ హారర్ సినిమాని ఆగస్ట్ 8న రెండు తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నారు. జెపీ తుమినాడ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా తెలుగు ట్రైలర్ రిలీజ్ అయ్యింది.

గ్రామీణ జానపద కథలు, మూఢనమ్మకాలు, హిలేరియస్ కామెడీ – ఇవన్నీ మిక్స్ అయ్యి వినోదాత్మక ప్రయాణమే సు ఫ్రం సో. కథ ఓ పల్లెటూర్లో జరుగుతున్న విచిత్ర సంఘటనల చుట్టూ తిరుగుతుంది. ఆ గ్రామానికి 'సోమేశ్వర' నుంచి వచ్చిన సులోచన కారణంగా ఊరు మొత్తం గందరగోళంలో పడుతుంది.

ఆ తర్వాత నవ్వుల హంగామా మొదలవుతుంది. ఈ సినిమాలో శనీల్ గౌతమ్ ఎనర్జిటిక్ పాత్రలో అలరించారు. శాంధ్య ఆరకెరె, జెపీ తుమినాడ్, ప్రకాశ్ తుమినాడ్, రాజ్ బి శెట్టి (కోప్రొడ్యూసర్ ) పాత్రలు కూడా ఆకట్టుకున్నాయి.

'సుఫ్రం సో రెగ్యులర్ హారర్ కామెడీల్లా కాకుండా గమ్మత్తైన రైటింగ్, అలరించే పాత్రలు, మంచి హాస్యంతో ఆకట్టుకునే సినిమా. ఎస్. చంద్రశేఖరన్ సినిమాటోగ్రఫీ ఆ ఊరి అందాన్ని చూపిస్తే, సుమేధ్ కె, సందీప్ తులసిదాస్ అందించిన సంగీతం సినిమాకి మరింత జోష్ తీసుకొస్తుంది.ఈ ఆగస్ట్ 8న తెలుగు ప్రేక్షకులకు ఈ సినిమా నవ్వులు ప్రయాణం కాబోతోంది.తారాగణం: షనీల్ గౌతమ్, జెపి తుమినాడ్, సంధ్య అరకెరె, ప్రకాష్ కె తుమినాడు, దీపక్ రాయ్ పనాజే, మైమ్ రాందాస్.సాంకేతిక సిబ్బంది:రచన, దర్శకత్వం : జెపి తుమినాడ్,నిర్మాతలు: శశిధర్ శెట్టి, బరోడా, రవి రాయ్ కలస, రాజ్ బి శెట్టితెలుగు రిలీజ్: మైత్రి మూవీ మేకర్స్,డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ :ఎస్.చంద్రశేఖరన్‌సంగీతం : సుమేద్ కె బ్యాక్‌గ్రౌండ్ స్కోర్: సందీప్ తులసీదాస్‌పిఆర్‌ఓ: వంశీ శేఖర్,మార్కెటింగ్ : ఫస్ట్ షో.

## 'ఆశికా రంగనాథ్' బర్త్ డే స్పెషల్




టాలీవుడ్ లెజెండరి హీరో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న అవైటెడ్ విజువల్ వండర్ చిత్రమే "విశ్వంభర". యువ దర్శకుడు వశిష్ఠ తెరకెక్కించిన ఈ భారీ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఈ సినిమాలో మెగాస్టార్ సరసన ఇద్దరు హీరోయిన్స్ త్రిషఅలాగే ఆషిక రంగనాథ్‌లు నటిస్తుండగా నేడు ఆషిక బర్త్ డే కానుకగా మేకర్స్ ఓ స్పెషల్ పోస్టర్‌ని విడుదల చేయడం జరిగింది. రి ఈ సినిమాలో ఆషిక లుక్ మాత్రం ఎంతో అందంగా చూసేందుకు ముచ్చటగా కనిపిస్తుందని చెప్పాలి. దీనితో అభిమానులు కూడా ఈ పోస్టర్ చూసి ఆషిక అందానికి ముగ్ధులు అవుతున్నారు.

అలాగే అతి త్వరలోనే సినిమా విడుదల చేస్తున్నట్టు తెలిపారు.

# ఆధిపత్యం కోసమే అమెరికా సుంకాలు

## బ్రిక్స్‌దేశాలు మాకు అండగా ఉన్నాయి: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్



**మాస్కో, ఆగస్టు 5:** గ్లోబల్ సౌత్ దేశాలపై ఆధిపత్యాన్ని చెలాయించేందుకు అమెరికా ఆధునిక వలసవాద విధానాన్ని అనుసరిస్తోందని రష్యా మండిపడింది. సుంకాలు, ఆంక్షలు చరిత్ర సహజ గమనాన్ని మార్చలేవని పేర్కొంది. అంతర్జాతీయ వేదికపై స్వతంత్ర మార్గాన్ని ఎంచుకునే దేశాలపై అమెరికా రాజకీయ ప్రేరేపితమైన ఆర్థిక ఒత్తిడికి గురిచేస్తోందని విమర్శించింది. అభివృద్ధి చెందుతున్న, ఆర్థికంగా వెనుకబడిన (గ్లోబల్ సౌత్) దేశాలతో సహకారాన్ని పెంపొందించుకోవడానికి, నిజమైన బహుళపక్ష వాదం, సమానత్వంతో కూడిన ప్రపంచ వ్యవస్థ సాకారానికి కృషి చేసేందుకు తమ దేశం సిద్ధంగా ఉందని రష్యా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మరియా జఖరోవా పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డజన్ల కొద్దీ దేశాలపై సుంకాలను విధించిన కొన్ని రోజుల తర్వాత మాస్కో నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. ఆయా దేశాలపై ఆంక్షలు విధించడం దురదృష్టకరం. అంతర్జాతీయ వేదికపై తన ఆధిపత్యం క్షీణించడాన్ని అమెరికా అంగీకరించలేకపోతోంది. ఈ నేపథ్యంలో తన స్థానాన్ని నిలబెట్టుకునేందుకు ఆధునిక వలసవాదాన్ని అనుసరిస్తోంది. తనను అనుసరించేందుకు నిరాకరిస్తున్న, స్వతంత్ర మార్గాన్ని ఎంచుకునే దేశాలపై రాజకీయ, ఆర్థిక ఒత్తిళ్లు చేస్తోంది. గ్లోబల్ సౌత్ దేశాల సార్వభౌమాధికారంపై ప్రత్యక్ష ఆక్రమణ, అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే ప్రయత్నం చేస్తోందని రష్యా రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా తెలిపారు. ఏ సుంకాల యుద్ధాలు, ఆంక్షలు చరిత్ర సహజ గమనాన్ని ఆపలేవని తాము దృఢంగా విశ్వసిస్తున్నామని మరియా తెలిపారు. తమకు పెద్ద సంఖ్యలో భాగస్వాములు, సారూప్యత కలిగిన మిత్ర దేశాలు, గ్లోబల్ సౌత్ దేశాలు, అన్నింటికంటే ముఖ్యంగా బ్రిక్స్ దేశాలు మద్దతు ఇస్తున్నాయని పేర్కొన్నారు. చట్టవిరుద్ధమైన ఏకపక్ష ఆంక్షలను ప్రతిఘటించడానికి మాస్కో సిద్ధంగా ఉందని అన్నారు. పాశ్చాత్య దేశాలు ఒకప్పుడు ప్రోత్సహించిన స్వేచ్ఛా వాణిజ్య రంగంలో ప్రస్తుతం నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ ప్రేరేపిత రక్షణావాదం, సుంకాల అవరోధాలు ఏర్పడుతున్నా యని స్పష్టం చేశారు. కాగా, భారత్‌పై సోమవారం మరోసారి అక్కసు వెళ్లగక్కారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. గత వారం ప్రకటించిన 25 శాతం సుంకాల వడ్డింపుతో తాను ఆగబోవడం లేదని, ముందుముందు వీటిని ఇంకా పెంచబోతున్నట్లు హెచ్చరించారు. రష్యా నుంచి పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేస్తూ విపణిలో భారీ లాభాలకు విక్రయిస్తున్న భారత్‌పై గణనీయ స్థాయిలోనే సుంకాలు పెంచబోతున్నట్లు బెదిరించారు. రష్యాతో యుద్ధంలో ఎంత మంది ఉక్రెయిన్ పౌరులు ప్రాణాలు కోల్పోయినా భారత్ పట్టించుకోవడం లేదని, అందుకే ఆ దేశంపై గణనీయంగా సుంకాలు పెంచుతానని స్పష్టం చేశారు. అయితే ట్రంప్ వ్యాఖ్యలపై భారత్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై అమెరికా, ఈయూ దేశాల అభ్యంతరాలను భారత్ గట్టిగా తిప్పికొట్టింది. యూఎస్, ఈయూ తమను లక్ష్యంగా చేసుకోవడంపై విరుచుకుపడింది. రష్యా ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యా నుంచి చమురు దిగుమతులను యూఎస్ ప్రోత్సహించిందని ఎద్దేవా చేసింది. ఉక్రెయిన్ ఘర్షణ అనంతరం అంతర్జాతీయ విపణిలో తలెత్తిన పరిస్థితుల వల్లే దేశీయ ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. దేశ ప్రయోజనాల కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. తమను విమర్శించే దేశాలు రష్యాతో వాణిజ్యంలో అవసరం లేకపోయినప్పటికీ, మాస్కోతో వాణిజ్యంలో మునిగిపోతున్నాయని భారత విదేశాంగ మంత్రిత్వ విమర్శించింది.



## జమ్ముకాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూత

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** భారత రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న సీనియర్ నేత, జమ్మూకశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ (79) కన్నుమూశారు. దేశ రాజకీయాల్లో అత్యంత కీలకమైన ఆర్టికల్ 370 రద్దు సమయంలో జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా పనిచేసి ఆయన దేశవ్యాప్తంగా వార్తల్లో నిలిచారు. సుదీర్ఘకాలం అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం తుదిశ్వాస విడిచారు. 1960వ దశకంలో మీరట్‌లో విద్యార్థి నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన సత్యపాల్ మాలిక్, ఐదు దశాబ్దాలకు పైగా ప్రజా జీవితంలోనే గడిపారు. ఉత్తరప్రదేశ్ శాసనసభ్యుడిగా, లోక్‌సభ, రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, పర్యాటక శాఖ సహాయ మంత్రిగా పలు ఉన్నత పదవులను ఆయన అలంకరించారు. కాంగ్రెస్, జనతాదళ్, బీజేపీ వంటి పలు పార్టీలలో పనిచేసిన అనుభవం ఆయన సొంతం. ఆయన రాజకీయ జీవితంలో అత్యంత కీలకమైన, చరిత్రాత్మకమైన ఘట్టం జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా పనిచేసిన కాలం. 2018 నుంచి 2019 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగారు. ఆయన హయాంలోనే కేంద్ర ప్రభుత్వం కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేసింది. కశ్మీర్‌కు గవర్నర్‌గా వ్యవహరించిన సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు ప్రశంసలతో పాటు విమర్శలను కూడా ఎదుర్కొన్నాయి. జమ్మూకశ్మీర్‌తో పాటు బీహార్, గోవా, మేఘాలయ రాష్ట్రాలకు కూడా సత్యపాల్ మాలిక్ గవర్నర్‌గా సేవలందించారు. గవర్నర్ పదవిలో ఉన్నప్పటికీ, ప్రజా సమస్యలపై, ముఖ్యంగా రైతుల హక్కుల కోసం ఆయన తరచూ గళం విప్పేవారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను బహిరంగంగా విమర్శించి సంచలనం సృష్టించారు. తన చివరి రోజుల్లో క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ, సామాజిక న్యాయం, బడుగు వర్గాల సంక్షేమంపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ మార్గనిర్దేశం చేశారు.

## లాస్‌ఏంజెల్స్‌లో మళ్లీ కాల్పులు: ఇద్దరు మృతి, ఆరుగురికి తీవ్రగాయాలు

**లాస్ ఏంజెల్స్, ఆగస్టు 5:** అమెరికాలో మరోసారి కాల్పుల మోత మోగింది. లాస్ ఏంజెలెస్ నగరంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన ఓ పార్టీలో దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. లాస్ ఏంజెలెస్ పోలీస్ డిపార్ట్‌మెంట్ (ఎల్‌ఏపీడీ) తెలిపిన వివరాల ప్రకారం, డౌన్‌టౌన్ లాస్ ఏంజెలెస్‌లోని 14వ ప్లేస్, పలోమా స్ట్రీట్ సమీపంలోని ఓ గిడ్డంగిలో ఈ ఘటన చోటుచేసుకుంది. వారాంతంలో జరిగిన హార్డ్ సమ్మర్ మ్యూజిక్ ఫెస్టివల్ అనంతరం ఈ ఆఫ్టర్ పార్టీని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. సోమవారం తెల్లవారుజామున 1 గంట సమయంలో పార్టీలో కాల్పులు జరిగినట్టు సమాచారం అందడంతో పోలీసులు హుటాహుటిన



ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆసక్తికరంగా, కాల్పులు జరగడానికి కొన్ని గంటల ముందే, అంటే ఆదివారంరాత్రి 11 గంటల సమయంలోనే పోలీసులు ఈ పార్టీ జరుగుతున్న ప్రదేశానికి వచ్చారు. అనుమతి లేకుండా 50 మందికి పైగా పార్టీ చేసుకుంటున్నారని గమనించి, ప్రాంగణాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఆ సమయంలో తుపాకీ కలిగి ఉన్న ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి, పార్టీని ఖాళీ చేయించి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే, వారు వెళ్లిన కొద్ది గంటలకే అదే ప్రదేశంలో ఈ దారుణం జరిగింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, తుపాకీ గాయాలతో పడి ఉన్న ఎనిమిది మందిని గుర్తించారు. వారిలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, 52 ఏళ్ల మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయింది. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. బాధితుల వయసు 26 నుంచి 62 ఏళ్ల మధ్య ఉంటుందని చెప్పారు. ఈ దాడికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటివరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదని, నిందితుల గురించి ఎటువంటి సమాచారం లేదని లాస్ ఏంజెలెస్ పోలీస్ డిపార్ట్‌మెంట్ వెల్లడించింది.

## దశాబ్దాలపాటు పాకిస్థాన్‌కు ఆయుధ సరఫరాచేసిన అమెరికా

### పాతకాలం నాటి క్లిప్పింగ్‌తో ఎండగట్టిన ఈస్టర్న్ కమాండ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** అమెరికాతో భారత్ వాణిజ్య సంబంధాల విషయంలో ఉద్రిక్తతలు పెరుగుతున్న తరుణంలో, భారత సైన్యం పరోక్షంగా చురకలంటించింది. ఉగ్రవాదులకు స్వర్గధామమైన పాకిస్థాన్‌కు అమెరికా దశాబ్దాల పాటు ఎలా ఆయుధాలు సరఫరా చేసిందో గుర్తుచేస్తూ ఒక పాత వార్తాపత్రిక కథనాన్ని సోషల్ మీడియాలో పంచుకుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ పోస్ట్ ప్రాధాన్యతను సంతరించుకుంది. భారత సైన్యంలోని ఈస్టర్న్ కమాండ్, మంగళవారం "ఆ రోజు... ఈ రోజు 1971 ఆగస్టు 5" అనే శీర్షికతో 1971 నాటి ఒక ఆంగ్ల పత్రిక క్లిప్పింగ్‌ను షేర్ చేసింది. 1954 నుంచి పాకిస్థాన్‌కు 2 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా ఆయుధాలు అనే శీర్షికతో ఉన్న ఆ కథనం, బంగ్లాదేశ్ విమోచన యుద్ధం జరిగిన 1971 వరకు పాకిస్థాన్‌కు అమెరికా ప్రధాన ఆయుధ సరఫరాదారుగా ఎలా కొనసాగిందో వివరిస్తోంది. భారత్ రష్యా నుంచి రాయితీ ధరకు చమురు కొనుగోలు చేయడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కారణంగా భారత్‌పై భారీగా సుంకాలు విధిస్తామని, జరిమానా వేస్తామని హెచ్చరించారు. రష్యా యుద్ధ యంత్రం వల్ల ఉక్రెయిన్‌లో ఎంతమంది చనిపోతున్నా భారత్ పట్టించుకోవడం లేదు. అందుకే భారత్ అమెరికాకు చెల్లించే సుంకాలను నేను గణనీయంగా పెంచుతానని ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్ట్ చేశారు. గట్టిగా బదులిచ్చిన భారత్ ట్రంప్ వ్యాఖ్యలపై భారత విదేశాంగశాఖ తీవ్రంగా స్పందించింది. అమెరికా ఆరోపణలు అన్యాయమైనవి, అహేతుకమైనవని తిప్పికొట్టింది. ఉక్రెయిన్ సంక్షోభం ప్రారంభమైనప్పుడు రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకునేలా అమెరికాయే చురుకుగా ప్రోత్సహించిందని గుర్తు చేసింది. అంతేకాకుండా, అమెరికా, ఐరోపా సమాఖ్య (ఈయూ) దేశాల రెండు నాల్కల ధోరణిని భారత్ ఎండగట్టింది. అమెరికా ఇప్పటికీ తన అణువిద్యుత్ కేంద్రాల కోసం రష్యా నుంచి యురేనియం హెక్సాఫ్లోరైడ్‌ను దిగుమతి చేసుకుంటోందని, కానీ భారత్‌ను విమర్శించడం సరికాదని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, భారత సైన్యం అమెరికా పాకిస్థాన్ పాత బంధాన్ని గుర్తుచేయడం దౌత్యవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## అమెరికా నిర్ణయం.. ఐరోపాకు ప్రాణసంకటం

### అణుఒప్పందం నుంచి వైదొలగిన రష్యా

**మాస్కో, ఆగస్టు 5:** రష్యాను బెదరించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొన్న ఓ తొందరపాటు నిర్ణయం ఐరోపా దేశాలకు ప్రాణ సంకటంగా మారనుంది. మధ్యశ్రేణి క్షిపణులను మోహరించకుండా మాస్కో-వాషింగ్టన్‌ల మధ్య ఉన్న ఐఎన్ఎఫ్ (ఇంటర్మీడియట్ రేంజి న్యూక్లియర్ (ట్రీటీ) ఒప్పందాన్ని ఇక ఏమాత్రం అనుసరించబోమని రష్యా ప్రకటించింది. పశ్చిమదేశాలు తమ జాతీయ భద్రతకు నేరుగా ముప్పును సృష్టించాయని ఆరోపించింది. ఈ క్రమంలో ఒప్పందాన్ని అనుసరించే పరిస్థితులు లేవని తేల్చిచెప్పింది. ఈ మేరకు రష్యా విదేశాంగ శాఖ ఓ ప్రకటనను విడుదల చేసింది. తాము కొన్ని రకాల క్షిపణులను మోహరించకుండా విధించుకున్న ఆంక్షలను ఇక పాటించబోమంది. అమెరికా దళాలు ఫిలిప్పీన్స్‌లో టైఫూన్ క్షిపణి లాంచర్లను మోహరించడం, ఆస్ట్రేలియా సమీపంలోని టలిస్మాన్ సాబ్రె డ్రిల్స్‌లో క్షిపణులను పరీక్షించడం దీనికి ప్రధాన కారణంగా వెల్లడించింది. మరోవైపు ట్రంప్ చర్యలు కూడా



దీనికి ఆజ్యం పోశాయి. ఇటీవలే రష్యా మాజీ అధ్యక్షుడు మెద్వదేవ్ ప్రకటనకు స్పందనగా రెండు ఒహైయో శ్రేణి అణుజలాంతర్గాములను మోహరించేలా ఆదేశాలు జారీ చేశారు.

**అసలేమిటి ఈ ఐఎన్ఎఫ్ ఒప్పందం..?**

1987లో అమెరికా అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్, రష్యా అధినేత మిఖాయిల్ గోర్బచేవ్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఇంటర్మీడియట్ రేంజి న్యూక్లియర్ ఫోర్స్ ట్రీటీగా దీనిని వ్యవహరిస్తారు. దీనిప్రకారం భూ ఉపరితలంపై నుంచి ప్రయోగించే మధ్యశ్రేణి రేంజి క్షిపణుల మోహరింపును నిషేధించారు. 500 కిలోమీటర్ల నుంచి 5,500 కిలోమీటర్ల మధ్యలోవి ఈ ఒప్పంద పరిధిలోకి వస్తాయి. అప్పట్లో ఐఎన్ఎఫ్ ట్రీటీ కారణంగా సోవియట్ అమెరికాలకు చెందిన దాదాపు 2,692 క్షిపణులను ధ్వంసం చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. దీనిని ప్రచ్ఛన్న యుద్ధాన్ని మలుపుతిప్పిన సంధిగా భావిస్తారు. వాస్తవానికి ఈ ఇంటర్మీడియట్ రేంజి క్షిపణుల మోహరింపుతో అమెరికా మిత్రులైన ఐరోపా దేశాలకే ప్రధాన ముప్పు. 2019లో ట్రంప్ ఈ ఒప్పందం నుంచి అమెరికాను బయటకు లాగేశారు. రష్యా సుదీర్ఘకాలంగా దీనిని ఉల్లంఘిస్తోందని ఆయన నాడు ఆరోపించారు. 9ఎం729 లేదా ఎస్ఎస్‌సి-8 క్షిపణులను మోహరించిందని పేర్కొన్నారు. దీనిని నాడు మాస్కో తిరస్కరిం చింది. ఇప్పుడు ట్రంప్ అణు జలాంతర్గాముల మోహరింపు ఆదేశాలు వెలువడిన మూడు రోజులకు రష్యా కూడా ఈ ఒప్పందం నుంచి బయటకు వచ్చేస్తామని ప్రకటించింది.



## రష్యా తరఫు యుద్ధంలో పాక్, చైనా కిరాయి సైనికులు!

### ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

**కీవ్, ఆగస్టు 5:** రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలో ఉక్రెయిన్ కీలక ఆరోపణలు చేసింది. తమ దళాలు మాస్కో సైనికులతోపాటు పాకిస్థాన్, చైనాకు చెందిన కిరాయి సైనికులతో కూడా పోరాడాల్సి వస్తుందని ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. అయితే, ఈ ఆరోపణలను పాక్ ఖండించింది. వోవ్‌చాన్స్క్ ప్రాంతంలోని సైనిక దళాలతో భేటీ అయినట్లు జెలెన్‌స్కీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఫ్రంట్‌లైన్‌లోని కమాండర్ల గురించి, ఆ ప్రాంతంలోని రక్షణ వ్యవస్థల గురించి వారితో మాట్లాడినట్లు తెలిపారు. డ్రోన్ సరఫరాలు పెంచడం, దళాల నియామకం, బ్రిగేడ్‌లకు ప్రత్యక్ష నిధులపై కూడా చర్చించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా చైనా, తజకిస్థాన్, పాకిస్థాన్‌తో సహా ఆఫ్రికన్ దేశాల నుంచి వస్తున్న కిరాయి సైనికులు యుద్ధంలో పాల్గొంటున్నట్లు తమ దళాలు గుర్తించాయన్నారు. దీనికి తమ ప్రతిస్పందన గట్టిగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా యుద్ధంలో పాల్గొని దేశానికి సేవ చేస్తున్న దళాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## హోంమంత్రిగా అమిత్‌షా రికార్డు



**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ప్రధానిగా నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. ఎలాంటి విరామం లేకుండా దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన ప్రధానిగా ఇందిరాగాంధీ పేరుతో ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. మోదీ తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం ఓ సరికొత్త రికార్డు నెలకొల్పారు. దేశ చరిత్రలో ఎవరూ అందుకోలేని అరుదైన ఘనత సొంతం చేసుకున్నారు. దేశ చరిత్రలో అత్యధిక కాలం కేంద్ర హోంశాఖమంత్రిగా పని చేసిన వ్యక్తిగా అమిత్ షా రికార్డు సృష్టించారు. ఇప్పటి వరకూ బీజేపీ అగ్ర నేత ఎల్‌కే అద్వానీ పేరుతో ఉన్న రికార్డును షా బద్దలు కొట్టారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక అమిత్‌షా 2019లో కేంద్ర హోంమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేశారు. ఆ తర్వాత జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చింది. దీంతో షా వరుసగా రెండోసారి కూడా హోంశాఖ బాధ్యతలనే స్వీకరించారు. దీంతో షా హోంశాఖ బాధ్యతలు స్వీకరించి నేటికి ఆరు సంవత్సరాల 64 రోజులు పూర్తైంది. దాదాపు 2,194 రోజులు అమిత్ షా హోం మంత్రిగా పనిచేశారు. ఫలితంగా బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ రికార్డును షా బద్దలుకొట్టారు. 1998-1999, 1999-2004 వరకూ ఎల్‌కే అద్వానీ కేంద్ర హోంమంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. దాదాపు 2,193 రోజులు అద్వానీ ఈ పదవిలో కొనసాగారు. ఇప్పుడు ఆ రికార్డును అమిత్ షా అధిగమించారు. ఇక కేంద్ర హోం శాఖ బాధ్యతలు చేపట్టిన అమిత్ షా తన హయాంలో ఆర్టికల్ 370 రద్దు సహా అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా దేశంలో నక్సలిజంపై ఉక్కుపాదం మోపి గాలింపును తీవ్రస్థాయిలో కొనసాగించే చర్యలుచేపట్టారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు, ఎగువసభలో తీర్మానానికి ఆమోదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించేందుకు మార్గం సుగమం అయింది. మంగళవారం రాజ్యసభ ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ప్రతిపక్షాల తీవ్ర నినాదాల మధ్య కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తీర్మానాన్ని రాజ్యసభలో ప్రవేశపెట్టారు. 2025 ఫిబ్రవరి 13న రాష్ట్రపతి రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద జారీ చేసిన మణిపూర్‌కు సంబంధించి ప్రకటన అమలులో కొనసాగింపు అనే చట్టబద్ధమైన తీర్మానాన్ని సభ ఆమోదించింది. ఇప్పటికే జూలై 30న, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించేందుకు లోక్‌సభ తీర్మానాన్ని ఆమోదించిన సంగతి తెలిసిందే. ఎన్ బీరేన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కొన్ని రోజుల తర్వాత, ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. దాదాపు రెండు నెలలుగా రాష్ట్రాన్ని పీడిస్తున్న హింస, రాజకీయ అస్థిరత మధ్య సింగ్ రాజీనామా చేశారు. దీంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 356కింద అమలులోకివచ్చే ఈ నిర్ణయం ప్రకారంరాష్ట్రపతి ఇప్పుడు గవర్నర్ ద్వారా మణిపూర్ రాష్ట్ర పరిపాలనా విధులను నేరుగా నియంత్రిస్తారని అర్థం.

కేంద్ర హోంమంత్రిత్వ శాఖజారీ చేసిన భారతగెజిట్‌లో ప్రచురించబడిన ఈప్రకటన,మణిపూర్ శాసనసభఅధికారాలను పార్లమెంటుకు బదిలీ చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారాన్ని సమర్థవంతంగా నిలిపివేస్తుందని పేర్కొంది.



## ఎవరు నిజమైన భారతీయులో నిర్ణయించేది జడ్జిలు కాదు..!

### పార్లమెంటు ఆవరణలో ప్రియాంక గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ఎవరు నిజమైన భారతీయుడో, ఎవరు కాదో న్యాయమూర్తులు నిర్ణయించరని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా స్పష్టం చేశారు. తన సోదరుడు, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై సుప్రీంకోర్టు ఇటీవల చేసిన కొన్నివ్యాఖ్యల నేపథ్యంలో ఆమె మంగళవారం ఈ విధంగా స్పందించారు. పార్లమెంటు వద్ద మీడియాతో మాట్లాడుతూ, న్యాయవ్యవస్థపై తమకు పూర్తి గౌరవం ఉందని, అయితే పౌరుల దేశభక్తిని నిర్ధారించడం వారి పని కాదని ఆమె అన్నారు. భారత సాయుధ బలగాల గురించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల పట్ల సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చిన కొద్దిసేపటికే ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ విషయంపై ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్ష నాయకుడి ప్రాథమిక బాధ్యత. మా సోదరుడు రాహుల్ గాంధీ సైన్యానికి వ్యతిరేకంగా ఎన్నడూ మాట్లాడరు. ఆయనకు మన సైన్యం పట్ల అపారమైన గౌరవం, అభిమానం ఉన్నాయని వివరించారు. ప్రతిపక్ష నాయకుల దేశభక్తిని, పౌరసత్వాన్ని ప్రశ్నించే ప్రయత్నాలను ప్రియాంక గాంధీ తీవ్రంగా ఖండించారు.

గతంలో 2019లో రాహుల్ గాంధీ పౌరసత్వంపై ప్రశ్నలు తలెత్తినప్పుడు కూడా ఆమె ఇదేవిధంగా గట్టిగా బదులిచ్చారు. రాహుల్ గాంధీ భారతీయుడని దేశం మొత్తానికీ తెలుసు. ఆయన ఇక్కడే పుట్టారు, అందరి కళ్ల ముందే పెరిగారు. ఈ విషయం అందరికీ తెలిసినప్పుడు, ఇటువంటి అర్థంలేని ఆరోపణలు ఎందుకని ఆమె గతంలో వ్యాఖ్యానించారు.

## పంద్రాగస్టు వేడుకలకు భద్రత డొల్ల

### డమ్మీబాంబు గుర్తింపులో వైఫల్యం, ఏడుగురు కానిస్టేబుళ్లు, హెడ్‌కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేటు

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు దేశ రాజధాని సిద్ధమవుతున్న వేళ, ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోటలో తీవ్ర భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. భద్రతా సిబ్బంది అప్రమత్తతను పరీక్షించేందుకు నిర్వహించిన ఒక మాక్ డ్రిల్‌లో భాగంగా పెట్టిన డమ్మీ బాంబును గుర్తించడంలో పోలీసులు విఫలమయ్యారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన ఉన్నతాధికారులు, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏడుగురు సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. ఆగస్టు 15 వేడుకల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు భద్రతా ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా శనివారం స్పెషల్ సెల్ బృందం ఎర్రకోట వద్ద భద్రతను పరీక్షించేందుకు ఒక మాక్ డ్రిల్ నిర్వహించింది. సాధారణ పౌరుల వలె దుస్తులు ధరించిన స్పెషల్ సెల్ సిబ్బంది, ఎవరి కంటా పడకుండా ఒక డమ్మీ పేలుడు పదార్థాన్ని కోట ప్రాంగణంలోకి తీసుకెళ్లి రహస్యంగా ఉంచారు. అయితే, ప్రధాన ద్వారం వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది దీనిని పసిగట్టలేకపోయారు. ఈ విషయం బయటపడటంతో ఉన్నతాధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని సిబ్బంది నిర్లక్ష్యంగా భావించి, బాధ్యులైన ఏడుగురు




కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లపై తక్షణమే చర్యలు తీసుకున్నారు. కొందరిని సస్పెండ్ చేయగా, మరికొందరిని మందలించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. డమ్మీ బాంబును తీసుకెళ్లిన బృందం ప్రధాన ద్వారం వద్ద భద్రతా తనిఖీలను దాటుకుని లోపలికి వెళ్లింది. సిబ్బంది దీనిని గుర్తించకపోవడం వారి అప్రమత్తతపై తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఓ సీనియర్ పోలీస్ అధికారి వ్యాఖ్యానించారు. ఈ ఘటనతో అప్రమత్తమైన అధికారులు ఎర్రకోట వద్ద భద్రతను పూర్తిస్థాయిలో సమీక్షించి, కట్టుదిట్టం చేస్తున్నారు. ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీతో పనిచేసే 700 ఏఐ ఆధారిత సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లతో నిఘాను పటిష్ఠం చేయనున్నారు.

# సంక్షిప్తంగా..

## పుతిన్‌పై రహస్యకుమార్తె తిరుగుబాటు

**ప్యారిస్,ఆగస్టు 5:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు వ్యతిరేకంగా ఆయన రహస్య కుమార్తెగా భావిస్తున్న యువతి చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా దూమారం రేపాయి. లక్షలాది మంది ప్రాణాలను బలిగొని, తన జీవితాన్ని కూడా నాశనం చేసిన వ్యక్తి ఆయనేనంటూ ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నో ఏళ్లుగా మౌనంగా ఉన్న ఆమె తొలిసారిగా తన తండ్రిగా భావిస్తున్న వ్యక్తిపై తిరుగుబాటు స్వరం వినిపించడం ప్రాధాన్యం సంతరించుకుంది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు, స్వెత్లానా క్రివోనోగిఖ్‌కు జన్మించిన కుమార్తెగా ఎలిజవేతా క్రివోనోగి(22)ను అంతర్జాతీయ మీడియా వర్గా



లు ఎప్పటినుంచో పేర్కొంటున్నాయి. స్వెత్లానా ఒకప్పుడు సాధారణ క్లీనింగ్ వర్కర్‌గా పనిచేసి, పుతిన్ అధికారంలోకి వచ్చాక అనూహ్యంగా అపార సంపదకు యజమానురాలయ్యారు. పండోరా పత్రాల వంటి లీకులు ఆమె ఆస్తుల వివరాలను బయటపెట్టాయి.

## తృణమూల్ ఎంపి పార్టీ చీఫ్‌విప్ పదవికి రాజీనామా



**కోల్‌కత్తా, ఆగస్టు 5:** తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో ఎంపీల మధ్య పెరుగుతున్న కలహాలపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సీరియస్ అయ్యారు. పార్టీ ఎంపీలు కల్యాణ్ బెనర్జీ మహువా మొయిత్రా మధ్య 'పంది','మహిళా వ్యతిరేకి', 'కొంపలు కూల్చే మహిళ'వంటి తీవ్రమైన పదాలతో సాగిన పరస్పర వాగ్వివాదంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీలో క్రమశిక్షణ పాటించాలని ఆమె ఎంపీలకు సూచించారు. ఈ ఘటన తర్వాత జరిగిన వర్చువల్ సమావేశంలో పార్టీ ఎంపీల మధ్య సమన్వయం లోపించిందని మమత చెప్పడంతో, దానికి బాధ్యత వహిస్తూ లోక్‌సభలో పార్టీ చీఫ్ విప్ పదవికి తాను రాజీనామా చేసినట్టు కల్యాణ్ బెనర్జీ తెలిపారు. ఎంపీలు పరస్పర విమర్శలకు దిగకుండా నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్ఆర్‌సీ) వంటి జాతీయ సమస్యలపై ప్రభుత్వంతో పోరాడాలని మమతా బెనర్జీ సూచించారు.

## భారత సంతతి ఆటోడ్రైవర్‌పై జాతి వివక్ష దాడి

**డబ్లిన్, ఆగస్టు 5:** ఐర్లాండ్‌లో భారత సంతతికి చెందిన క్యాబ్ డ్రైవర్‌పై దారుణమైన జాతి వివక్ష దాడి జరిగింది. మీ దేశానికి మీరు తిరిగి వెళ్లిపోండి అంటూ ఇద్దరు యువకులు ఆయనపై సీసాతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ ఘటన డబ్లిన్ శివారు ప్రాంతమైన బాలిమన్‌లోని పాపిన్‌ట్రీ సమీపంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. గత 23 ఏళ్లుగా ఐర్లాండ్‌లో నివసిస్తూ, పదేళ్లుగా క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్న లఖ్‌వీర్‌సింగ్ తన క్యాబ్‌లో ఇద్దరు యువకులను ఎక్కించుకున్నారు. వారు కోరిన ప్రాంతానికి చేర్చిన తర్వాత, అకస్మాత్తుగా ఆ యువకులు కారు డోర్ తెరిచి, తమ వెంట తెచ్చుకున్న సీసాతో లఖ్‌వీర్ సింగ్ తలపై రెండుసార్లు బలంగా కొట్టారు. అనంతరం మీ దేశానికి వెళ్లిపోండి అంటూ జాతి వివక్ష వ్యాఖ్యలు చేస్తూ అక్కడి



నుంచి పరారయ్యారు. ఈ ఊహించని దాడితో లఖ్‌వీర్ సింగ్ తీవ్ర రక్తస్రావంతో దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. సహాయం కోసం సమీపంలోని ఇళ్ల తలుపులు తట్టినా ఎవరూ స్పందించలేదు. చివరకు, ఆయనే అత్యవసర సేవలకు ఫోన్ చేసి సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు, పారామెడికల్ సిబ్బంది ఆయన్ను బ్యూమాంట్ ఆసుపత్రికి తరలించారు.

## కాలిఫోర్నియాలో కార్చిచ్చు.. 65వేల ఎకరాల్లో చెలరేగిన మంటలు

**వాషింగ్టన్, ఆగస్టు 5:** అమెరికాలోని సెంట్రల్ కాలిఫోర్నియాలో భారీ కార్చిచ్చు సంభవించింది. గత శుక్రవారం మొదలైన ఈ కార్చిచ్చు వేగంగా వ్యాపిస్తోంది. ఈ క్రమంలో గాలినాణ్యత క్షీణిస్తుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. 'గిఫోర్డ్'గా పేర్కొనే ఈ కార్చి చ్చు ప్రస్తుతం 65వేల ఎకరాలకుపైగా



విస్తరించింది. లాస్ ఏంజెలెస్, వెంచురా, కార్న్‌వంటి దక్షిణ కాలిఫోర్నియా కౌంటీల్లోని నివాసతులతో పాటు పొరుగునున్న లాస్‌వెగాస్‌లోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. సోమవారం నాటికి 3శాతం మాత్రమే మంటలను అదుపు లోకి తీసుకురాగలిగామని అధికారులు తెలిపారు.

# దిగ్విజయంగా 2025 హజ్ యాత్ర పూర్తి చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు - రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాషా

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** హజ్ యాత్ర కోసం విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ పునఃకేటాయింపు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ముస్లిం సమాజం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాషా తెలియజేశారు. వెలగపూడి సచివాలయం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాషా,. సభ్యులు కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందించారు. ఆ విజ్ఞాపన పత్రంలో తెలియజేసిన అంశాలు... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం విడుదల చేయవలసిందిగా కోరుచున్నామన్నారు. దానికి సంబంధించిన మార్గదర్శకాలను పేర్కొంటూ ప్రభుత్వ ఉత్తర్వులు (జివి) జారీ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. 2025 సంవత్సరానికి విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ ఎంచుకున్న తరువాత హైదరాబాద్ ఎంబార్కేషన్ పాయింట్ నుండి హజ్ యాత్రకు వెళ్లిన 72 మంది యాత్రికులకు ఒక్కొక్కరికి రూ. 1,00,000 ల ఆర్థిక సహాయం మంజూరు చేసి విడుదల చేయవలసిందిగా కోరుచున్నమన్నారు. దీనివల్ల భవిష్యత్తులో మరింత మంది హజ్ యాత్రికులు విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ ను ఎంచుకునేలా ప్రోత్సహించడంలో సహాయ పడుతుందన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో 2025 హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రికి రాష్ట్ర ముస్లిం సమాజం కృతజ్ఞతలు తెలిజేస్తుందన్నారు. 2025 సంవత్సరానికి రాష్ట్రం నుండి మొత్తం 1,618 హజ్ యాత్రికులు వెళ్లగా, రాష్ట్ర ప్రభుత్వం చేసిన విస్తృత ఏర్పాట్లతో వారి యాత్ర ఆధ్యాత్మికంగా, సంతృప్తికరంగా సాగిందన్నారు. విజయవాడ లేదా గుంటూరు పరిసర ప్రాంతాల్లో జాతీయ రహదారి పక్కన 5 నుండి 6 ఎకరాల స్థలాన్ని శాశ్వత హజ్ హౌస్ నిర్మాణం కోసం దిళిదీతి ద్వారా కేటాయించవలసిందిగా రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాషా తెలియజేశారు..

## స్వాతంత్ర్య వేడుకలకు హాలహర్వి సర్పంచ్‌కు ఆహ్వానం

**- ఉత్తమ సర్పంచ్‌గా ఎన్నికైన మల్లికార్జున**

**హాలహర్వి, ఆగస్టు 05, ప్రభాతవార్త;** కర్నూలు జిల్లా హాలహర్వి, మండలకేంద్రమైన హాలహర్వి సర్పంచ్ మల్లికార్జునకు కేంద్ర ప్రభుత్వం నుంచి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆహ్వానం వచ్చింది. ఈనెల 15వ తేదీన ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో హాలహర్వి సర్పంచ్ మల్లికార్జున పాల్గొననున్నారు. హాలహర్వి సర్పంచ్ మల్లికార్జున 2022లో సర్పంచుగా ఎన్నికయ్యారు. గడిచిన నాలుగు సంవత్సరాల్లో గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయినేజీ కాలువలు, తాగునీటి సమస్య పరిష్కారం, వాటర్ షెడ్ పథకం ద్వారా రైతులకు ఇంకుడు గుంతలు, పంపింగ్ మోటార్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి గ్రామాన్ని ఆదర్శ వంతంగా తీర్చిదిద్దారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు వృథా చేయకుండా గ్రామ అభివృద్ధి కోసం ఖర్చు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలో విద్యుత్ సౌకర్యం, పాఠశాలలో అభివృద్ధి తదితర అభివృద్ధి పనులు చేసి సర్పంచ్ మల్లికార్జున ఆదర్శంగా నిలిచారు. సర్పంచ్ మల్లికార్జున చేసిన అభివృద్ధి పనులను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆహ్వానిం చింది. దీంతో హాలహర్వి గ్రామ ప్రజలు సర్పంచ్ మల్లికార్జునను అభినందించారు.

## దుర్గమ్మ సేవలో మంత్రి అచ్చెన్నాయుడు



అచ్చెన్నాయుడు దంపతులకు దుర్గమ్మ చిత్రపటం అందిస్తున్న ఇఒ

ఇంద్రకీలాద్రి, ఆగస్టు 5, ప్రభాతవార్త దుర్గమ్మవారిని రాష్ట్ర మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు దంపతులు మంగళవారం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు ఇఒ వికె శీనా నాయక్ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

–ఉచిత ప్రసాదానికి విరాళం:

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే ఉచిత ప్రసాద వితరణకు రు.1లక్షను హైదరాబాద్‌కు చెందిన రమణారెడ్డి, అంజలి, వారి కుమారుడు లోకేష్‌రెడ్డి, కుమార్తె శరణ్య లు మంగళవారం ఆలయ ఇఒ వికె శీనా నాయక్‌కు విరాళంగా అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

## మామను చంపిన అల్లుడు

**- భార్యనుంచి దూరం చేశారని ఆవేశం.. కుప్పంలో సంఘటన !!**

**కుప్పం, ఆగస్టు 5 ప్రభాతవార్త** తన భార్యను తననుంచి కాపురానికి రాకుండా దూరం చేశారని భావించి మామను అల్లుడు బండరాయితో కొట్టి హతమార్చిన సంఘటన మంగళవారం చిత్తూరు జిల్లా కుప్పం పట్టణ సమీపంలో చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధి ంచి అర్బన్ సిఐ శ ంకరయ్య తెలిపిన మేరకు వివరాలిలా.. కుప్పం పట్టణంకు చెందిన లక్ష్మి అనే మహిళ తన కుమార్తెను తమిళనాడు రాష్ట్ర ం కృష్ణగిరికి చెందిన రాజ్‌కుమార్‌కు ఇచ్చి వివాహం చేసింది. కాగా రాజ్‌కుమార్ భార్య ఏడు నెలల క్రితం డెలివరీ అయింది. అయితే మూడు రోజులకే తన భార్యను తనతో పాటు పంపాలని రాజ్‌కుమార్ అత్త లక్ష్మిని కోరగా అనంతరం కొనా ్ళళ్లకు భర్త ఇంటికి వెళ్లిన లక్ష్మి కుమార్తె అనంతరం మరలా తన పుట్టింటికి చేరింది. ఈ నేపథ్యంలో సుమారు ఆర్నెల్ల కాలంగా తన భార్యను, తన కుటుంబాన్ని దూరం చేశారని అందుకు కారణం మామ అయిన తమిళనాడు రాష్ట్ర ం ధర్మపురికి చెందిన రామదాస్‌ను హతమార్చాలని నిర్ణయించుకున్నాడు. మంగళవారం మద్యం తాగే నెపంతో మామ రామదాస్‌ను తనతో పాటు తీసుకెళ్లిన రాజ్‌కుమార్ కమతమూరు సమీపంలో చెరువు వద్ద తన మామ రామదాస్‌ను బండరాయితో మోది హతమార్చాడన్నారు. సంఘటనా స్థలిని పరిశీలించి మృతదేహాన్ని పంచనామాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

**మంత్రి వి.సుభాష్**



భవన నిర్మాణ సంక్షేమ బోర్డు సమావేశంలో మంత్రి సుభాష్

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:**భవన నిర్మాణ, ఇతర రంగాల కార్మికుల, వారి కుటుంబాల సంక్షేమమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కార్మిక, కర్మాగార, బాయిలర్స్.వైద్య బీమా సేవల శాఖామంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ.ఇతర కార్మికుల సంక్షేమశాఖ కార్యాలయంలో కార్మిక సంక్షేమ బోర్డు సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశానికి హాజరైన మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల రక్షణకు కార్మిక శాఖ అనేక చర్యలు తీసకుంటుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కార్మికులు ఊచకోతకు గురయ్యారని, కూటిమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆయా రంగాల కార్మికుల సంక్షేమంకు పెద్దపీట వేశామన్నారు. అందులో భాగంగానే ప్రతి పట్టణంలో అడ్డాకూలీగా రోడ్లపై గంటల తరబడి నిరీక్షించే పరిస్థితి రాకుండ వారి కోసం పక్కా భవనాలను నిర్మించాలని ప్రతిపాదనను బోర్డు సమావేశంలో తీసుకున్నామన్నారు. పైలట్ ప్రాజెక్ట్ గా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో ఇంటిగ్రేటేడ్ కార్మిక భవనాలను నిర్మించనున్నామని, క్రమంగా ప్రతి నియోజకవర్గంలో ఒక భవనం నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేశానమన్నారు. అంతేకాకుండ కార్మకులు, వారి కుటుంబ సభ్యులు నైపుణ్యం పెంచే విధంగా వారికి నైపుణ్య శిక్షణ అందించనున్నామన్నారు. అలాగే ప్రతి ఫ్యాక్టరీలో ఒక సేఫ్టీ అధికారిని ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేస్తున్నామని, దీంతో ప్రమాదాల సంఖ్య క్రమంగా తగ్గముఖం పడతాయన్నారు. ఇందుకోసం యూనివర్సిటీలతో ఎంఓయు చేసుకున్నామని వివరించారు.మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టగానే పెట్టుబడిదారుల్లో నమ్మకం పెరిగిందని, పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు తరలి వస్తున్నారని, దీంతో మన రాష్ట్రంలో కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. ఏడాదికి 50 రోజుల కంటే ఎక్కువ పనిచేసేవారిని కార్మికులుగా గుర్తిస్తున్నామని, నరేగా కార్మికులను గుర్తించడంతో రాష్ట్రంలో దాదాపు 15 లక్షల మంది కార్మికుల సంఖ్య పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో సెస్స్ వసూళ్ల శాతం పెంచటం దృష్టి సారించనున్నామని, వారి రక్షణ కోసం సెస్స్ వసూళ్లపై దృష్టిసారించామన్నారు.

## సమస్యల పరిష్కారానికి 'టీ తాగుతూ చర్చించుకుందాం' కార్యక్రమానికి శ్రీకారం




కలెక్టరేట్ క్యాంటీన్ ఆవరణలో ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగుల టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమం

చిత్తూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త: ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికే ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో టీ తాగుతూ చర్చించుకుందాం కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు జిల్లా ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు శివయ్య అన్నారు. కలెక్టరేట్‌లోని క్యాంటీన్‌లో మంగళవారం జిల్లా ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో టీ తాగుతూ చర్చించకుందాం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఉద్యోగులు హాజరై టీ తాగుతూ వారి సమస్యలను చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు శివయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి తమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ టీ తాగుతూ చర్చించుకుందాం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదికి పైగా కావచ్చినా ఉద్యోగుల సమస్యలపై ఇప్పటి వరకు స్పందించలేదన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఉద్యోగులకు 25 వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సి వుందని, ఈ మొత్తంను ఎలా చెల్లిస్తుందనే విషయం అర్థం కావడం లేదన్నారు. జిల్లా కేంద్రాలు, పరిసర మండలాల్లో ఖాళీగా వున్న ప్రభుత్వ స్థలాలను ఇళ్ళ స్థలాల రూపంలో ఉద్యోగులకు ఇచ్చి వారికి ఇవ్వాల్సిన బకాయిలను జమ చేస్తే ప్రభుత్వ ఉద్యోగులకు సొంత ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పించినట్లు అవుతుందని తమ యూనియన్ అభిప్రాయం అన్నారు. ఉద్యోగులకు సంబంధించి ఎద్దైనా సమస్యలు వుంటే తన దృష్టికి తీసుకువస్తే వాటిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడానికి చర్యలు తీసుకంటామన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఈ కార్యక్రమంను చేపట్టడం లేదని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ఐదేళ్ళుగా పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు ఏవి అందలేదని, వారి పిల్లలకు వివాహాది కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘ నాయకులు నరేష్‌బాబు, దేవకుమార్, బాలాజీరెడ్డి, ప్రసాద్, మనోజ్, గౌరీశంకర్, పూర్ణం, గిరి, శైలజ, సౌజన్య, విజయ, మోహన్, పయణి తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్

**- 50 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం**



**నెల్లూరు క్రైమ్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** గత 5 రోజుల కిందట వేదయపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీని పోలీసులు స్వల్ప కాలంలో ఛేదించారు. వివరాల్లోకి వెళితే ఈనెల ఒకటో తేదీ స్థానిక జీవిఆర్ఆర్ కళాశాల సమీపంలో ఉన్న ఖాన్ ప్రాపర్టీస్ కార్యాలయంలో చోరీ జరిగింది. ఈ చోరీపై కేసు నమోదు చేసుకున్న వేదయపాలెం పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. వేదయపాలెం పోలీస్ స్టేషన్ సిఐ కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది చోరీ చేసిన వ్యక్తుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో స్టేషన్ పరిధిలోని అంబర్ వుడ్ స్కూల్ సమీపంలోను అనుమానాస్పదంగా తిరుగుతున్న పఠాన్ అష్రాఫ్ ఖాన్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతన్ని విచారించగా ఖాన్ ప్రాపర్టీస్ లో దొంగతనానికి పాల్పడింది అతనేనని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. అతని వద్ద నుండి సుమారు 50 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు.

అతి స్వల్ప సమయంలో కేసును ఛేదించిన వేదయపాలెం పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు. త్వరితగతిన కేసులు ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన సీఐ శ్రీనివాసరావు, ఎస్సైలు నవీన్, సాయి కళ్యాణ్, ఇతర సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# ఎరువుల సరఫరా పెరిగేలా ప్రణాళిక రూపొందించాలి



**- సొసైటీలు, మార్క్‌ఫెడ్‌లకు ఎరువుల సరఫరా ఆలస్యం కాకూడదు: మంత్రి అచ్చెన్నాయుడు**

**విజయవాడ, ఆగస్ట్5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ కు అన్ని సహకార సంస్థలలో, ప్రైవేట్ కంపెనీలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండాలని, కొరత సంభవించే అవకాశం ఉంటే ముందుగానే గ్రహించి ఎరువుల సరఫరా పెరిగేలా వ్యవసాయ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఎరువులు, వాటి సరఫరా, కొన్ని ప్రాంతాలలో యూరియా సరఫరాపై అందుతున్న సమాచారం పై మంగళవారం విజయవాడలో వ్యవసాయ అధికారులు, జిల్లా కలెక్టర్లతో మంత్రి అచ్చెన్నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ రైతు ఎరువుల కోసం ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి సహకార సంస్థను అధికారులు పర్యవేక్షిస్తూ, అందరికి ఎరువులు అందుతున్నాయా లేదా అని తనిఖీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా ముందు చూపుతో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తో సంప్రదించి మిగిలిన రాష్ట్రాల కంటే ఎక్కువ పరిమాణంలో ఎరువులను రాష్ట్రానికి తెప్పించినా కూడా పలు ప్రాంతాలలో యూరియా సరఫరాపై పత్రికలలో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్న వార్తలు వస్తున్నాయన్న విషయాన్ని గ్రహించి వాటి కారణాల గురించి మంత్రి వాకబు చేశారు. శ్రీకాకుళం జిల్లాలో ఎరువుల కొరత అంటూ వచ్చిన వార్తలపై కలెక్టర్ ను మంత్రి ప్రశ్నించగా వంశధార ప్రాజెక్టు లో ముందుగా నీటిని విడుదల చేయడం వల్ల విస్తీర్ణం పెరిగిందని, జిల్లాకు 12000 మెట్రిక్ టన్నుల ఎరువుల అవసరం ఉందని అందుకు గాను 18000 మెట్రిక్ టన్నుల ఎరువులు (9000 సొసైటీలు+ 9000 ప్రైవేట్ కంపెనీలకు) అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ మంత్రికి వివరించారు. రైతులు ప్రైవేట్ డీలర్ల వద్ద ఎరువులు కొనటానికి విముఖత చూపిస్తున్నారని , వారు గ్రామంలో ఉన్న రైతు సేవాకేంద్రాలకు ఎరువులు అందించాలని కోరుతున్నారని తెలిపారు. గతంలో ఎరువుల తక్కువ అవసరం ఉన్న ఆర్ ఎస్ కే (ళిళీరీ) లకు ఎక్కువ మొత్తంలో ఎరువులు పంపిణీ చేశారని తెలిపారు. ప్రభుత్వ కోట 50 శాతం ఎరువులు మన్యం, విజయనగరం జిల్లాల సొసైటీలు, ఆర్ ఎస్ కే (ళిళీరీ) లకు వెళ్తున్నాయని, శ్రీకాకుళం జిల్లాకు ప్రైవేట్ డీలర్ లకు వెళ్తున్నాయని తెలిపారు. ప్రైవేట్ డీలర్ల వద్ద వీఆర్ఓ ల పర్యవేక్షణలో అమ్మిస్తున్నామని తెలిపారు. నంద్యాల, అవనిగడ్డ కు సంబంధించి వచ్చిన వార్తలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చిన్న చిన్న విషయాలను కొండంతలుగా ప్రచారం చేసి కొంత మంది ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలని చూస్తున్నారని, వారికి అవకాశం ఇవ్వకూడదు కలెక్టర్లకు మంత్రి సూచించారు. జూలై, ఆగస్ట్ నెలలకు సంబంధించి రాష్ట్రానికి రావల్సిన బకాయి ఎరువులను వెంటనే రాష్ట్రానికి పంపాలని కేంద్రాన్ని కోరడం జరిగిందని వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు మంత్రికి వివరించారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తో మాట్లాడి త్వరితగతిన యూరియాను రాష్ట్రానికి వచ్చేలా చొరవ చూపుతామన్నారు.

## మద్యం కుంభకోణం కేసులో వైసిపి ఎంపి మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ఎసిబి కోర్టు తీర్పు రిజర్వ్

**విజయవాడ, ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది. ఏసీబీ కోర్టులో బెయిల్ పిటిషన్‌పై మంగళవారం వాదనలు ముగిశాయి. ఈ నేపథ్యంలోఈ నెల 12వ తేదీ బెయిల్ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేయనుంది. అయితే లిక్కర్ స్కామ్ కేసులో ఏ4గా మిథున్ రెడ్డి ఉన్నారు.ఈ కేసులో అరెస్టయిన ఆయన ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ మద్యం స్కామ్‌కు సంబంధించి ముగ్గురు వ్యక్తులు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఎక్కడా మిథున్ రెడ్డి పాత్ర ఉందని చెప్పలేదంటూ ఆయన తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. అలాగే మిథున్ రెడ్డిని సిట్ కస్టడీకి ఇప్పటి వరకు కోరలేదని వారు తెలిపారు. లిక్కర్ స్కామ్ జరగలేదని.. ఈ కేసులో అసలు మిథున్ రెడ్డి పాత్ర లేదని ఏసీబీ కోర్టుకు వారు స్పష్టం చేశారు. దాంతో మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు.సెట్ తరఫు న్యాయవాదులు వాదిస్తూ.. డి కార్ట్ లాజిస్టిక్స్, స్పై ఆగ్రోస్ నుంచి నగదు మిథున్ రెడ్డి కంపెనీల్లో బదిలీ జరిగింది ఏసీబీ కోర్టుకు ప్రభుత్వ తరఫు న్యాయవాది ఈ సందర్భంగా తెలియజేశారు. పీఎల్ఆర్ కంపెనీ లావాదేవీల్లో లిక్కర్ నగదు బదిలీ అయినట్లు సిట్ ఇప్పటికే గుర్తించిందని ప్రభుత్వ తరఫు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయవద్దంటూ కోర్టును అభ్యర్థించారు. మంగళవారం ఈ వాదనలు విన్న ఏసీబీ కోర్టు తన తీర్పును రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించింది ,ఇక ఇదే కేసులో నిందితునిగా ఉన్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి బెయిల్ పిటిషన్‌పై కోర్టు విచారించింది.విచారణ మరల వాయిదా వేసింది.

## వైయస్ఆర్‌సిపి ఎంపి మిథున్ రెడ్డి పై చంద్రబాబు తప్పుడు కేసులు బనాయించారు

**ఆరోపించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ**

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఆగస్టు 5 (ప్రభాతవార్త):** వైయస్ఆర్‌సీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పై సిఎం చంద్రబాబు నాయుడు అన్యాయంగా తప్పుడు కేసులు బనాయించి సెంట్రల్ జైల్లో పెట్టించారని మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ,పినిపే విశ్వరూప్ లు విమర్శించారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో ములాఖత్ అయ్యేందుకు వచ్చిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ఎంపీ మిథున్ రెడ్డి పై చంద్రబాబు నాయుడు అన్యాయంగా తప్పుడు కేసులు పెట్టినందుకు జైల్లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని కలిసేందుకు వచ్చానన్నారు.అధికార బలంతో ఎన్ని తప్పుడు కేసులు బనాయించినా కోర్టులో వాటిని రుజువు చేయలేరని త్వరలోనే మిథున్ రెడ్డి నిర్దోషిగా బయటకు వస్తారని రామచంద్రారెడ్డి అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమై వారిని తప్పుదోవ పట్టించేందుకు ప్రతి పక్ష నేతలపై కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు.

జైలు దగ్గర కలిసిన ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్,రుడా మాజీ చైర్పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి,మాజీ పార్లమెంట్ సభ్యులు వంగ గీతా,మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలకృష్ణ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేలో ఉద్యోగ విరమణ చేసిన సిబ్బందికి రూ.8.25కోట్ల బకాయిల చెల్లింపులు



పదవి విరమణ చేసిన రైల్వే సిబ్బందికి బకాయిలను అందచేస్తున్న డిఆర్ఎం గుప్తా

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 5,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో జూలై మాసంలో ఉద్యోగ విరమణ గావించిన సిబ్బందికి డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా రూ.8.25కోట్ల బకాయిలను, పెన్షన్ సంబంధిత కీలక పత్రాలను లబ్దిదారులకు అందచేశారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన బకాయిల చెల్లింపుల కార్యక్రమంలో డివిజన్ పరిధిలో జూలై నెలలో వివిధ విభాగాలలో,స్టేషన్లలో పనిచేసిన 15మంది రైల్వే సిబ్బంది పదవి విరమణ చేశారు. వీరికి రూ.7,11,14,331లను,వీరితో పాటు వివిధ కారణాల వల్ల ఉద్యోగ విరమణ చేసిన మరో 8మందికి సంబంధించి రూ.1,14,39,256లను కలిపి మొత్తం 23మంది లబ్దిదారులకు రూ.8,25,53,587లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిపిఓహెచ్ఎల్ఎన్ ప్రసాద్, సీనియర్ డిఎఫ్ఎం వై.సందీప్,పర్సనల్ బ్రాంచి సెటెల్మెంట్ విభాగం చీఫ్ ఆఫీస్ సుపరింటెండెంట్ మాబూ,పర్సనల్,అకౌంట్స్,విభాగాలకు చెందిన సంబంధిత అధికారులు,వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్లు, సీనియర్ సబార్డినేట్లు తదితరులు పాల్గొన్నారు.

## లేఔట్ క్రమబద్ధీకరణ పథకం నోటిఫికేషన్ గడువులోగా చేసిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకే అనుమతి

**- పురపాలక ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్**

**విజయవాడ,ఆగస్టు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** లేఔట్ క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) నోటిఫికేషన్ జారీ అయిన జులై 26వ తేదీ నుంచి నిర్దేశించిన 90 రోజుల గడువులోగా ధరఖాస్తులు చేసుకోనట్లైతే...ఆ తర్వాత అనుమతించేది లేదని పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన పోర్టల్ హెచ్‌టిటిపిఎస్:/ఆర్ఎస్‌డిటిసిపి.ఎపి.జిఒవి.ఇన్ ద్వారా ధరఖాస్తులు చేసుకోవాలని సోమవారం ఒక ప్రకటనలో సూచించారు.2025 జూన్ 30కి ముందు రిజిస్ట్రేషన్ చేసిన ప్లాట్లే క్రమబద్ధీకరించుకునే వీలుంది.వ్యక్తిగతంగా ప్లాట్ యజమానులు,కాలనీ సంక్షేమ సంఘాలు,డెలపర్లు ధరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్క ప్లాట్ అయినా నిర్దేశించిన కటాఫ్ తేదీకి ముందు విక్రయించినా...లేఔట్ మొత్తం క్రమబద్ధీకరణకు అర్హత సాధిస్తుంది. అమరావతి రాజధాని ప్రాంతం మినహా మిగిలిన మున్సిపాలిటీలు,పట్టణాభివృద్ధి సంస్థలు,మాస్టర్‌ప్లాన్ గల గ్రామ పంచాయితీల్లో నిబంధనలకు లోబడి లేఔట్‌లు క్రమబద్ధీకరించుకోవచ్చు'అని సురేష్‌కుమార్ పేర్కొన్నారు.ఫీజుల్లోనూ రాయితీ...'క్రమబద్ధీకరణకు నిర్ణయించిన రుసుములు(ఫీజులు) ధరఖాస్తు చేసిన 45 రోజుల్లోగా చెల్లిస్తే ఫీజు మొత్తంలో 10%రాయితీ,90 రోజుల్లోగా చెల్లిస్తే 5% రాయితీ వర్తిస్తుంది. ప్రభుత్వ భూములు,చెరువులు,రహదారులకు కేటాయించిన భూములు,వివాదాస్పద స్థలాలు,వరద ముప్పు ప్రాంతాలు,గ్రీన్ బఫర్ జోన్లు,తీరప్రాంత నియంత్రణ మండలి (సీఆర్‌జడ్) పరిధిలో ప్లాట్లు,లేఔట్లలో ఎల్ఆర్ఎస్ అనుమతించరు. క్రమబద్ధీకరణ కింద వసూలు చేసిన ఫీజు మొత్తాలు ఆయా ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకే ప్రభుత్వం ఖర్చు చేస్తుంది'అని సురేష్‌కుమార్ వివరించారు.

## సీమ,అజ్మీర్‌ల మీదుగా కోయంబత్తూరు-జైపూర్ మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 5,ప్రభాతవార్త** రాయలసీమ ముస్లింల ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన అజ్మీర్‌ల మీదుగా కోయంబత్తూరు,జైపూర్, కోయంబత్తూరుల మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కోయంబత్తూరు నుంచి జైపూర్ వెళ్లేనెంబర్ 06181ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 7నుంచి సెప్టెంబరు 4వరకు ప్రతి గురువారం తెల్లవారు జామున 2.30గంటలకు కోయంబత్తూరులో బయలుదేరి రెండోరోజు మధ్యాహ్నం 1.25గంటలకు జైపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో జైపూర్ నుంచి కోయంబత్తూరు వెళ్లేనెంబర్ 06182ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 10నుంచి సెప్టెంబరు 7వరకు ప్రతి ఆదివారం రాత్రి 10.15గంటలకు జైపూర్‌లో బయలుదేరి మూడవరోజు ఉదయం 8.30గంటలకు కోయంబత్తూరు చేరుకుంటుంది.ఈ రైలు సర్వీసులు తెలుగు రాష్ట్రాల్లో రేణిగుంట, కడప,ఎర్రగుంట్ల,గుత్తి,డోన్,కర్నూలు,గద్వాల,మహబూబ్‌నగర్,కాచిగూడ,కామారెడ్డి,నిజామాబాద్ స్టేషన్‌లతో పాటు తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్,రాజస్థాన్ రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

## మెప్మా ఉద్యోగులకు అదనంగా రూ.10 వేలు అలవెన్స్

**త్వరలోనే అధికారిక ఉత్తర్వులు**

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** తెలంగాణలోని మెప్మా ఉద్యోగులకు శుభవార్త. త్వరలోనే అలెవెన్సులతో కూడిన పూర్తి జీతం అందనుంది. రూ.10 వేల అలవెన్సు అదనంగా ఇవ్వనున్నారు. గత యేడాది ఆగస్టులో సెర్ప్ సిబ్బందితో సమానంగా పూర్తి పేస్కేల్ పొందుతున్న 378 మంది ఉద్యోగులకు.. మే నెల నుంచి తగ్గిపోయిన జీతాలు త్వరలో మళ్లీ పూర్తి స్థాయిలో రానున్నాయి. అలవెన్సుల విషయమై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక ఆధారంగా..వారికి తిరిగి రూ.32 వేల వరకు జీతం ఇవ్వా లని నిర్ణయించినట్లు సమాచారం.పురపాలక సంస్థల్లో పేదరిక నిర్మూలన పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు త్వరలో ప్రభుత్వం నుంచి ఒక శుభవార్త అందనుంది. వారికి అన్నిరకాల అలవెన్స్‌లతో కూడిన పూర్తి వేతనం ఇవ్వ డానికి ప్రభుత్వం సిద్ధమైనట్లు సమాచారం. ప్రస్తుత వేతనంతో పాటు అదనంగా రూ.10 వేలు ఇచ్చేందుకు సర్కార్ రెడీగా ఉన్నట్లు తెలిసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు త్వరలోనే జారీ కానున్నాయని ఉన్నత స్థాయి వర్గాల ద్వారా తెలిసింది. కాగా, మెప్మాలో పనిచేస్తున్న 378 మంది ఉద్యోగులకు గత యేడాది ఆగస్టులో సెర్ప్ సిబ్బంది మాదిరిగానే పూర్తి పేస్కేల్ అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వారు ఈ ఏడాది ఏప్రిల్ వరకు ప్రతి నెలా సుమారు రూ.32,000 వేతనం పొందేవారు.అయితే మే నెల నుంచి వారి వేతనంలో దాదాపు రూ.10 వేల వరకు తగ్గించి ఇవ్వడం ప్రారంభించారు. భవిష్యత్తులో ఆర్థికపరమైన సమస్యలు తలెత్తకుండా ఉండటానికి అలవెన్సులను తాత్కాలికంగా నిలిపివేసినట్లు పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ, అలవెన్స్‌లతో కూడిన పూర్తి వేతనం ఇవ్వాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. 8న కేంద్రమంత్రి బండి సంజయ్ వాంగ్మూలం

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాత వార్త:**రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబం ధించి కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ నెల 8న ఈ కేసు ను విచారిస్తున్న సిట్ అధికారుల ఎదుట హాజరు కానున్నారు. ఈ మేరకు ఆయన సిట్ అధికారులకు మంగళవారం నాడు లేఖ ద్వారా సమాచారం అందించారు.

## పండరీపురం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పట్టణం, గణపవరం వృద్ధాశ్రమాలలో అన్నదానం

**నాదెండ్ల,ఆగస్టు5,ప్రభాతవార్త:** పండరీపురం రోటరిక్లబ్ ఆధ్వర్యంలో గణపవరం గ్రామంలోని తులసీవనం వృద్ధాశ్రమంలో, పట్టణంలోని ప్రశాంతి వృద్ధాశ్రమంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని క్లబ్ మాజీ అధ్యక్షుడు సయ్యద్ జానీభాష తల్లి దండ్రుల వర్ధంతి సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బోనం వెంకటేశ్వరరావు, కార్యదర్శి దోరడ్ల మనోజ్‌కుమార్, కోశాధికారి జంపని శ్రీనివాసరావు, క్లబ్ డైరక్టర్లు సింగారావు, కెఎస్ఆర్‌ఎపి రాజు, పి రాఘవయ్య, అలంగార్ మోహన్, చెంచు పున్నయ్య, ఆదినారాయణ రెడ్డి, దాసునాయన, లింగయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.



## నాదెండ్ల, చిలకలూరిపేట మండలాలలో నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేయూ ప్రాంతాలు

**నాదెండ్ల,ఆగస్టు5,ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామంలో విద్యుత్‌లైన్ల మరమ్మత్తుల కారణంగా వేలూరురోడ్, గణపవరం నుండి తిమ్మాపురం వరకు జాతీయ రహదారికి ఇరువైపులా, సినిమాహల్ రోడ్, ముప్పా వారి వీధి, తిమ్మాపురం డొంక ప్రాంతాలకు బుధవారం ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 2 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ మంగళవారం తెలిపారు. అదేవిధంగా చిలకలూరిపేట రూరల్ మండలంలోని వేలూరు ఫీడర్‌లో కొత్త లైన్లు ఏర్పాటు చేస్తున్నందువలన వేలూరు, కుక్కపల్లివారిపాలెం, పంగులూరివారిపాలెం, సందెపూడి, తుర్లపాడు, గణేషునివారిపాలెం గ్రామాలకు ఉదయం 7గంటలనుంచి మధ్యాహ్నం 1గంటవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ డిఈఈ తెలిపారు. కావున వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని కలిగించే సుంకాల పెంపు

**గుంటూరు కల్చరల్,ఆగష్టు 5,ప్రభాతవార్త :** ఆగష్టు 1నుంచి భారత ఎగుమతులపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 25శాతం అదనపు దిగుమతి సుంకం విధించడం పెనాల్టీని కూడా విధిస్తానని హెచ్చరించడం భారత్‌పట్ల అతని వ్యతిరేక భావానికి నిదర్శనమని తానేం చెబితే భారత్ అలా వినాలనే గర్వంతో విర్రవీగుతూ ఉన్నదానికి సాక్ష్యమని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. చర్చలో విశ్లేషకులు రాజ్యాంగ చర్చా వేదిక కన్వీనర్ అవధానుల హరి మాట్లాడుతూ అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై సుమారు 4నెలలుగా మనదేశ పాలకులు,అధికారులు అమెరికాతో చర్చ జరిపారని మోడీకి ట్రంప్‌కు ఉన్న స్నేహబంధంతో సానుకూల వాణిజ్య ఒప్పందం కుదరబోతుందని జూలై 29వరకు వివిధ రూపాల్లో ప్రచారం చేసుకున్నారన్నారు.అయితే జూలై 30న 25శాతం సుంకాన్ని పెంపుతూ ట్రంప్‌చేసిన ప్రకటన హెచ్చరిక దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు.చర్చలో విద్యావేత్త చంద్రయ్య,మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి,ఆర్‌వి సింగరయ్య తదితరులు ప్రసంగించారు.

## విద్యుత్తు స్మార్ట్‌మీటర్లకు వేతిరంగా రైతులు ధర్నా

**కొల్లిపర,ఆగస్టు5,ప్రభాతవార్త:** మా ఇంటికి..పొలానికి స్మార్ట్‌మీటర్ బిగించవద్దు...బిగించిన స్మార్ట్ మీటర్లను తొలగించాలని కోరుతూ కొల్లిపర




మండలం మున్నంగి గ్రామంలో రైతులు ధర్నా చేసి సచివాలయంలో మంగళవారం వినతి పత్రం అందజేసారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం స్మార్ట్ మీటర్లు బిగించినట్లయితే 9 వేల నుండి 18 వేల రూపాయలు వరకు వినియోగదారులు చెల్లించే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.స్మార్ట్ మీటర్లు కారణంగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఉండదన్నారు.కార్యక్రమంలో కొమ్మారెడ్డి రంగారెడ్డి,ఆరిగ బోస్‌రెడ్డి సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్అండ్ఎన్ కళాశాల ఎన్‌సిసి విద్యార్థులకు బి-సర్టిఫికేట్లు ప్రధానం

నరసరావుపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త : ఎస్ఎస్అండ్ఎన్ కళాశాలకు చెందిన ఎన్‌సిసి క్యాడెట్లకు బి-సర్టిఫికేట్లు మంగళవారం ప్రధానంచేసారు. వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ ఎంఎస్ సుధీర్, ఎన్‌సిసి ఆఫీసర్ మేజర్ బిఎస్ఆర్‌కె రాజు తెలిపారు. 23వ ఆంధ్ర బెటాలియన్‌కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ గోపాల్ త్రిపాఠి, ఏఓ లెఫ్టినెంట్ కల్నల్ ఎన్ఎస్ పరమార్, సుబేదర్ మేజర్ నజీర్ అహమ్మద్‌లు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు సర్టిఫికేట్లు అందించారు. ఎన్‌సిసి క్యాడెట్లుకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌పోలీస్, సిఆర్‌పిఎఫ్, బిఎస్ఎఫ్ తదితర విభాగాలలో అత్యధిక ప్రాధన్యత ఎన్‌సిసి క్యాడెట్లుకు లభిస్తుందన్నారు. స్థానిక కళాశాల నుండి28మంది బి-సర్టిఫికేట్లు పొందటం జరిగిందన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస సాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా బాల్ బ్యాడ్మింటన్ జట్టుకు కృష్ణవేణి విద్యార్ధిని ఎంపిక

నకరికల్లు, ఆగస్టు 5 ప్రభాతవార్త : గుంటూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సీనియర్ జట్టుకు స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్ధిని కె కావ్య ఎంపికయ్యారు. కావ్య అభినందన కార్యక్రమం కళాశాలలో మంగళవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు కార్యక్రమంలో వివరాలు తెలిపారు. గుంటూరులో ఈ నెల 3వ తేదిన నిర్వహించిన పోటీలలో సీనియర్ బాలికల విభాగంలో కె కావ్యమంచి ప్రతిభ చూపారని పేర్కొన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన కావ్య ఈ నెల 29 నుండి 31వరకు ప్రకాశం జిల్లా చేవూరులో నిర్వహించే అంతర్ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు తరుపున ప్రాతినిధ్యం వహించనున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, పిడి ఈదర ఆదిబాబు, డైరెక్టర్ నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఏపి బిజెపి చీఫ్ మాధవ్ బాపట్లకు రాక

**బాపట్ల,ఆగస్టు5,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షులుగా పివిఎన్ మాధవ్‌ఈనెల 6వ తేదీన బాపట్ల రానున్నారు.దీనికి సంబంధించి జిల్లా బిజెపి పార్టీ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఆపార్టీజిల్లా అధ్యక్షుడు బంగారు బాబు ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షుడికి ఘనస్వాగతం పలికేందుకు సన్నాహాలుచేస్తు న్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులుపివిఎన్ మాధవ్ కు బాపట్ల తోఅవినాభావ సంబంధం ఉంది. ఇక్కడి రామానుజ కూటమిని ఆయన తాతయ్య హయాంలో ఏర్పాటు చేశారు. నేడు రాష్ట్రస్థాయిలో బిజెపి నేతగా పగ్గాలు చేపట్టటం పట్ల ఈ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ పోకల వంశీ నాగేంద్ర మాధవ్ బాపట్ల రాక సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నుంచి బిజెపి రాష్ట్ర కార్య వర్గంలోని వివిధ పదవులను మాధవ్‌చేపట్టారు. యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, జాతీయ కార్యదర్శిగా సేవలు అందించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిచి శాసన మండలిలో బిజెపి ఫ్లోర్ లీడర్ గా వ్యవహరించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా మాధవ్ ఎన్నికవటంతో బాపట్ల ప్రాంతంలో అనేకమంది హర్షం వ్యక్తం చేశారు. బాపట్లలో ఈ ప్రాంతంతో ఎంతో అవినాభావ సంబంధం ఉన్న మాధవ్‌కు రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా నియమితులై తొలిసారిగా బాపట్ల విచ్చేస్తున్న సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# పేదలకు అండ సిఎం సహాయనిధి

**బాపట్ల,ఆగస్టు5,ప్రభాతవార్త:** పేదలకు వరం సిఎం సహాయనిధిఅని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర



వర్మ అన్నారు.మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద లబ్ధిదారులకు నగదు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీయం సహాయ నిధి నుండి రూ. 13,52,443 విలువ గల చెక్కులు పంపిణీ చేయటం జరిగిందన్నారు.పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించుటకు సిఎం సహాయ నిధి అందించటం జరుగుతుందన్నారు.పిట్టలవానిపాలెం మండలంలో అర్హులైన 22 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన సిఎం చెక్కులను లబ్ధిదారులకు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగానిలుస్తుందని అన్నారు. వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని,అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.

## చుండూరు నెత్తుటి గాయాలకు నేటికి మూడున్నర దశాబ్దాలు

### -సుప్రీం కోర్టులో కునారిల్లుతూ, గడప దాటని చుండూరు నరమేధం కేసు

**తెనాలి,చుండూరు ఆగస్టు 5: (ప్రభాతవార్త):** చుండూరు నెత్తుటి గాయాలకు నేటితో మూడున్నర దశాబ్దాలు పూర్తవుతుంది. యావత్ భారతదేశాన్ని కుదిపేసిన ఈ కేసు సంఘటనకు సంబంధించిన పూర్వపరాలు ఇలాఉన్నాయి. విద్యా, విజ్ఞాన రంగంలో మూలవిరాట్టులుగా దూసుకుపోతున్న చుండూరు దళితులపై పెత్తందార కులాలు కన్నెర్రజేశాయి. వారి ఎదుగుదలను జీర్ణించుకోలేని, ఈ సంపన్న కులాలు, పథకం ప్రకారం ఓ ప్రణాళికను రూపొందించుకున్నారు. గ్రామంలో ప్రదర్శించిన,చింతామణి నాటకం, సినిమా హాల్లో జరిగిన చిన్న, చిన్న గొడవలను సాకుగా చూపి, పథకం రచించారు. ప్రభుత్వాధికారులను, తమ గుప్పెట్లో పెట్టుకుని, 1991 ఆగస్టు 6న మారణాయుధాలతో చుండూరు దళితులపై దాడులు నిర్వహించి, వెంటాడి,వేధించి, దొరికిన వారినిదొరికినట్లు ఎక్కడి కక్కడ 8 మందిని క్రూరాతి క్రూరంగా చంపి పొట్టన పెట్టుకున్నారు. కొందరిని గోతాల్లో కుక్కి తుంగభద్రం కాలువలో కలిపేశారు. ఈ సంఘటనలో చనిపోయిన వారు1. జాలాది మత్తయ్య ,2.జాలాది ఇమ్మానియేలు,3. అంగలకుదురు రాజమోహన్,4. సంకురు సంసోను, 5.మండ్రు రమేష్,6.దేవరపల్లి జయరాజ్,7. మల్లెల సుబ్బారావు, 8.జాలాది ఇస్సాకు, సంఘటన పై చలించి గుండె ఆగిచనిపోయిన 9.మండ్రు పరిశుద్ధ రావు,దీనిపై న్యాయపోరాటం నిర్వహిస్తూ దీక్షా శిబిరంలో కూర్చున్న 10.కొమ్మెర్ల అనిల్ కుమార్,ను( పోలీసులు కాల్చి చంపారు) .ఢిల్లీ వీధుల్లో న్యాయపోరాటం నిర్వహించే క్రమంలో ఓ ప్రమాదం జరిగి, గూడూరు లేయమ్మ ప్రాణాలు కోల్పోయింది. ఈమెతో మొత్తం 11 మంది మృతి చెందిన వారిలో ఉన్నారు. దళిత మహాసభ వ్యవస్థాపకుడు డాక్టర్ కత్తి పద్మారావు నేతృత్వంలో బాధితుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహించిన పోరాట ఫలితంగా, బాధితులకు పునరావాసం, సహాయ సహకారాలు అందించారు.కేసు విచారణకు నోచుకోకుండా అనేక మలుపులు తిరిగి 15 ఏళ్ల తర్వాత బాధితుల కోరిక మేరకు చుండూరులోనే ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు చేశారు.ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం న్యాయస్థానంలో, ఏడాది పాటు రెగ్యులర్ విచారణ జరిగిన అనంతరం జూలై 31 2007న 21 మందికి జీవిత ఖైదు 35 మందికి ఏడాది జైలు శిక్ష విధించారు. కేసులో ముద్దాయిలకు శిక్షలు పడేందుకు ప్రత్యేక పబ్లిక్ పాసిక్యూటర్ గా భువనగిరి చంద్రశేఖర్, తీవ్రంగా కృషి చేశారు. ఎస్సీ ఎస్టీ కేసు భారతదేశంలో మొట్టమొదటిసారిగా గెలిపించిన భువనగిరి





చంద్రశేఖర్ కు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. శివనాగేశ్వరరావు, బాధితుల పక్షాన కృషి చేసిన బాధిత పోరాట కమిటీ అధ్యక్షుడు జాలాది మోజెస్ కు, మానవతావాదులు, సమతవాదులు, ప్రజా సంఘాలు అభినందనలు తెలిపారు. తీర్పు రోజు ఢిల్లీ నుండి పెద్ద ఎత్తున ప్రముఖ మీడియా సంస్థలు చుండూరు వచ్చిన సందర్భం ఉంది. ముద్దాయిలను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ సందర్భంలో ముద్దాయిల కుటుంబ సభ్యులు,బంధువులు, న్యాయస్థానం వద్ద కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం తీర్పు పై ముద్దాయిలు హైకోర్టుకు ఆపిల్ చేసుకున్నారు. దీనిపై ఐదేళ్ల తర్వాత హైకోర్టు జడ్జి జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి కేసు కొట్టి వేస్తూ తీర్పు ఇచ్చారు. ముద్దాయిలందరూ నిర్దోషులుగా బయటకు వచ్చారు. దీంతో బాధితులు ఒక్కసారి గా నిర్ఘాంత పోయారు.ప్రజా సంఘాలు నివ్వెరపోయాయి, న్యాయస్థానాలు అగ్రవర్ణాలకు అగ్రహారాలుగా మారిపోయా యని, వ్యాఖ్యానించారు. అందరూ నిర్దోషులైతే, మరి దోషులు ఎవరని, ప్రశ్నించారు, ఇప్పటికీ ప్రశ్నిస్తూనే ఉన్నారు. ఈ తీర్పును సవాలు చేస్తూ బాధిత పోరాట కమిటీ అధ్యక్షుడు జాలాది మోజెస్ సుప్రీం కోర్టు తలుపు తట్టారు. బాధితుల తరఫున వాదించాల్సిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కేసు నుంచి విరమించుకున్నారు. మోజెస్ కోరిక మేరకు,కేరళకు చెందిన మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్.బసంత్ ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించారు. ఈ కేసులో మానవతావాదులుగా సహకరించిన ప్రముఖులలో ఎస్.ఆర్. శంకరన్ ,కన్నాభిరాన్, బాలగోపాల్, బొజ్జా తారకం,వారితోపాటు ప్రజా సంఘాలు ఉన్నాయి. మోజోస్ మాట్లాడుతూ కేసు విచారణ దగ్గరలోనే ఉందని, దేశ అత్యున్నత న్యాయస్థానంలో న్యాయం జరుగుతుందనే నమ్మకం తమకు ఉందని, జాలాది మోజెస్, బాధితులు ఆశాభావం వ్యక్తం చేశారు.


## నరేంద్ర మోడీ పథకాలను బిజేపి కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం చేయాలి

### -బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు తొలి పర్యటనకు ప్రజల నుంచి భారీ స్పందన

**గుంటూరు విద్య,ఆగష్టు 5,ప్రభాతవార్త :** భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్‌కు భాజపా శ్రేణులు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు.గుంటూరు పర్యటనలో భాగంగా నగరానికి వచ్చిన పివిఎన్ మాధవ్‌కు భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో నగరంలోని చిల్లిస్ దాబా నుండి శ్రీకన్వెన్షన్ హాల్ వరకు పెద్దఎత్తున భాజపా నాయకులు కార్యకర్తలు ర్యాలీగా తరలివచ్చి మాధవ్‌కు స్వాగతం పలికారు..అనంతరం బిజేపి గుంటూరు జిల్లా విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం ఇన్నర్ రింగ్ రోడ్డు శ్రీ కన్వెన్షన్ సమావేశ మందిరంలో జరిగింది.బిజేపి జిల్లా అధ్యక్షుడు నిర్వహించిన జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిధిగా బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిన్ మాధవ్ పాల్గొన్నారు.జిల్లా అధ్యక్షులు తిరుపతిరావు మాట్లాడుతూ బిజేపి నూతన సారథి మాధవ్ సారధ్యంలో పార్టీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పదంలో దూసుకుపోవాలని హర్షం వ్యక్తంచేశారు.బిజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ బిజేపి క్రమశిక్షణ కలిగిన పార్టీ అని,1983నుంచి తొలిగా పోటీచేసి విజయాలు సాధించామని,టిడిపి తో 5సార్లు కలసి పొత్తుతో ఎన్నో విజయాలు సాధించినట్లు ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర బిజేపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ బిజేపి అధ్యక్షుడిగా గుంటూరు పల్నాడు పర్యటన విజయవంతంగా పూర్తిచేశాం.దేశంలో 21రాష్ట్రాల్లో ప్రత్యక్షంగా,పరోక్షంగా పాలన కొనసాగిస్తుందన్నారు.రాష్ట్రంలో నరేంద్ర మోడీ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని గురు_ చేస్తూ బిజేపి కార్యకర్తలు ఇంటింటికి తిరిగి చెప్పాలని మాధవ్ కోరారు.ఆపరేషన్ సింధూర్ తో శత్రు దేశాల గుండెల్లో ఫిరంగులు మోగించారు.ఆపరేషన్ మహాదేవ్ పేరుతో తీవ్రవాదులను ఏరివేసి తీవ్రవాద స్థావరాలను సర్వనాశనం చేసి మట్టి కరింపించారు.భారత్ బ్రహ్మోస్ మిస్సైల్ కావాలని దేశ విదేశాల నుంచి అడుగుతున్నారు,బ్రహ్మోస్ మిస్సైల్ ద్వారా రూ.30వేల కోట్లు ఆదాయం భారతదేశానికి వచ్చిందన్నారు. ఆగష్టు 15న అమృత్ మహోత్సవ్ పేరుతో జాతీయ జెండా పట్టుకొని 13,14,15 తేదీల్లో ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొనాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు.సమావేశంలో జిల్లా ఇన్‌చార్జీ తమనంపూడి రామకృష్ణారెడ్డి,జోనల్ ఇన్‌చార్జీ సన్నారెడ్డి దయాకర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ,రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ,రాష్ట్ర హెడ్‌క్వార్టర్ ఇన్‌చార్జీ మకుటం శివ,టుబాకో బోర్డు చైర్మన్ యశ్వంత్,మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు భజరంగ్ రామకృష్ణ,దేసు సత్యనారాయణ,తోట శ్రీనివాస్,గుంటూరు రూరల్ మండల అధ్యక్షులు కంచర్ల రాజేష్,మండల జిల్లా ఉపాధ్యక్షులు,కార్యదర్శులు,కోశాధికారి,మండల కమిటీ,బూత్ కమిటీలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రూ.49లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**గుంటూరు తూర్పు, ఆగస్టు 5 (ప్రభాతవార్త) :** పేదలకు ఏ కొంచెం అనారోగ్యం చుట్టుముటినా ధైర్యంగా ఆస్పత్రులకు వెళ్ళి చిరునవ్వుతో ఆరోగ్యంగా తిరిగి వస్తున్నారని ఎమ్మెల్యే



నసీర్ అహ్మద్ అన్నారు. మంగళవారం నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో వైద్య సహాయం అందుతోంది. సీఎం రిలీఫ్ ఫండ్ ప్రతి కుటుంబానికి ఆర్థిక రక్షగా నిలుస్తోంది. ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో పేదింటికి వైద్య సహాయం నడిచి వస్తోంది. నియోజకవర్గ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఇప్పటి వరకు షుమారు రూ.5కోట్ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ పేదల వైద్యానికి పెన్నిధిగా మారింది. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ.49లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే నసీర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి రక్షణ కవచమని అన్నారు. రాష్ట్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేదలపాలిట సంజీవనిలా మారిందని తెఇలపారు. గత ప్రభుత్వంలో అనారోగ్యానికి గురైన పేదలు ప్రభుత్వాస్పత్రులకు వెళితే అక్కడ సరైన వసతులు ఉండేవి కాదని గుర్తు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు వైద్యశాలలను సంప్రదిస్తే అక్కడ అయ్యే ఖర్చులకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉండేదని చెప్పారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకోవాలని ప్రజలు మొరపెట్టుకుంటే ఒక్కపైసా కూడా విడుదల చేయలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో సీఎం సహాయనిధి పేదల పెన్నిధిగా మారిందని తెలిపారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు నిరుపేదలకు అందించామని వెల్లడించారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ తమ కుటుంబాలను సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే నసీర్ దేవుడిలా ఆదుకున్నారని వారికి రుణపడి ఉంటామని తెలిపారు.

## కొప్పునూరులో తల్లిపాల వారోత్సవాలు

**విజయపురిసౌత్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** మాచర్ల మండలంలోని కొప్పునూరు-3 అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మెడికల్ ఆఫీసర్ డా॥బి.వెంకటసుబ్బాచారి మాట్లాడుతూ ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా వంటిదన్నారు. పాలు ఇవ్వడం ద్వారా తల్లికి, తల్లిపాలు తాగడం వల్ల బిడ్డకు శారీరక, మానసిక వికాసం ఎక్కువగా ఉంటుందన్నారు. రొమ్ము క్యాన్సర్ రాదన్నారు. కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, అంగన్‌వాడీ కార్యకర్తలు బి.గోవిందమ్మ, ఎం.జ్యోతిశ్రీ పాల్గొన్నారు.

# ఉద్యాన పంటల సాగుతో రైతుల ఆదాయం రెట్టింపు: చీఫ్‌విప్ జీవీ

వినుకొండ,ఆగస్టు5,ప్రభాతవార్త: రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం ఉద్యాన పంటల సాగును ప్రోత్సహిస్తుందని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు తెలిపారు. వినుకొండ పట్టణంలో జరగనున్న కిసాన్ మేళా కార్యక్రమంపై హార్టికల్చర్,ఎన్ఆర్ఈజీఎస్ అధికారులతో మంగళవారం జరిగిన సమావేశంలో జీ.వీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ రైతులు ఉద్యాన పంటలు సాగు చేసే విధంగా అవగాహన కల్పించాలని చెప్పారు. రైతులు ఆదాయం పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తద్వారా రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిచాలంటే వ్యవసాయం, పంటల విధానంలో మార్పులు రావాలన్నారు. రైతులకు అవగాహన కలి ్పంచి ఉద్యాన పంటల సాగును పెంచేలా అధికారులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ, ఉద్యాన, ఉపాధి, సెరికల్చర్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.




## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి: ఈగల్ ఎస్పీ

**తెనాలి టౌన్ ఆగస్ట్5(ప్రభాతవార్త):** యువత, విద్యార్థులు,డ్రగ్స్ గంజాయి వంటి నిషేధిత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని "ఈగల్"ఎస్పీ నగేష్ బాబు సూచించారు. డ్రగ్స్ గంజాయి వంటి మాదకద్రవ్యాలు అరికట్టటానికి




యువతలో, ప్రజల్లో అవగాహన కల్పించుట కోసం ఏర్పాటు చేసిన ప్రచారకార్యక్రమం లో పాల్గొనటానికి,స్థానిక విఎస్ఆర్ మరియు ఎన్వీఆర్ కళాశాలలో పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకుంటే ఉన్నతశిఖరాలకు చేరుకొని పదిమందికి ఆదర్శంగా ఉండవచ్చని,అలా కాకుండా చెడు వ్యసనాలకు బానిసైతే జీవితం అంధకారమౌతుందని కావున డ్రగ్స్ గంజాయి వంటి మత్తుపదార్ధాలకు దూరంగా ఉండాలని,చెడు అలవాట్లు ఉన్నవారికి సమాజంలో గౌరవం ఉండదని,అదే విధంగా మీరుకూడా మీమీ ప్రాంతాల్లో డ్రగ్స్,గంజాయి నిర్మూలించటానికి ప్రభుత్వానికి సహకరించాలని,ఏదయినా సమాచారం కోసం,టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి సమాచారం ఇవ్వాలన్నారు.జిల్లా ఎస్పి ఎస్.సతీష్ కుమార్ మాట్లాడుతూ,డ్రగ్స్ గంజాయి వాడకంలో ఎక్కువగా యువతే వుంటున్నారని,ఈ మధ్య జరిగిన గంజాయి దాడుల్లోకూడా ఎక్కువగా యువకులనే అదుపులోకి తీసుకోవటం జరిగిందని, మత్తుపదార్ధాలకి బానిసై తమ జీవితాలను, ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటు న్నారని, ఆరోగ్యం, జీవితం పోతే తిరిగిరావని, దీనివల్ల యువత నిర్వీర్యమైపోతే సమాజానికి, దేశానికి మంచిది కాదని,గంజాయి వాడటమే కాదు,దాన్ని సరఫరా చేసినా,అమ్మినా, కొన్నా కూడా, వారికికూడా కఠినశిక్షలు పడేఅవకాశం ఉందని,ఈ డ్రగ్స్ గంజాయి కేసులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని ఆయన తెలిపారు.సబ్ డివిజనల్ డిఎస్పి బి.జనార్ధనారావు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో,వరుసదాడుల్లో చాలామందిని అదుపులోకి తీసుకోవటం జరిగిందని పేర్కొన్నారు. పట్టుబడితే శిక్షలు చాలా కఠినంగా ఉంటాయని, కావున యువత విద్యార్థులు డ్రగ్స్ గంజాయికి దూరంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఎస్పి సతీష్ కుమార్ స్వయంగా సమాధానాలిచ్చారు. అనంతరం డ్రగ్స్ కి,గంజాయికి వ్యతిరేకంగా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు, సమావేశం అనంతరం పట్టణం లోని గంజాయి నిందితులు ఉంటున్న పలు సమస్యాత్మక ప్రాంతాలను సందర్శించి, స్థానికుల అభి .ప్రాయాలను తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు,అధ్యాపకులు, కళాశాల సిబ్బంది విఎస్ఆర్ మరియు ఎన్వీఆర్ కళాశాల కరెస్పాండెంట్ నన్నపనేని సుధాకర్,ఎన్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల సీఈఓ నన్నపనేని భాస్కర్,సీఐలు మల్లిఖార్జునరావు,బాలాజీ నాయక్, రమేష్ బాబు,ఇంకా పలువురు ఎస్సైలు,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కంకణాల శంకర్ ఆధ్వర్యంలో గంజి చిరంజీవి జన్మ దిన వేడుకలు

**మంగళగిరి, ఆగస్టు 5, ప్రభాతవార్త :** గంజి చిరంజీవి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిలపల్లి శ్రీనివాసరావు ఆకాంక్షించారు. మంగళగిరి మున్సిపల్ మాజీ చైర్మన్, ఆప్కో మాజీ చైర్మన్, జనసేన పార్టీ నాయకులు గంజి చిరంజీవి జన్మదినం సందర్భంగా మంగళవారం జనసేన పార్టీ నాయకులు కంకణాల శంకర ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఏపీఐఐసీ సర్కిల్ వద్ద ఉన్న వైట్ హౌస్ హోటల్ నందు జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు కంకణాల శంకర్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ ఏర్పాటు చేశారు. వేడుకలకు చిలపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై చిరంజీవి చేత కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా చిల్లపల్లి మాట్లాడుతూ, చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కంకణాల శంకర్ మాట్లాడుతూ, చేనేత ముద్దుబిడ్డగా గుర్తింపు పొందిన గంజి చిరంజీవి మంగళగిరిలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు. శివాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మంగళగిరి మున్సిపల్ చైర్మన్ ఆప్కో చైర్మన్ గా పనిచేసిన కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. ఆయన మరిన్ని పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ , చిట్టెం అవినాష్ తదితరులు పాల్గొని చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## భావనారుషి నగర్ ఆరోగ్యకేంద్రంలో ఎయిడ్స్‌పై అవగాహన

**చిలకలూరిపేట,ఆగస్టు5,ప్రభాతవార్త:** పట్టణంలోని భావనారుషి నగర్ ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం ఆశడే సందర్భంగా హెచ్ఐవి పరీక్ష ప్రాముఖ్యత, హెచ్ఐవి వచ్చే మార్గాలగురించి, హెచ్ఐవి వచ్చిన తరువాత అందించే చికిత్సగురించి. సుఖవ్యాధుల గురించి, తల్లినుంచి బిడ్డకు రాకుండా చూసుకోవలసిన జాగ్రత్తల గురించి, టిబి గురించి, ఎపి సాక్స్ చేస్తున్నటువంటి వివిధ రకాల కార్యక్రమాల గురించి ఐసిటిసి కౌన్సిలర్ కె హనుమంతరావు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిక డాక్టర్ నాగలక్ష్మీ, డాక్టర్ జితేంద్ర, డాక్టర్ సాయికుమార్, డాక్టర్ హేమంత్ మరియు టిబి,హెచ్‌వి లావణ్య, ఆసుపత్రి నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రంథాలయం వద్ద స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ధర్నా

**చిలకలూరిపేటౌన్,ఆగస్టు5,ప్రభాతవార్త:** పట్టణం లో,మండలంలో గృహాలకు బిగించ బోతున్న అదాని స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా గతవారం రోజులుగా




పట్టణంలో కరపత్రాల పంపిణీ, సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనిలో బాగంగా మంగళవారం జిల్లాశాఖా గ్రంధాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక కన్వీనర్ పేరుబోయిన వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపియం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గసభ్యుడు వైరాధాకృష్ణ, సిపిఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబూరావు, నల్లమడ రైతుసంఘం అధ్యక్షుడు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ, పలుసంఘాల నాయకులు బాజీ, ప్రతాప్‌రెడ్డి, సాతులూరి బాబు, సాతులూరి లూథర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిపిఐ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

6-8pg10 VJA 12_6-8pg10.qxd 8/5/2025 10:37 PM Page 1



# టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఘోర పరాభవం



## అత్యల్ప స్కోర్‌కే ఆలౌట్

### 26 రన్స్‌తో టాప్-1లో న్యూజిలాండ్

**న్యూఢిల్లీ:** గత కొన్ని సంవత్సరాలుగా టెస్ట్ క్రికెట్ నాటకీయ పతనాలకు సాక్ష్యంగా నిలిస్తోంది. టెస్ట్ క్రికెట్‌లో పాల్గొనే వివిధ జట్లు దారుణంగా అత్యంత తక్కువ స్కోర్లకే ఆల్‌ఔట్ అయి ఘోర పరాభవాన్ని ఎదుర్కొంటున్నాయి. వెస్టిండీస్ ఇటీవల టెస్ట్ క్రికెట్‌లో రెండవ అత్యల్ప జట్టు స్కోరును రికార్డు స్థాయిలో సాధించింది. దీంతో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌లతో పాటు, అపఖ్యాతి పాలైన జట్టు పతనాల జాబితాలో చేరింది. టెస్ట్ క్రికెట్‌లో న్యూజిలాండ్ అత్యల్ప స్కోరు 26 పరుగులకే ఆలౌట్ అయింది. ఇది మార్చి 1955లో ఇంగ్లాండ్‌తో జరిగింది. ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్‌లో జరిగిన మ్యాచ్‌లో కివీస్ జట్టు ఇంగ్లండ్ బౌలింగ్ చేతిలో ఘోర పరాజయం పాలైంది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ 20పరుగుల తేడాతో గెలిచింది. ఇది టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యల్ప స్కోరు చేసిన జట్లలో అగ్రస్థానానికి చేరింది. ఇక గత నెల (జూలై, 2025) 14వ తేదీన జమైకాలోని సబీనా పార్క్‌లో ఆస్ట్రేలియా చేతిలో 27 పరుగులకే ఆలౌట్ అయిన వెస్టిండీస్ అవాంఛనీయ చరిత్ర సృష్టించింది. మిచెల్ స్టార్క్ ఆరు వికెట్లు పడగొట్టి కరేబియన్ జట్టు పతనానికి దారితీసేలా చేశాడు. ఇది ఇప్పుడు టెస్ట్ క్రికెట్‌లో రెండవ అత్యల్ప స్కోరుగా రికార్డయింది. అలాగే 1896లో గ్కెబెర్హాలో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 30 రన్స్‌కే దక్షిణాఫ్రికా ఆలౌట్ అయి అవమానకరమైన పతనాన్ని చవిచూసింది. పర్యాటక జట్టు ప్రోటీస్‌ను 288 పరుగుల తేడాతో ఓడించింది. ఇక 1924లో బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో 30 పరుగుల దారుణమైన స్కోరు కారణంగా దక్షిణాఫ్రికా మరోసారి ఈ జాబితాలో చోటు సంపాదించింది. ఇంగ్లాండ్‌తో మళ్లీ తలపడిన దక్షిణాఫ్రికా జట్టు సీమ్ అనుకూల పరిస్థితుల్లో ఇబ్బంది పడి ఇన్నింగ్స్ 18 పరుగుల తేడాతో టెస్టును కోల్పోయింది. ఇది టెస్ట్ క్రికెట్‌లో నాల్గవ అత్యల్ప జట్టు స్కోరుగా నమోదైంది.

1899లో కేప్ టౌన్‌లోని న్యూలాండ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 35 పరుగులకే పరిమితమైన కారణంగా ఈ జాబితాలో మూడోసారి చోటు దక్కించుకుంది. సొంత మైదానంలో ఆధిక్యంలో ఉన్నప్పటికీ, ప్రోటీస్ జట్టు ఇంగ్లండ్ బౌలర్లను ఎదుర్కోలేక 210 పరుగుల తేడాతో పూర్తిగాఓడిపోయింది. టెస్ట్ క్రికెట్ ప్రారంభ సంవత్సరాల్లో ఇంగ్లాండ్ ఆధిపత్యం ఇదే.



## డబ్ల్యూటిసి పాయింట్స్‌లో..

# దూసుకొచ్చిన టీమిండియా

### నాలుగుకు దిగజారిన ఇంగ్లండ్

**న్యూఢిల్లీ:** భారత్, ఇంగ్లాండ్ సిరీస్ తర్వాత డబ్ల్యూటిసి పాయింట్స్ పట్టికలో అనూహ్య మార్పులు చోటు చేసుకున్నాయి. ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌ను డ్రా చేసుకున్న టీమిండియా పాయింట్స్‌లో 46.67 విజయ శాతంతో మూడో ప్లేసుకు దూసుకొచ్చింది. ఇక ఇంగ్లాండ్ నాలుగో ప్లేసుకు పడిపోయింది. ఈ జాబితాలో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉండగా, శ్రీలంక రెండో ప్లేసులో నిలిచింది. డబ్ల్యూటిసి తాజా సైకిల్‌లో భారత్ ఐదు టెస్ట్‌లు ఆడగా 2 విజయాలు, 2 ఓటములు, ఒక డ్రా నమోదు చేసి 28 పాయింట్లుతో మూడోస్థానంలో ఉంది. మొత్తంగా 46.67 విజయశాతంతో భారత్ మూడో స్థానంలో ఉంది. స్లో ఓవర్ రేట్ కారణంగా రెండు పాయింట్లు కోల్పోయిన ఇంగ్లాండ్ 43.33 విజయ శాతంతో నాలుగో ప్లేసుకు పడిపోయింది. ఈ జాబితాలో ఆస్ట్రేలియా (100 విజయ శాతం), శ్రీలంక (66.67 విజయశాతం)తో తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. బంగ్లాదేశ్ (16.67), వెస్టిండీస్ (0) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఇక డబ్ల్యూటిసి సైకిల్‌లో వెస్టిండీస్, దక్షిణాఫ్రికాలతో భారత్ టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లలో భారత్ గెలిస్తే టాప్2లోకి దూసుకొచ్చే అవకాశం ఉంది. వచ్చే ఏడాది టీమిండియా శ్రీలంక, న్యూజిలాండ్‌లో రెండు టెస్ట్ సిరీస్ ఆడనుంది. అందులోనూ గెలిస్తే డబ్ల్యూటిసి ఫైనల్ అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయి. ఈ సైకిల్ చివరి సిరీస్‌లో భారత్ సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌లు ఆడనుంది. మొత్తంగా మిగిలిన 14 మ్యాచ్‌లలో భారత్ నాలుగింటిని మాత్రమే విదేశాల్లో ఆడనుంది. దీంతో ఈసారి డబ్ల్యూటిసి ఫైనల్‌కు భారత్ చేరేందుకు మెరుగైన అవకాశాలు ఉన్నాయి.



## బాస్కెట్ బాల్ ఆసియా కప్‌లో

# జోర్డాన్ గెలుపు

**న్యూఢిల్లీ:** ఫిబా ఆసియా కప్-2025లో భారత్ తొలిగ్రూప్ మ్యాచ్‌లో జోర్డాన్‌చేతిలో ఓడిపోయింది. టోర్నమెంట్‌లో తమ స్థానాన్ని సంపాదించుకున్న నెల తర్వాత, భారత పురుషుల బాస్కెట్‌బాల్ జట్టు టోర్నమెంట్ యొక్క గ్రూప్ దశల్లో తిరిగి అడుగుపెట్టింది. రికార్డు స్థాయిలో 16 సార్లు ఛాంపియన్‌గా నిలిచిన చైనా, ఆతిథ్య సౌదీ అరేబియా మరియు జోర్డాన్‌లతో కలిసి భారతదేశం గ్రూప్ సిలో ఉంది. మ్యాచ్‌లో భాగంగా మంగళవారం జెడ్డాలోని కింగ్ అబ్దుల్లా స్పోర్ట్స్ సిటీలో జరిగిన మ్యాచ్‌తో ప్రపంచ 35వ ర్యాంకర్ జోర్డాన్‌తో భారత్ తలపడింది. ఇందులో భాగంగా ప్రారంభ గ్రూప్ సి ఎన్‌కౌంటర్‌లో భారత పురుషుల బాస్కెట్‌బాల్ జట్టు అదనపు సమయం తర్వాత జోర్డాన్ చేతిలో ఘోరంగా ఓడిపోయింది. 2011 ఆసియా కప్ రజత పతక విజేత డార్ టక్కర్ 30 పాయింట్లుసాధించడంతో స్కాట్‌ఫ్లెమింగ్ జట్టు జోర్డాన్‌చేతిలో 84-91 తేడాతో పరాజయంపాలైంది.

## మహిళల చెస్ ఛాంపియన్‌షిప్..

# వైశాలి ఓటమి



**న్యూఢిల్లీ:** మహిళల స్పీడ్ చెస్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ గ్రాండ్ మాస్టర్ ఆర్ వైశాలి తొలి రౌండ్‌లోనే ఓడిపోయింది. మంగళవారం జరిగిన తొలి రౌండ్‌లో అమెరికన్ ఇంటర్నేషనల్ మాస్టర్ ఆలిస్ లీ చేతిలో ఓడిపోవడంతో భారత గ్రాండ్ మాస్టర్ వైశాలి మహిళల స్పీడ్ చెస్ ఛాంపియన్‌షిప్ 2025 నుండి నిష్క్రమించింది. వైశాలి 5+1 విభాగంలో ఆధిపత్యం చెలాయించింది. మూడు విజయాలు మరియు ఒక డ్రాతో ఆమె 3.5-0.5 ఆధిక్యంలో ఉంది. అయితే, లీ 3+1 విభాగంలో తిరిగి పుంజుకుంది. ఒక డ్రా తర్వాత, ఆమె వరుసగా నాలుగు ఆటలను గెలుచుకుంది. ఆమె చివరి విభాగంలో కూడా 3-2 స్కోరుతో విజయం సాధించి విజయాన్ని నమోదు చేసింది. కాగా అన్ని మ్యాచ్‌లు మూడు విభాగాలుగా కేటాయించారు. ప్రారంభ రౌండ్ మరియు క్వార్టర్ ఫైనల్స్‌లో, ఆటగాళ్ళు 5+1 ఆటలను (ప్రతి కదలికకు ఒక సెకను పెరుగుదలతో 5 నిమిషాల సమయ నియంత్రణ) 45 నిమిషాలు ఆడారు. తరువాత 3+1 ఆటలను 30 నిమిషాలు మరియు చివరకు, 1+1 ఆటలను 15 నిమిషాలు ఆడారు. ఇక సెమీఫైనల్స్, ఫైనల్స్‌లో మిగిలిన పోటీదారులు 75 నిమిషాలు 5+1 ఆటలను ఆ తరువాత 3+1 ఆటలను 50 నిమిషాలు చివరకు, 1+1 ఆటలను 25 నిమిషాలు ఆడాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో వైశాలి తొలి రౌండ్‌లోనే నిష్క్రమించింది.

## గోల్ఫ్ వరల్డ్ టోర్నీలో..

# భన్సాలీ ఛాంపియన్

**న్యూఢిల్లీ:** యుఎస్ గోల్ఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్-2025లో వేదిక భన్సాలీ సంచలన విజయంతో ఛాంపియన్‌గా నిలిచింది. నార్త్ కరోలినాలోని పైన్‌హర్స్ట్ విలేజ్‌లో మంగళవారం జరిగిన ప్రతిష్టాత్మక యుఎస్ గోల్ఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు చెందిన వేదిక భన్సాలీ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి బాలికల 9 ఏళ్ల వయసు గ్రూప్ టైటిల్‌ను గెలుచుకుంది. బెంగళూరుకు చెందిన ఈ యువతి తన చివరి తొమ్మిది హోల్ రౌండ్‌లో బోగి లేకుండా 4 అండర్ 32 కార్డ్‌ను సాధించింది. 33-33-32 స్థిరమైన రౌండ్లతో, వేదిక 10అండర్ టోటల్‌ను నమోదు చేసింది. జపాన్‌కు చెందిన ఎమి మినామి కంటే ఒక షాట్ ముందు అమెరికాకు చెందిన ఆడ్రీ జాంగ్ కంటే రెండు స్ట్రోక్‌ల ఆధిక్యంలో ఉంది. భారత్‌కు చెందిన ఐదా తిమ్మయ్య బాలికల 11 విభాగంలో మూడవ స్థానంలో నిలిచింది. ఐదా ముగింపు రౌండ్‌లో 6 అండర్ 66తో షాట్ కొట్టింది, దీనితో ఆమె మూడు రౌండ్ల మొత్తం 7అండర్ (75-68-66)కి చేరుకుంది. ఈ విభాగంలో అమెరికా నుండి బెల్లా సిమోస్ 21-అండర్‌తో ముగించగా, భారత మాజీ క్రికెట్ కెప్టెన్ వెంకటరాఘవన్ మనవరాలు అనన్య వెంకటరాఘవన్ 10-అండర్‌లో రెండవ స్థానంలో నిలిచింది. గత ఏడాది పోడియం ఫినిషర్ అయిన చండీగఢ్‌కు చెందిన నిహాల్ చీమా, బాలుర 8వ విభాగంలో 38-39-35 రౌండ్లు నమోదు చేసి నాల్గవ స్థానంలో నిలిచాడు. ఇక నోయిడాకు చెందిన కబీర్ గోయల్ బాలుర 10 విభాగంలో 72-70-68 పాయింట్లతో ఎనిమిదో స్థానంలో నిలిచాడు.

# వాణిజ్యం

# భారత్ ఆర్థికవృద్ధి 6.4 నుంచి 6.7%

### డెల్లాయిట్ ఇండియా విశ్లేషణ


**ముంబై, ఆగస్టు 5:** డెల్లాయిట్ ఇండియా కంపెనీ భారత్ ఆర్థిక వృద్ధి ఈ ఆర్థిక సంవత్సరంలో 6.4 నుంచి 6.7శాతం మధ్యలో ఉంటుందని అంచనావేసింది. దేశీయంగా ఉన్న వనరులు కొంత మేర పటిష్టపడటంతో పాటు గ్లోబల్ అవకాశాలను మరింత విస్తరించుకోవడం వల్ల భారత్ ఆర్థికవృద్ధి మరింత పెరుగుతుందని డెల్లాయిట్ విశ్లేషించింది. భౌగోళిక అనిశ్చితులను అధిగమించే శక్తిసామర్థ్యాలు భారత్‌కు ఉన్నాయని, అలాగే వాణిజ్య విస్తరణపై భారత్ మరింత దృష్టిసారించాల్సి ఉంటుందని వెల్లడించింది. వ్యూహాత్మక వాణిజ్య సంప్రదింపులు కొంతమేలు చేస్తాయి. ప్రత్యేకించి గత నెలలో యునైటెడ్ కింగ్‌డమ్‌తో కలిసి చేసిన చర్చలు స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందం జరగడం అలాగే వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి అమెరికాతో జరుపుతున్న సంప్రదింపులు కొలిక్కి వస్తున్నాయని, ఈ తరుణంలో భారత్‌లో వాణిజ్య పరంగా మరింత వృద్ధి నమోదవుతుందని వెల్లడించింది. ఆదాయవనరులపరంగాను, జాబ్స్,మార్కెట్‌కు చేరువ కావడం వంటి వాటితో దేశీయంగా డిమాండ్‌కూడా పెరుగుతుందని తెలిపింది. అందువల్లనే భారత్ ఆర్థిక వృద్ధి ఈ ఏడాది 6.4నుంచి 6.7శాతం వరకూ వెళ్లే అవకాశం ఉంటుందని డెల్లాయిట్ అంచనా. గత ఏడాది 6.5 శాతంగా ఉన్న వృద్ధి ఈ సారి మరింత మెరగవుతుందని తెలిపింది. దేశీయంగా ద్రవ్యోల్బణం దిగిరావడం కూడా కొంతమేలు జరుగుతోంది. దేశీయంగా కేంద్రం అమలుచేస్తున్న విధివిధానాలు, అంతర్జాతీయ వాణిజ్య బంధాలు కూడా భారత్ ఆర్థికవృద్ధికి మరింత దోహదం చేస్తాయని చెపుతున్నారు. వినియోగారుల బేస్ పెరగడం, ప్రపంచ స్థాయిలో పోటీపడే వర్క్‌ఫోర్స్ భారత్‌కు మేలైన వనరులని డెల్లాయిట్ ఆర్థికవేత్త రుంకీ మజుందార్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా తన వాణిజ్యబేస్‌ను విస్తరించేందుకు భారత్ వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. ఇటీవల వాణిజ్య ఒప్పందాలు ఇందుకు దోహదం చేస్తాయి.




కృత్రిమ మేధ, డిజిటల్ పరివర్తనం, సృజనాత్మకతతో కూడి స్టార్టప్‌లు ఆవిర్భావం వంటివి భారత్ ఆర్థికవృద్ధికి దోహదంచేసానతయని డెల్లాయిట్ ఆర్థికవేత్త విశ్లేషించారు. అరుదైన ఖణిజ వనరులు, ప్రత్యేక ఎరువుల పరంగా కొంతమేర సమస్యలు ఎదు రయినా భారత్ అధిగమించాల్సి ఉంటుందని తేల్చింది. ప్రపంచ వ్యాప్తంగా అందివచ్చిన అవకాశాలతోపాటు దేశీయంగా పటిష్టంగా ఉన్న మూలవనరుల సాయంతో భారత్ ఆర్థికవృద్ధి మరింతగా పెరుగుతుందని, ఎలాంటి అనిశ్చితి పరిస్థితులనైనా అధిగమించగలిగేస్థాయి భారత్‌కు ఉందని డెల్లాయిట్ విశ్లేషించింది.

# ఆపిల్‌కు భారత్ మంచి మార్కెట్

**వాషింగ్టన్, ఆగస్టు 5:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు చిర్రెత్తించే విషయాన్ని వెల్లడించారు యాపిల్ సీఈఓ టిమ్ కుక్. భారత్‌లో ఫోన్ల తయారీ చేపట్టడంపై ట్రంప్ తన అసహనం వ్యక్తం చేయగా, ఆయన వ్యాఖ్యలను పెడచెవిన పెట్టారు. అమెరికాలో ఈ ఏడాది రెండో త్రైమాసికంలో అమ్ముడైన ఐఫోన్లలో మెజారిటీ ఫోన్లు భారత్‌లో తయారైనవేనని చెప్పారు. ముమ్ముందూ ఆపిల్ తయారీ భారత్‌లో కొనసాగుతుందని స్పష్టంచేశారు. ఆపిల్ త్రైమాసిక ఫలితాల అనంతరం ఈ విషయాన్ని వెల్లడించారు. భారత్‌లో ఐఫోన్ల తయారీని చేపట్టడాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తప్పుబట్టిన సంగతి తెలిసిందే. మే నెలలో దోహా పర్యటన సందర్భంగా తన మనసులో మాటను బయట పెట్టారు. భారత్‌లో తయారీ చేపట్టడం తనకే మాత్రం ఇష్టంలేదంటూ టిమ్ కుక్ సమక్షంలోనే చెప్పారు. భారత్‌పై 25 శాతం సుంకాలను విధించారు. అయితే, అందులో స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను మినహాయించారు. దీంతో ప్రస్తుతానికి ఐఫోన్లపై టారిఫ్ ఎఫెక్ట్ లేనట్లే. అయితే ముమ్ముందూ పరిస్థితి ఇలానే ఉంటుందని చెప్పలేమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఆపిల్ రెండో త్రైమాసిక ఫలితాల సందర్భంగా టిమ్ కుక్ మాట్లాడుతూ, గత త్రైమాసికంలో కొనసాగిన వైఖరే ముమ్ముందూ కొనసాగుతుందని స్పష్టం చేశారు. అమెరికాలో విక్రయమయ్యే ఫోన్లు దాదాపుగా భారత్‌లో తయారైనవే. అమెరికాలో వినియోగించే ఇతర ఆపిల్ ఉత్పత్తులైన మ్యాక్‌బుక్స్, ఐప్యాడ్స్, యాపిల్ వాచ్‌లను వియత్నాంలో తయారుచేస్తున్నాం. ఇతర దేశాలకు చైనా నుంచి ఎగుమతి చేస్తున్నాం అని టిమ్ కుక్ వివరించారు. తయారీపరంగానే కాదు.. ఆదాయం పరంగానూ ఆపిల్‌కు భారత్ కలిసొచ్చింది. ఐఫోన్ల విక్రయం ద్వారా భారత్‌లో రికార్డు రెవెన్యూ వృద్ధి నమోదైందని టిమ్‌కుక్ వెల్లడించారు. భారత్, పశ్చిమాసియా, దక్షిణాసియా, బ్రెజిల్‌లో రెండంకెల వృద్ధి నమోదు చేసినట్లు వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా సగటున 10 శాతం వృద్ధి నమోదైందని పేర్కొన్నారు.



# మార్కెట్లకు టారిఫ్ భయాలు..

**ముంబై, ఆగస్టు 5:** దేశీయ మార్కెట్ సూచీలు మంగళవారం నష్టాలను చవి చూశాయి. ట్రంప్ టారిఫ్ భయాలకు తోడు ఆర్‌బీఐ సమీక్షకు ముందు మదుపర్లు అప్రమత్తత పాటించారు. దీంతో నేటి (ఆగస్టు 5) ట్రేడింగ్‌లో సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. సెన్సెక్స్ 300 పాయింట్లకు పైగా పడిపోగా.. నిఫ్టీ 24,700 మార్క్ కోల్పోయింది. ఉదయం 80,946.43 వద్ద నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా ఒడుదొడుకుల్లోనే సాగింది. ఒక దశలో 80,554 వద్ద ఇంట్రాడే కనిష్ఠానికి పడిపోయిన సూచీ చివరకు 308.47 పాయింట్లు తగ్గి 80,710.25 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా 24,59024,733 మధ్య కదలాడింది. మార్కెట్ ముగిసే సమయానికి 73.20 పాయింట్లు కోల్పోయి 24,649.55 వద్ద స్థిరపడింది. టారిఫ్ ఎఫెక్ట్, ముడిచమురు ధరల నేపథ్యంలో రూపాయి విలువ మరింతగా క్షీణిస్తోంది. నేటి ట్రేడింగ్‌లో 15 పైసలు పతనమై 87.81 వద్ద ముగిసింది. నిఫ్టీలో ఇన్ఫోసిస్, భారత్ ఎలక్ట్రానిక్స్, ఏషియన్ పెయింట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు భారీగా నష్టపోయాయి. రష్యా చమురును కొనుగోలు చేస్తే భారత్ పై మరిన్ని సుంకాలు విధిస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించడం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. సోమవారం రూ.2,566.51 కోట్ల విలువైన ఈక్విటీలను ఎఫ్‌ఐఐలు విక్ర యించారు. ట్రంప్ టారిఫ్‌ల భయాలతో చమురు, గ్యాస్ రంగ షేర్లు కుదేలయ్యాయి. దాదాపు 1 శాతం మేర కుంగాయి. ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలు బుధవారం వెలువడనున్నాయి. రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినప్పటికీ.. ప్రస్తుత పరిస్థితుల్లో రేట్ల కోతపై రిజర్వ్ బ్యాంక్ ఆచితూచి వ్యవహరించనుందనే సంకేతాలు కన్పిస్తున్నాయి.




# ఎంజి ఎస్‌యువిలపై రూ.2.30లక్షల డిస్కౌంట్!

**ముంబై, ఆగస్టు 5:** కార్ల తయారీ సంస్థ జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ భారత్‌లో అడుగుపెట్టి ఆరేళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా కంపెనీ తన హెక్టార్, హెక్టార్ ప్లస్ ఎస్‌యూవీ మోడళ్లపై డిస్కౌంట్ ప్రకటించింది. ఇది పరిమిత కాల ఆఫర్‌గా కంపెనీ పేర్కొంది. వినియోగదారులు ఎంపిక చేసుకున్న మోడల్, వేరియంట్‌లను బట్టి ఆయా ఎస్‌యూవీలపై గరిష్ఠంగా రూ.2.30 లక్షల వరకు రాయితీలు ఉంటాయని తెలిపింది. 2019లో భారత మార్కెట్లోకి అడుపెట్టిన ఎంజీ హెక్టార్ దేశంలో మొట్టమొదటి ఇంటర్నెట్ కనెక్టెడ్ ఎస్‌యూవీగా పేరు పొందింది. అయితే, తాజా ఆఫర్‌లో భాగంగా హెక్టార్‌లోని అన్ని వేరియంట్ల పైనా గణనీయమైన తగ్గింపులను ప్రకటించారు. షార్ప్ ప్రో 1.5 పెట్రోల్ ఎంఎన్‌టీ వేరియంట్‌పై అత్యధికంగా రూ.2.14 లక్షల వరకు ఆఫర్ అందిస్తున్నారు. దీంతో, ఆఫర్ సమయంలో రూ.19 లక్షలకే (ఎక్స్‌షోరూమ్ ధర) లభిస్తుంది. స్నోస్టార్మ్, బ్లాక్‌స్టార్మ్ వేరియంట్ల ధరలపైనా భారీగా డిస్కౌంట్‌లు ప్రకటించింది. అదే సమయంలో బేస్ వేరియంట్ స్టైల్ ట్రిమ్ ధర రూ.25వేలు పెంచడం గమనార్హం. హెక్టార్ ప్లస్6 సీటర్ అన్ని వేరియంట్ల ధరలనూ తగ్గించారు. షార్ప్ ప్రో 1.5 పెట్రోల్ ఎంఎన్‌టీ వేరియంట్‌పై గరిష్ఠంగా రూ.2.30 లక్షల మేర తగ్గింపు ప్రకటించారు.



# ఆల్‌టైమ్ గరిష్టానికి యుపిఐ లావాదేవీలు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఈ నెల 2న ఒకే రోజులో ఏకంగా 70 కోట్ల లావాదేవీల మైలురాయిని తొలిసారిగా అధిగమించి ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది. ఈ పరిణామం భారతదేశాన్ని రియల్ టైమ్ చెల్లింపుల రంగంలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టింది. గత కొన్ని నెలలుగా యూపీఐ వినియోగం శరవేగంగా పెరుగుతోంది. జూన్ నెలలో రోజుకు సగటున 62.8 కోట్ల లావా దేవీలు నమోదు కాగా, కేవలం కొన్ని వారా ల్లోనే ఈ సంఖ్య 70 కోట్లు దాటడం విశేషం. కేవలం జులై నెలలోనే 1947 కోట్ల లావా దేవీలు జరగ్గా, వాటిమొత్తం విలువ రూ.25.1 లక్షల కోట్లుగా నమోదైంది. గతేడాదితో పోలిస్తే లావాదేవీల సంఖ్యలో 35 శాతం, విలువలో 22 శాతం వృద్ధి కనిపించింది. భవిష్యత్తులో రోజుకు 100 కోట్ల లావాదేవీలను చేరుకోవడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నామని యూపీఐ నిర్వా హక సంస్థ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) పేర్కొంది. సులభ మైన వినియోగ విధానం, వ్యాపారుల నుంచి లభిస్తున్న ఆదరణే ఈ వృద్ధికి కారణమని ఎన్‌పీసీఐ తెలిపింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 49.1 కోట్ల మంది వినియోగదారులు, 6.5 కోట్ల మంది వ్యాపా రులు యూపీఐని వాడుతున్నారు.

మొదలైన ఛార్జీల వసూళ్లు యూపీఐ ఒకవైపు రికార్డులతో దూసుకెళుతున్న ప్పటికీ, మరోవైపు దాని ఉచిత సేవల భవి ష్యత్తుపై చర్చ మొదలైంది. దేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంకుల్లో ఒకటైన ఐసీఐసీఐ బ్యాంక్, ఆగస్టు 1 నుంచి పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించడం ప్రారంభించింది. ఫోన్‌పే, గూగుల్ పే వంటి సంస్థ లు జరిపే వ్యాపార లావాదేవీలపై ఈ ఛార్జీలు వర్తిస్తాయి. ఈ ఛార్జీల భారం ప్రస్తుతానికి వినియోగదారులపై నేరుగా పడనప్పటికీ, ఈ పరిణామం పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్ల ఆర్థిక లెక్కలను మార్చే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్ బాటలోనే ఇతర బ్యాంకులు కూడా నడిచే సూచనలు కనిపిస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.




# ఇడి ఎదుట హాజరైన అనిల్ అంబానీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీ మంగళవారం ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎదుట హాజరయ్యారు. రూ.17వేల కోట్ల రుణ మోసాలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ప్రశ్నించేందుకు ఇటీవల దర్యాప్తు సంస్థ ఆయనకు సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో నేడు ఆయన దిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయానికి చేరుకొని అధి కారుల ముందు హాజరయ్యారు. ఈ కేసులో అనిల్ అంబానీ వాంగ్మూలాన్ని ఈడీ నమోదు చేయనుంది. ఇటీవల రిలయన్స్ గ్రూప్‌నకు చెందిన 50 కంపెనీలకు చెందిన 35 ప్రాంతాల్లో, 25 మంది వ్యక్తులపై ఈడీ సోదాలు నిర్వహించిన అనంతరం.. అనిల్ అంబానీకి సమన్లు జారీ చేసింది. జులై 24 నుంచి మూడు రోజుల పాటు ఈ సోదాలు జరిగాయి. ఇందులో కీలక దస్త్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఇక ఇదే కేసులో రిలయన్స్ గ్రూప్‌నకు చెందిన పలువురు ఎగ్జిక్యూటివ్‌లకు కూడా సమన్లు జారీ అయ్యాయి. అమితాబ్ ఝున్‌ఝున్‌వాలా, సతీశ్‌సేథ్ సహా గ్రూప్ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లకు ఇడి సమన్లు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రిలయన్స్ ఇన్‌ఫ్రా సహా అనిల్ అంబానీకి చెందిన పలు కంపెనీలు రూ.17వేల కోట్లకు పైగా నిధులను అక్రమంగా తరలించినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఇడి ఈ చర్యలు చేపట్టింది. ఇందులో రిలయన్స్ హోమ్‌ఫైనాన్స్ రూ.5,901 కోట్లు, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ రూ.8,226 కోట్లు, రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు సంబంధించి రూ.4,105 కోట్ల రుణాలున్నాయి. ఇప్పటికే అనిల్ అంబానీ దేశం విడిచి వెళ్లకుండా లుకౌట్ సర్క్యులర్ (ఎల్‌ఒసి)ను కూడా ఇచ్చింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14